తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం : fb.com/vaartha Digital

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

5-7-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 154 పేజీలు: 12 వెల: 6.50



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ


చర్చలూ ఆగలేదు.. యుద్ధమూ ఆపలేదు

సిఎం కావాలనే కోరిక అలాగే ఉంది: డికె

5లో

# పట్టాదారు పాస్ పుస్తకాలు

## ఆగస్టు నుంచి కొత్త

పేదలకు ఇళ్ల స్థలాలపై రెవెన్యూ, మునిసిపల్, హౌసింగ్ మంత్రులతో సబ్ కమిటీ

2027 డిసెంబర్‌కు రీ సర్వే 2.0

ప్రొటోకాల్ విధుల నుంచి రెవెన్యూ సిబ్బందికి మినహాయింపు

రెవెన్యూ శాఖ రివ్యూలో సిఎం చంద్రబాబు



**విజయవాడ,జూలై4,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి ప్రజల సమస్యల పరిష్కారం ప్రధాన లక్ష్యంగా రెవెన్యూ శాఖ అనునిత్యం పనిచేయాలి, శాఖ పరిధిలో తెచ్చే ప్రతి కార్య క్రమం కూడా ఆ దిశగానే ఉండాలని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. రెవెన్యూ శాఖ లో ప్రజల సమస్యలకు పరిష్కారం చూపితే ప్రభుత్వానికి కూడా మంచి పేరు వస్తుందని గత ప్రభుత్వం కారణంగా తలెత్తిన సమస్యలను వేగంగా పరిష్కరించి ప్రజలకు సాంత్వన చేకూర్చాలని సిఎం అన్నారు. ఈ విషయంలో గ్రామ స్థాయి ఉద్యోగి నుంచి రాష్ట్ర స్థాయి అధికారి వరకు సాంకేతికతను ఉపయోగించుకుని క్షేత్ర స్థాయిలో ఫలితాలు వచ్చేలా చూడాలని సిఎం సూచించారు. శుక్ర వారం సచివాయంలో రెవెన్యూ శాఖపై సిఎం చంద్రబాబు నాయుడు రెండు గంటల పాటు సమీక్ష చేశారు. భూ సమస్యలు, ప్రజల అర్జీలు, రెవెన్యూ శాఖలో సేవలు సులభతరం చేసేందుకు తీసుకుంటున్న చర్యలతో పాటు వివిధ అంశాలపై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ"అక్టోబర్ నాటికి ప్రతి ఒక్కరికీ శాశ్వత కుల ధ్రువీకరణ పత్రాలు అందించాలి. ప్రభుత్వం వచ్చిన తరువాత 43.89 లక్షల మందికి కుల ధ్రువీకరణ ప్రతాల అందేజేశారు. మిగిలిన వారికి కూడా వీటిని అందించాలి. ఒకసారి ధృవీకరణ పత్రం పొందితే, వారి కుటుంబ సభ్యులకు ఆటోమేటిక్ గా ఆ డాటా ఆధారంగా కుల ధృవీకరణ పత్రం వచ్చేలా చూడాలి. ఎస్సీ లకు స్మశాన వాటికల స్థలాల కేటాయింపు ప్రక్రియను పూర్తి చేయాలి. 363 హేబిటేషన్స్ కు స్మశాన వాటికలకు స్థలాలు ఇవ్వాలి. దీనికి భూసేకరణ కోసం రూ. 137 కోట్లు అవసరం. వచ్చే రెండు మూడేళ్లలో పూర్తి స్థాయిలో ఈ కార్యక్రమం పూర్తి చేయాలి అన్నారు.

**జర్నలిస్ట్‌లకు ఇళ్ల స్థలాలు:** 'జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల విషయంలో ప్రభుత్వం గ్రాంట్స్ కింద ఇచ్చే అంశాన్ని పరిశీలించండి. ఈ విషయంలో సుప్రీం కోర్టు తీర్పు ఉండ దంతో ఎలా ముందుకు వెళ్లాలి అనే అంశంలో న్యాయ పరమైన సలహాలు తీసుకోండి. రాష్ట్రంలో ఇల్లు, ఇంటి స్థలంలేని వాళ్లు ఉండకూడదు. రెండేళ్లలో అందరికీ ఇంటి స్థలం ఇవ్వాలి. అలాగే మరో రెండేళ్లలో ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలి. అంటే వచ్చే 4 ఏళ్లలో ప్రతి ఒక్కరికి ఇల్లు అనే లక్ష్యాన్ని చేరుకోవాలి. ఇళ్ల స్థలాలకు ఈ ఏడాది కాలంలో ఇప్పటి వరకు 99,390 మంది అప్లై చేశారు. దీని కోసం 2,051 ఎకరాలు అవసరం. మ్యానిఫెస్టో చెప్పినట్లు పట్టణాల్లో 2 సెంట్లు, పల్లెల్లో మూడు సెంట్ల కోసం భూ సేకరణ సేకరణ చేసి ఇద్దాం. అర్బన్ లో టిడ్కో ఇళ్లు ఇస్తాం, రూరల్‌లో మూడు సెంట్లతో స్థలాలు ఇద్దాం. దీనిపై క్యాబినెట్ రెవెన్యూ, హౌసింగ్, మునిసి పల్ మంత్రులతో క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేద్దాం' అని సిఎం అన్నారు. రెవెన్యూ శాఖలో ప్రజల అర్జీపై అధికారులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ వచ్చిన తరువాత నిర్వహించిన 17600 రెవెన్యూ సదస్సుల్లో 1.85 లక్షల దరఖాస్తులు ప్రజల నుంచి వస్తే వీటిలో 1,85,049 పరిష్కారం అయ్యాయి. ఇంకా 668 మాత్ర మే పెండింగ్‌లో ఉన్నాయి. అలాగే ఏడాదిలో రెవెన్యూ శాఖలకు సంబంధించి 4,50,603 గ్రీవియన్స్ వచ్చాయి. వీటిలో 3,99,645 పరిష్కారం చూపాం. ఆటో మ్యూటేషన్స్‌లో 1.93 లక్షలు ధరఖాస్తులు వస్తే వాటిలో 1.77 లక్షలు పరిష్కరించాం. ప్రజల అర్జీల పరిష్కారం విషయంలో ప్రత్యేక డ్రైవ్ లు నిర్వహి స్తున్నాం. అధి కారుల స్థాయిలో పరిష్కరించలేని సమస్యలు, న్యాయ పరమైన చిక్కులు ఉన్న సందర్భాల్లో ప్రజలకు వాటిపై వాస్తవాలు వివరిస్తున్నాం. గత ప్రభుత్వ అక్రమాలకు వేదికగా చేసుకున్న భూముల ఫ్రీ హోల్డ్ వ్యవహారంపై జీవోఎం 10 రకాల సూచనలు చేసింది. దీనిపై ఈ నెల 9వ తేదీన మరో మారు మంత్రుల సబ్ కమిటీ సమావేశం ఉంది అని అధికారులు వివరించారు. >>2



శుక్రవారం మార్కాపురంలో డి.సిఎం పవన్‌ను సన్మానిస్తున్న మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తదితరులు

## ఎన్డీయేలో భాగస్వామ్యం రాష్ట్రానికి వరం

ప్రకాశం జిల్లాలో అతిపెద్ద మంచినీటి ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన డి.సిఎం పవన్

తప్పు చేసిన వారికి శిక్ష తప్పదు

**ఒంగోలు-ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజలకు తాగు నీరు కూడా ఇవ్వని వైసీపీ మాత్రం '2029లో మళ్లీ అధికారంలోకి వస్తాం, గొంతులు కోస్తాం, కుత్తుకలు కోస్తాం' అంటూ ఇష్టానుసారం మాట్లాడు తున్నారన్నారని అసలు వాళ్ళు మళ్లీ అధికారంలోకి వస్తే కదా.. మేం రానిస్తే కదా... అంటూ డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ వ్యాఖ్యానించారు. వైసీపీ పాలకులు నిజంగా అద్భుతంగా పాలన అందిస్తే వైసీపీ 2024 సార్వత్రిక ఎన్నికల్లో 11 సీట్లకే పరిమితమై ఉండేది కాదని చెప్పారు. అధికారం >>2

## పెద్దిరెడ్డి భూ ఆక్రమణలపై తాజాగా విచారణ



దేవాదాయ అధికారులకు హైకోర్టు ఆదేశం

**విజయవాడ,జూలై4,ప్రభాతవార్తప్రతినిధి:** బుగ్గ మఠానికి చెందిన 3.88 ఎకరాల భూమిని ఆక్ర మించిన వ్యవహారంలో మాజీ మంత్రి, వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పై తాజాగా విచారణ జరపాలని దేవాదాయశాఖ అధికారులను హైకోర్టు ధర్మాసనం ఆదేశించింది. బుగ్గమఠానికి చెందిన 3.88 ఎకరా భూమిని ఖాళీ చేయాలని, అందులో నిర్మాణాలను తొలగిం చాలంటూ మఠం ఈవో/అసిస్టెంట్ కమిషనర్ ఇచ్చిన ఉత్తర్వులపై అభ్యంతరం ఉంటే దేవా దాయ ట్రైబ్యునల్‌ను ఆశ్రయించాలని ఇటీవల హైకోర్టు సింగిల్ జడ్జి గతంలో ఉత్తర్వులిచ్చారు. ఈ ఉత్తర్వులను సవాలుచేస్తూ పెద్దిరెడ్డి ధర్మా సనం ముందు అప్పీల్ వేశారు. ఆయన తరఫున సీనియర్ న్యాయవాది సీవీ మోహన్‌రెడ్డి వాద నలు వినిపించారు. తమ వాదనలు వినకుండా, కోరిన దస్త్రాలు ఇవ్వకుండా మఠం ఈవో ఉత్తర్వులిచ్చారన్నారు. వాటిని రద్దు చేయాలని కోరారు. రాష్ట్రప్రభుత్వం, మఠం తరఫున ఏజీ దమ్మాలపాటి శ్రీనివాస్ వాదనలు వినిపించారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మఠం భూములను ఆక్రమించారన్నారు. 3.88 ఎకరాల విషయంలో ఆయన వద్ద ఎలాంటి దస్త్రాలు లేవన్నారు. మఠం వద్ద ఉన్న దస్త్రాలను మీరే ఇవ్వండి అంటూ వ్యవహారాన్ని సంక్లిష్టం చేస్తున్నారన్నారు. అధికారులపై నిరాధార ఆరోపణలు చేస్తున్నా రన్నారు. దస్త్రాలు ఇచ్చేందుకు అభ్యంతరం లేదన్నారు. తిరుపతి పట్టణం, ఎంఆర్ పల్లి పరిధి సర్వే నంబరు 261/1లో 1.50 ఎకరాలు, 261/2లో 2.38 ఎకరాల(మొత్తం 3.88)కు సం బంధించిన దస్త్రాలను వారం రోజుల్లో పెద్దిరెడ్డికి ఇవ్వాలని, తర్వాత వివరణ తీసుకోని మొత్తం నాలుగు వారాల్లో విచారణ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు స్పష్టం చేసింది.

అందుకు ముందు విచారణ జరిపిన మఠం ఈవో/అసిస్టెంట్ కమిషనర్‌తో కాకుండా మరో అధికారితో విచారణ జరిపించాలని పెద్దిరెడ్డి తరఫు సీనియర్ న్యాయవాది అభ్యర్థిస్తున్న నేప థ్యంలో మరో అధికారితో విచారణ జరిపించాలని ఆదేశించింది. 3.88 ఎకరాలను ఖాళీచేయా లంటూ మఠం ఈవో ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేసింది. తాజాగా విచారణ జరిపాక ప్రతికూల ప్రభావం చూపేలా ఉత్తర్వులుంటే వాటిపై పెద్దిరెడ్డి అప్పీల్ వేసుకోవడానికి >>2



విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

## కలుషితాహారంతో విద్యార్థులకు అస్వస్థత

పాఠశాలలో 265 మంది విద్యార్థులు

ప్రభుత్వాసుపత్రిలో చికిత్స

**గోరంట్ల (సోమందేపల్లి), జులై 4 ప్రభాతవార్త:** సోమందేపల్లి మండలంలోని పాపిరెడ్డిపల్లి గ్రామం వద్ద వున్న కెజిబివి పాఠశాలలో కలుషిత ఆహారం తిని విద్యార్థులు అస్వస్థ తకు గురయ్యారు. కెజిబివి పాఠశాలలో 265 మంది విద్యార్థులు చదువుతున్నారు. గురువారం మధ్యాహ్నం విద్యార్థులు భోజనం చేసిన తర్వాత ఐరన్ టాబ్లెట్లు వేసుకున్నారని, సాయంత్రం పలువురు విద్యార్థులు వాంతులు చేసుకోవడంతో అస్వస్థతకు గురయ్యారని మరికొందరు విద్యార్థులు జ్వరంతో బాధపడుతూ ఉండడంతో పరిస్థితి గమనించిన >>2

## 10న పండుగలా మెగా పిటిఎం

**విజయవాడ.జూలై4,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 10వతేదీన ప్రభుత్వ పాఠ శాలలు, జూనియర్ కళాశాలల్లో నిర్వహించే మెగా పిటిఎం కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో పాఠశాల విద్య, సమగ్ర శిక్ష, ఉన్నత విద్యాశాఖల ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యా యులందరినీ మెగా పిటిఎంలో భాగస్వాములను చేయాలని అన్నారు. ప్రతి విద్యార్థికి పర్యావ రణంపై అవగాహన కల్పిస్తూ పాఠశాలల్లో ఎకో క్లబ్‌లను ఏర్పాటు చేసి, మొక్కల పెంపకంపై విద్యార్థులను చైతన్యపర్చి, పరిరక్షించేలా ప్రతి విద్యార్థికి గ్రీన్ పాస్ పోర్టు అందించాలని సూచించారు. రాష్ట్రంలోని అన్ని హైస్కూళ్లలో ఇంటర్నెట్, కంప్యూటర్ ల్యాబ్స్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలి. రాష్ట్రానికి మంజూరైన 125 ఆటిజం సెంటర్ల ఏర్పాటు, భవిత సెంటర్ల మరమ్మతులకు చర్యలు తీసుకోండి. అగస్త్య ఫౌండేషన్ భాగస్వామ్యంతో రాష్ట్రవ్యాప్తంగా నిర్మించిన 5 అధునాతన రీజనల్ సైన్స్ సెంట ర్లను విద్యార్థులకు ఉపకరించేలా హబ్ అండ్ స్పోక్ మోడల్ లో నిర్వహించండి. పాఠశాల స్థాయిలో విద్యార్థులకు కెరీర్ కౌన్సిలింగ్, ఒకేషనల్ విద్య, వ్యక్తిగత భద్రతపై శిక్షణా కార్యక్రమాల నిర్వహణకు చర్యలు చేపట్టండి.

**విద్యాప్రమాణాల మెరుగుదలకు కృషిచేయండి:** గిరిజన ప్రాంతాల్లోని మారుమూల స్కూళ్లకు మొబైల్ నెట్ వర్క్ ఉండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి లోకేష్ ఆదేశించారు. గిరి జన ప్రాంతాల్లోని విద్యార్థులు స్కూళ్లకు చేరుకునే క్రమంలో ఎదురవుతున్న ఇబ్బందులను అధ్య యనం చేసి, అవసరమైన చోట నూతన భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి. ప్రభుత్వ పాఠశాలల్లో 1నుంచి 10వతరగతి వరకు అడ్మిషన్ల పురోగతిపై మంత్రి సమీక్షించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల మెరుగు దలకు కేంద్రం విడుదల చేసిన పరాక్ రాష్ట్రీయ సర్వేక్షన్ -2024 (నాస్) లోని అంశాలను పరిశీ లించి, రాష్ట్రంలో విద్యాప్రమాణాల మెరుగుదలకు నిర్మాణాత్మక చర్యలు చేపట్టండి. వైసిపికి చెందిన వారు 32 కేసులు వేసినప్పటికీ వాటన్నింటినీ అధిగమించి విజయవంతంగా మెగా డిఎస్సీ ని నిర్వహించిన తీరుపై మంత్రి సమీక్షించారు. ఆగస్టునాటికి ఎంపికైన టీచర్లకు నియామక ఉత్తర్వులు ఇచ్చేలా చర్యలు చేపట్టాలని ఆదేశిం చారు. హైస్కూలు ప్లస్ స్కూళ్లలో అధ్యాపకుల నియామకంపై చర్యలు తీసుకోవాలని మంత్రి లోకేష్ సూచించారు.

డిగ్రీ విద్యార్థుల సబ్జెక్టుల ఎంపికకు సంబంధించి ఉన్నత విద్యామండలి ప్రతిపాదనలు, దేశంలోని ప్రముఖ ప్రభుత్వ, ప్రైవేటు విశ్వవిద్యాలయాల క్రెడిట్ ఫ్రేమ్ వర్క్ ను సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం విద్యార్థులపై భారం తగ్గేవిధంగా యుజిసి నిబంధనలకు అనుగుణంగా ఉండాలని సూచించారు. డిగ్రీ అడ్మిషన్లపై మంత్రి సమీక్షిస్తూ విద్యార్థులతోపాటు కళాశాలలకు కూడా ఆన్ లైన్, ఆఫ్ లైన్ దరఖాస్తులకు అవకాశం కల్పించాలని సూచించారు. కళాశాలలు భర్తీచేసే సందర్భంలో విద్యార్థుల అంగీకారాన్ని ఆధార్ అథెం టికేషన్‌తో అనుసంధానించాలని సూచిం >>2



శుక్రవారం ఉన్నత, పాఠశాల విద్య ఉన్నతాధికారులతో సమీక్షిస్తున్న మంత్రి లోకేష్

డిగ్రీ విద్యార్థులపై భారం తగ్గేలా సబ్జెక్టుల ఎంపిక

కొత్త వర్సిటీల ఏర్పాటుకు చర్యలు


గిరిజన ప్రాంతాల్లో స్కూలు భవనాలు: మంత్రి లోకేష్



## తొక్కిసలాట ఘటనపై నేడే నివేదిక

క్యూలైన్ల క్రమబద్ధీకరణపై సూచనలు

**తిరుపతి,జూలై 4ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలో ఈ ఏడాది జనవరిలో తిరుమలేశుని దర్శనాల టోకెన్లకోసం జరిగిన తొక్కిసలాట ఘటనపై న్యాయ విచారణ కమిషన్ ఛైర్మన్,విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ సత్య నారాయణమూర్తి నివేదించనున్న 200పేజీల రిపోర్టు కీలకంగా మార నుంది. ఈ రిపోర్టులో జనవరి 8వతేదీ తిరుపతిలోని పలు చోట్ల భారీగా భక్తులు చేరుకున్నా క్యూలైన్ల నిర్వహణ, భక్తుల రద్దీ నియం త్రణ, సౌకర్యాలు లేమి, భద్రత వైఫల్యాలు, అదికారుల నిర్లక్ష్యం వంటి కీలక అంశాలను పొందుపరిచినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ కేసులో గత నాలుగునెలలుగా క్షేత్రస్థాయిలో పర్యటించి, పలువురు బాధితులైన సాక్షులను, విదుల్లో నిమగ్నమైన కీలక అధికారులను పిలిపించుకుని సమాచారం రాబట్టారు. ఈ మొత్తం సాక్ష్యాలను నిదేదిక రూపంలో, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా తీసుకోవాల్సి న అంశాలు, రద్దీ నియంత్రణ పై సూచనలు చేయడం ఉందనేది సమాచారం. జనవరి 10నుండి 19వరకు తిరుమల ఆలయంలో పవిత్రమైన వైకుంఠ ద్వారదర్శనాలకు రమ్మని పిలవడం, తిరుపతిలో ఆఫ్‌లైన్‌లో టోకెన్ల జారీకి ముందు తగిన జాగ్రత్తలు, ఏర్పాట్లు, సౌకర్యాలు కల్పించలేకపోవ డమే తొక్కిసలాటకు కారణమని పలువురు బాధితులు ఇచ్చిన సమా చారం. ఆధారాలను జస్టిస్ సత్యనారాయణమూర్తి నమోదు చేశారు. అంతేగాక ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం కారణమని పేర్కొన్నట్లు విశ్వసనీయ సమాచారం. టిటిడి, పోలీసు ,రెవన్యూ జిల్లా యంత్రాం గం అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఈ ఘటన జరిగిందని, ఆరుగురు మృతిచెందారని బాధితకుటుంబాలకు చెందిన >>2

# పట్టాదారు పాస్ పుస్తకాలు

>> జీవోఎం ఇచ్చిన 10 సూచనల్లో 8 సూచనలకు సీఎం కూడా అంగీకారం తెలిపారు. దీనిపై మంత్రుల కమిటీలో మరింత చర్చించి ప్రభుత్వం ముందుకు వెళ్లనుంది. అక్టోబర్ నాటికి ఫ్రీ హోల్డ్ అంశానికి పూర్తి పరిష్కారం చూపాలని, అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సీఎం అధికారులకు స్పష్టం చేశారు.

**సర్వే రాళ్లపై బొమ్మల తొలగింపు పూర్తి :** ముఖ్యమంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జగన్ సర్వే రాళ్లపై తన బొమ్మలు ముద్రించుకున్నారు. వీటికి సంబంధించి 77.9 లక్షల సర్వే రాళ్లపై పేర్లు, బొమ్మల తొలగింపు పూర్తి చేశారు. అలాగే సర్వే పూర్తయిన భూ యజమానులకు కొత్త పట్టాదారు పాసు పుస్తకాలను ఆగస్టు నాటికి అందచేయండి. ముద్రణ పూర్తి చేసి 21.86 లక్షల మందికి తొలివిడతగా పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వండి. ప్రతి పట్టా దారు పాసు పుస్తకంపై క్యూఆర్ కోడ్ తో పాటు ఆధార్ కార్డు ఆధారంగా ప్రతి భూ యజమాని తమ భూమి వివరాలు వ్యక్తి గతంగా తెలుసుకునే వెసులుబాటు కల్పించాలి. ఆధార్ కార్డు తో సమగ్ర భూ వివరాలు రావాలి. తమ భూములు ఎక్కడెక్కడ ఉన్నాయో తెలియాలి. అదే విధంగా ప్రభుత్వం తెచ్చిన కొత్త జీవోలు, పాలసీలకు అనుసరించి....అన్ని ఉత్తర్వులతో కలిపి కొత్త రెవెన్యూ మాన్యువల్ ఆగస్టు నాటికి తేవాలి. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన ధరఖాస్తుల పరిష్కారంపై ప్రైవేటు టీంతో ఆడిటింగ్ చేయాలి. అప్పుడు సమస్యల పరిష్కారం పై ఒక అంచనా వస్తుంది. అలాగే ప్రజలు అనధికారికంగా ఉంటున్న అభ్యంతరం లేని ప్రాంతాల్లో రెగ్యులరైజేషన్ ప్రక్రియను పూర్తి చేయాలి. ప్రతి నియోజకవర్గంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టాలి. డిసెంబర్ లోపు ఈ తరహా అన్ని ధరఖాస్తులు పరిశీలించి రెగ్యులరైజేషన్ పూర్తి చేయాలి. వాట్సాప్ గవర్నెన్స్ లో 56 సర్వీసులు ఉన్నాయి. వాడుకలో లేని సర్వీసులను తొలగించాలి. మన మిత్రలో 9 లక్షల మంది సర్వీసులు కోసం రిక్వెస్టులు పెట్టారు. అయితే సర్వీసులు పొందిన వారు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారా లేదా అనేది కూడా చూడాలని అన్నారు. రెవెన్యూ అధికారులపై తీవ్రమైన పని ఒత్తిడి ఉంటుందని..దీని కారణంగా కూడా సేవల విషయంలో పూర్తి స్థాయి ఫలితాలు రావడం లేదని అధికారులు తెలిపారు. జిల్లాలకు, తమ ప్రాంతానికి ఏ మంత్రి వచ్చినా, మరే అధికారి వచ్చినా ప్రోటోకాల్ విధులు తాహశీల్దార్లు, ఇతర రెవెన్యూ అధికారులు చూస్తున్నారని.. దీని కారణంగా వారి అసలు పని మరుగున పడుతుందని సీఎం దృష్టికి తెచ్చారు. దీనిపై సీఎం మాట్లాడుతూ రెవెన్యూ అధికారులకు ప్రోటోకాల్ డ్యూటీల నుంచి మినహాయింపు ఇవ్వాలని చెప్పారు. జిల్లాల్లో కూడా జీఏడీ తరుపున ప్రోటోకాల్ నిర్వహణ బాధ్యతలు చేపట్టాలని అన్నారు. దీని కోసం జిల్లా స్థాయిలో అవసరమైన విధంగా ప్రోటోకాల్ విభాగాన్ని ఏర్పాటు చేసుకోవాలని సీఎం సూచించారు.

**భూ వివరాలు కనిపించేలా పోర్టల్:** రెవెన్యూ శాఖ తీసుకువస్తున్న కొత్త పోర్టల్ గురించి రివ్యూ లో అధికారులు సీఎంకు వివరించారు. రాష్ట్ర పరిధిలో ఏరకమైన ల్యాండ్ ను అయినా ఆ పోర్టల్ ద్వారా ఫిజికల్ గా చూడవచ్చు. పోర్టల్ లో సదరు ల్యాండ్ ను మార్క్ చేయగానే ఆ ల్యాండ్ యజమాని నుంచి సమస్త వివరాలు అక్కడ కనిపిస్తాయి. హద్దులతో సహా ఆ ల్యాండ్ వివరాలు తెలుసుకోవచ్చు.

ఆ ప్రాంతంలో ఉన్న అడవులు, ప్రభుత్వ భూములు, రోడ్లు, నీటి ప్రాంతాలు, చెరువులు, ఆక్రమణల్లో ఉన్న స్థలాలు, వివాదాల్లో ఉన్న స్థలాల వివరాలు కూడా స్క్రీన్ మీద కనిపిస్తాయి. ఎవరైనా భూమి అమ్మాలన్నా కొనాలన్నా కూడా పక్కాగా ల్యాండ్ ఎవరి పేరుతో ఉందో చూడవచ్చు అని అధికారులు సూచించారు. ఇతర శాఖలతో కూడా సమన్వయం చేసుకుని ఈ పోర్టల్ ను సమగ్రంగా తీసుకురావాలని సీఎం సూచించారు. దీనికి ఆలోచించి మంచి పేరు పెట్టాలని అధికారులకు సీఎం సూచించారు. గతంతో పోల్చుకుంటే రెవెన్యూ శాఖ పనితీరు కొంత గాడిన పడిందని సీఎం పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంలో, పూర్తి స్థాయి సంతృప్తి సాధించడంలో మరింత ఎఫెక్టివ్ గా పనిచేయాలని సూచించారు. సమీక్షలో మంత్రి అనగాని సత్య ప్రసాద్, సిసిఎల్ జి. జయలక్ష్మీతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కుమారులు అకీరానందన్, మార్క్ శంకర్‌తో పవన్ కల్యాణ్



**విజయవాడ, జులై 4 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ తన కుమారులతో ఉన్న ఫోటో వైరల్‌గా మారింది. పెద్దకుమారుడు అకీరా నందన్ చిన్న కుమారుడు మార్క్‌శంకర్‌లతో కలిసి శుక్రవారం ఆయన మంగళగిరిలోని తన నివాసానికి చేరుకున్నారు. ప్రస్తుతం ఈ ఫోటోను అభిమానులు షేర్ చేస్తున్నారు. తండ్రీ తనయులు అనే క్యా ప్షన్‌తో ఫ్యాన్స్ దీన్ని పంచుకుంటున్నారు. మంగళగిరి చేరుకున్న పవన్ అధికారులతో పార్టీ ప్రతినిధులతో కలిసి ముఖ్యమైన విషయాలపై చర్చించారు.

# ఎన్డీయేలో భాగస్వామ్యం రాష్ట్రానికి వరం

>> లేనప్పుడే వైసీపీ గూండాగిరి, రౌడీయిజాన్ని ఎదుర్కొని పోరాటం చేసిన వాళ్లమని. ఇప్పుడు వైసీపీ నాయకుల తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదన్నారు. కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు ప్రభుత్వం కాదు తప్పులు చేసే వారిని శిక్షించే ప్రభుత్వం అని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు.


శుక్రవారం మార్కాపురం నియోజకవర్గం నరసింహపురంలో జల్ జీవన్ మిషన్ కింద రూ.1290 కోట్లతో చేపట్టిన అమృతధార తాగు నీటి పథకానికి డిప్యూటీ సీఎం శంకుస్థాపన చేశారు. ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతానికి తాగు నీరు అందించే ప్రాజెక్ట్ ఇది. 1290 కోట్ల రూపాయలతో 18 మండలాలకు 500 నాలపై గ్రామాలకు త్రాగునీరు అందించే త్రాగునీటి పథకానికి సభాస్థలి పైన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ప్రజలనుద్దేశించి సభలో ఆయన మాట్లాడారు. ముందు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి అంజలి ఘటించారు. పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ ప్రకాశం జిల్లా అంటే గుర్తుకొచ్చేది ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు సైమన్ కమిషన్‌కు వ్యతిరేకంగా ఉద్యమంలో పాల్గొని కాల్చుకోండి అని ధైర్యంగా గుండెలు చూపించిన ధీశాలి, ధైర్యం లేని సమాజంలో ధైర్యాన్ని నింపారన్నారు. అలాంటి మహానుభావులు పుట్టిన నేలఇది. ఇలాంటి నేల చాలా నిర్లక్ష్యానికి గురయిందని ఇక్కడ యువతలో ఆవేదన ఉంది. దశాబ్దాలుగా వెలిగొండ ప్రాజెక్ట్ పూర్తి కాలేదని, చుక్క తాగునీరు లేక ఊళ్లకు ఊళ్లు ఖాళీ అయిపోయాయని, ఉపాధి కోసం లక్షలాది మంది వలసలు వెళ్లిపోవల్సి వస్తుందని యువత ఆవేదన చెందుతున్నారు. మీ ఆవేదన అర్థం చేసుకున్నాం కనుకే ప్రకాశం జిల్లాలో స్వాతంత్రం వచ్చిన తరువాత అతి భారీ మంచినీటి ప్రాజెక్టు రూ. 1290 కోట్లతో జల్ జీవన్ పనులు ప్రారంభిస్తున్నామని. ఇది కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం. పశు సంపదకు కూడా నీరు లేని పరిస్థితులు నెలకొన్నాయన్నారు. వాటికి కూడా పంచాయతీరాజ్ శాఖ ద్వారా గ్రామాల్లో నీటి తొట్టెలు నిర్మించే కార్యక్రమం చేపట్టామని తెలిపారు.

**వైకాపా దెబ్బకు నిలిచిపోయిన జల్‌జీవన్ మిషన్:** జల్ జీవన్ మిషన్ పథకం గౌరవ ప్రధా నరేంద్ర మోడీ కలల ప్రాజెక్ట్. దేశంలో ప్రతి ఒక్కరి గొంతు తడపాలన్నదే ఆయన ఆకాంక్ష అన్నారు. ఈ పథకం కింద గత ప్రభుత్వానికి 2019 24 మధ్య రూ. 26 వేల కోట్లు కేంద్ర ప్రభుత్వం కేటాయిస్తే... కేవలం రూ. 4 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. కనీసం మ్యాచింగ్ గ్రాంట్ కూడా ఇవ్వలేదు. ఖర్చు చేసిన సొమ్ముతో ఏ ఒక్కరి దాహం తీర్చలేదు. కేవలం పైపులు వేసి చేతులు దులుపుకొన్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జల్ జీవన్ మిషన్ మీద పథకం మీద సమీక్షించినప్పుడు పథకం గడువు తీరిపోతుందని, కేంద్రం కూడా పథకం అమలు తీరుపై అసంతృప్తిగా ఉందని తెలిసిందని, అద్భుతమైన ఈ పథకం ఉపయోగించుకుంటే రాష్ట్రంలో తాగునీటి కొరత లేకుండా చూడవచ్చనే అభిప్రాయంతో జలజీవన్ మిషన్ పథకం గురించి కేంద్ర జలశక్తి మంత్రి శ్రీ సీఆర్ పాటిల్ గారితో పలుమార్లు నేను, ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చించామనానరు. . ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కలిసి కూడా విన్నవించామన్నారు. జల్ జీవన్ మిషన్ పథకానికి రాష్ట్రంలో రూ. 84 వేల కోట్లు అవసరం అవుతుందని, పథకం గడువు పెంచాలని విన్నవించామని పేర్కొన్నారు.

**కూటమి ప్రభుత్వం అంటే పిడికిలికి ఉన్న శక్తి:** ఇంట్లో తల్లిదండ్రులు తిట్టుకొని నిద్రలేస్తే పిల్లలు కొట్టుకొని నిద్రలేస్తారు.అంటూ అంటుంటారని, అయితే కూటమిలోని మూడు పార్టీల నాయకులు నిరంతరం సమన్వయంగా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. వైసీపీ మన మధ్య ఎల్లప్పుడు ఏదో ఒక ఘర్షణ నింపాలని చూస్తోందని, చిన్న విషయాలను పెద్దవి చేసి చూడకండన్నారు. పంచాయతీ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు నిరంతరం ఒకరిని ఒకరు గౌరవించుకోవాలని ఒకరి అభిప్రాయాలకు ఒకరు విలువ ఇవ్వాలన్నారు. మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ నాయకులు తెలుగుదేశం ప్రభుత్వం పై బురద జల్లుతున్నారని కానీ గత పాలకులు పథకాలకు రెండు లక్షల పదివేల కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారని మిగతా 7 లక్షల 60 వేల కోట్లు ఎవరి జేబుల్లోకి వెళ్లాయి? అంటూ ప్రశ్నించారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, డాక్టర్ డోలా బాలవీరాంజనేయస్వామి, ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ప్రకాశం జిల్లాకి చెందిన శాసన సభ్యులు,కందుల నారాయణరెడ్డి,బి.ఎన్. విజయ్ కుమార్, దామచర్ల జనార్ధనరావు, ముత్తుమల అశోక్ రెడ్డి, డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి , ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ నూకసాని బాలాజీ , మాల వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ డా.పెదపూడి విజయ్ కుమార్, ఏపీ అగ్రి మిషన్ ఛైర్మన్ మారెడ్డి శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, ఎర్రగొండపాలెం టిడిపి ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, జనసేన పార్టీ జిల్లా ఇంఛార్జ్ షేక్ రియాజ్, మార్కాపురం జనసేన ఇంఛార్జ్ ఇమ్మడి కాశీనాథ్, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్, కమిషనర్ కృష్ణతేజ , జిల్లా ఉన్నతాధికారులు, మార్కాపురం ఎంపీపీ, జెడ్పీటీసీ సభ్యులు, సర్పంచులు పాల్గొన్నారు.

# 140 మీటర్ల వెడల్పుతో ఓఆర్‌ఆర్

### కేంద్ర ప్రభుత్వం ఆమోదం, అమరావతి అభివృద్ధికి కీలకం



**విజయవాడ,జూలై4,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వ ప్రణాళికలకు అనుగుణంగానే అమరావతి రూపురేఖలు మారనున్నాయి.నగరాన్ని అత్యంత సుందరంగా,అన్ని ప్రాంతాలనుంచి రహదారులు అనుసంధానం చేయాలన్న ప్రభుత్వం లక్ష్యం నెరవేరనున్నది.అమరావతి ఔటర్ రింగ్ రోడ్డును 140 మీటర్ల వెడల్పుతో చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. గతంలో 70 మీటర్ల వెడల్పుతో 189 కి.మీ. ఓఆర్‌ఆర్ నిర్మాణానికి అంగీకారం తెలపగా, ఇది సరిపోదంటూ సీఎం చంద్రబాబు నాయుడు కేంద్రంపై తీవ్రస్థాయిలో ఒత్తిడి తెచ్చారు. దేశంలోనే మోడల్ నగరంగా అమరావతిని నిర్మిస్తుండటం, 50 ఏళ్లలో ఓఆర్‌ఆర్‌పై పెరుగుతున్న ట్రాఫిక్‌ను దృష్టిలో ఉంచుకుని ఓఆర్ఆర్ ను 150 మీటర్ల వెడల్పుతో నిర్మించాలని చంద్రబాబు పట్టుబట్టారు. దీనితో కేంద్రం 140 మీటర్ల వెడల్పుకు అంగీకరించింది. మార్చి 5న దిల్లీలో జరిగిన సమావేశంలో సీఎం చంద్రబాబు, కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ ఓఆర్‌ఆర్‌తో పాటు రాష్ట్రంలోని అనేక జాతీయ రహదారుల ప్రాజెక్టులపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. వీటిని మినిట్స్ రూపంలో పేర్కొంటూ అధికారికంగా వివరాలను ఇక్కడి అధికారులకు వచ్చాయి.

**భూసేకరణకు రాష్ట్రం రూ.1000 కోట్లు :** ఓఆర్‌ఆర్‌కు 70 మీటర్ల వెడల్పు చాలంటూ కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ(మోర్త్) ఎలైన్‌మెంట్ అప్రూవల్ కమిటీ గత డిసెంబరులో నిర్ణయం తీసుకుంది. ఇప్పుడు అదనంగా 70 మీటర్ల వెడల్పునకు అవసరమయ్యే భూసేకరణ వ్యయంలో రూ.1,000 కోట్లు రాష్ట్రం వెచ్చించేందుకు చంద్రబాబు అంగీకరించారు. చంద్రబాబు, గడ్కరీల నడుమ సమావేశం మార్చిలో జరిగినప్పటికీ, అందులో తీసుకున్న నిర్ణయాల వివరాలు అధికారికంగా విడుదల కాకపోవడంతో కొంత అస్పష్టత నెలకొంది. దీంతో ఇక్కడి ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు, 70 మీటర్ల వెడల్పుతోనే ఓఆర్‌ఆర్‌కు 5 జిల్లాల్లో భూసే కరణను ఇటీవల ప్రారంభించారు.ఇ క ఇప్పుడు 140 మీటర్ల వెడల్పుతో ప్రాజెక్టు ఖరారు చేస్తూ నిర్ణయం రావడంతో దానికి తదనుగుణంగా చర్యలు చేపట్టనున్నారు.

# ముగిసిన చెవిరెడ్డి పోలీసు కస్టడీ

### మరో కేసు నమోదు చేసే దిశలో సిట్

**విజయవాడ, జులై 4 ప్రభాతవార్త ప్రతినిధి:** చెవిరెడ్డి మూడు రోజుల పోలీసు కస్టడీ ముగిసింది.మూడు రోజుల పాటు రిమాండ్ నుంచి సిట్ కస్టడీకి వెళ్ళి,తిరిగి వచ్చే సమయంలో తీవ్ర అసహనంతో అధికారులపైన సిబ్బంది పడ్డారు.ఈ అంశం కీలకంగా ఆయనపై విధి నిర్వహణకు అడ్డంకి కలిగించారనే అభియోగంపై మరో నమోదు చేసే దిశలో సిట్ ఆలోచిస్తున్నారు. చెవిరెడ్డి సిట్ విచారణలోకి వెళ్ళిన సందర్భంలో సిట్‌లో ఎవరెవరు పని చేస్తున్నారో మీ చరిత్రలేంటో నాకు అన్నీ తెలుసు. మీ అందరి అంతు తేలుస్తా అంటూ మద్యం కుంభకోణం కేసులో అరెస్టయిన మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి సిట్ అధికారులను బెదిరించినట్లు సిట్ అధికారుల అభియోగం త్వరలోనే జైలు నుంచి బయటకొస్తా. సిట్ కార్యాలయం ఎదుటే అద్దెకు ఇల్లు తీసుకుంటా. ఇక్కడే ఉండి మీ లెక్కలు చూస్తా అంటూ హెచ్చరించినట్లు తెలిసింది. దర్యాప్తు బృందాలు మూడు రోజుల్లో 200 కు పైగా ప్రశ్నలు అడగ్గా ఆయన ఏ ఒక్కదానికీ సరైన సమాధానమివ్వలేదు. పైగా దర్యాప్తు అధికారులను బెదిరించి హెచ్చరించినట్లుగా సమాచారం. విచారణకు సహకరించకుండా పెద్దపెద్దగా కేకలు వేసినట్లు దర్యాప్తు అధికారులను శాపనార్థాలు పెట్టినట్లు తెలిసింది.

ఆయన దురుసు ప్రవర్తనంతా సీసీ కెమెరాల్లో రికార్డైంది.ఈ ఫుటేజ్‌ను న్యాయస్థానానికి సమర్పించనున్నారు. సిట్‌అధికారులు ఎంతఓపిగ్గా ప్రశ్నించినా మీరడిగిన దానికి నేను సమాధానం చెప్పను నేను చెప్పేదే మీరు రాసుకోండి అంటూ చెవిరెడ్డి రంకెలు వేశారు.



శుక్రవారం అమరవీరుడు అల్లూరి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సిఎం చంద్రబాబు

## మహనీయుల సేవలను స్మరించుకుందాం: సిఎం చంద్రబాబు

### అల్లూరి, పింగళి, వివేకానంద, మాజీ సిఎం రోశయ్యకు సిఎం నివాళి

**విజయవాడ,జూలై4,ప్రభాతవార్తప్రతినిధి:** మన్యం ప్రజల మాన,ప్రాణ రక్షణ కోసం తెల్లదొరలను ఎదిరించి తన ప్రాణాలనే అర్పించిన త్యాగ మూర్తి, భారత స్వాతంత్ర్య ఉద్యమాన్ని విప్లవం వైపు నడిపించే స్ఫూర్తిని అందించిన తెలుగు వీరుడు అల్లూరి సీతారామరాజు అని ఏపీ సీఎం చంద్రబాబు కొనియాడారు. ఆయన జయంతి సందర్భంగా ఆ వీరుని దేశభక్తిని,ప్రజా పోరాటాన్ని స్మరించుకుందామని చెప్పారు.ఆయన చిత్రపటానికి సీఎం చంద్రబాబు నాయుడు నివాళులర్పించారు. మన్యం ప్రజల మాన,ప్రాణ రక్షణ కోసం తెల్లదొరలను ఎదిరించి తన ప్రాణాలనే అర్పించిన త్యాగమూర్తి అని కొని యాడారు. ఆయన 125వ జయంతి సం దర్భంగా ఆ వీరుని దేశభక్తిని,ప్రజా పోరాటాన్ని స్మరించుకుందామని చెప్పారు.జీవితంలో ప్రతి నిముషాన్ని సద్వినియోగం చేసుకుంటే ఏదైనా సాధించగలమని వివేకానంద చరిత్ర చెబుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. కేవలం తన మూడు పదుల జీవితకాలం లోనే భారతీయ సంస్కృతిని,ఆధ్యాత్మిక విశిష్టతను ప్రపం చవ్యాప్తం చేయడంతో పాటు యువతను కార్యశూరులుగా తయారుచేసే స్ఫూర్తిదాయక భోధనలను అందించిన స్వామి వివేకానంద వర్ధంతి సందర్భంగా ఆయన స్మృతికి నివాళులర్పిస్తున్నట్లు చెప్పారు. దేశ ఆత్మ గౌరవ ప్రతీక అయిన జాతీయ పతాకాన్ని రూపొందించిన ౧ పింగళి వెంకయ్య వర్ధంతి సందర్భంగా ఆ మహానుభావుని నిస్వార్థ దేశసేవను స్మరించుకుందామని పిలుపునిచ్చారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దివంగత కొణిజేటి రోశయ్యకు చంద్రబాబు నివాళిని అర్పించారు.రాజకీయ చతురత తెలిసిన రాజకీయనేత కె.రోశయ్య అని చంద్రబాబు శ్లాఘించారు. విలువలకు లోబడి రోశయ్య పని చేసారన్నారు.ఆయన తమిళనాడు గవర్నర్‌గాను రాణించారని ప్రశంసించారు.

# 10న పండుగలా మెగా పిటిఎం

>> చారు. నిర్ణీత కటాఫ్ తేదీ తర్వాత ప్రతిభ ఆధారంగా కన్వీనర్ కోటా సీట్లు కేటాయించాలని అన్నారు. 202425 సంవత్సరానికి సంబంధించి ఫీజు రీఎంబర్స్ మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఆదేశించారు.

**ఆర్‌జెయుకెటిల్లో కంప్యూటర్ ల్యాబ్‌లకు చర్యలు:** రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీలను ఒకే గొడుగు కిందకు తెచ్చే యూనిఫైడ్ యాక్ట్, ప్రైవేట్ యూనివర్సిటీల్లో జాయింట్ సర్టిఫికేషన్ విధివిధానాలపై చర్చించారు. నిర్ణీత క్యాలెండర్ ప్రకారం అన్ని సెట్ లను పూర్తిచేసి, సకాలంలో అడ్మిషన్లు పూర్తిచేయాలని అన్నారు. ఆర్ జెయు కెటిల్లో అధునాతన కంప్యూటర్ ల్యాబ్ ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. రాష్ట్రంలో నూతన యూనివర్సిటీల పురోగతిపై మంత్రి సమీక్షించారు. రాష్ట్రంలో వర్సిటీల ఏర్పాటుకు ముందుకువచ్చిన యాజమాన్యాలతో మాట్లాడాలని, యూనివర్సిటీల ఏర్పాటుకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, ఉన్నత విద్యాశాఖ డైరక్టర్ నారాయణ్ భరత్ గుప్త, పాఠశాల విద్య కమిషనర్ విజయరామరాజు, సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరక్టర్ బి.శ్రీనివాసరావు, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ మధుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పెద్దిరెడ్డి భూ ఆక్రమణలపై తాజాగా విచారణ

>> వెసులుబాటు ఇచ్చింది. ఆ ఉత్తర్వుల ఆధారంగా మూడు వారాలపాటు చర్యలు తీసుకోవద్దని అధికారులను ఆదేశించింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం ఈమేరకు ఉత్తర్వులిచ్చింది.

# తొక్కిసలాట ఘటనపై నేడే నివేదిక

>> ప్రత్యక్షసాక్షులు కమిషన్‌కు తమ వాంగ్మూలం ఇచ్చారు. 50మందివరకు తీవ్ర క్షతగాత్రులవడం విదితమే. జడ్జి విచారణ చేయడంతో బాధితులు దీనివెనుక అధికారుల నిర్లక్ష్యమే కారణమని తేల్చారు. అక్కడ పోలీసులు సరిగా పట్టించుకుని భద్రత కల్పించలేకపోవడంతో విశాఖకు చెందిన శాంతి మృతి చెందిందని వెంకటేశ్ ఇప్పటికే కమిషన్ దృష్టికి తీసుకువెళ్లారు. పాలకొల్లుకు చెందిన ధనకుమార్ అనే ప్రత్యక్షసాక్షి తిరుపతి ఘటనపై కొన్ని విషయాలు వెల్లడించారు. పూర్తిగా పోలీసులు, విజిలెన్స్ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా తొక్కిసలాట కారణమన్నారు. భారీగా వచ్చిన భక్తులకు భద్రత కల్పించలేకపోవడం ఏమిటనే అంశంపై కమిషన్ ఇప్పుడు నివేదిక ఇవ్వనుంది. ఈ నివేదిక ఆధారంగా ఆ రోజు విధుల్లో ఉన్న కొందరు సిఐలు, ఎస్ఐలపై చర్యలు తీసుకునే అవకాశం ఉందనేది సంచలనంగా మారింది. భక్తుల భద్రతలో, రద్దీని నియంత్రించడంలో టిటిడి అధికారులు, బందోబస్తుకు వచ్చిన పోలీసులు, రెవెన్యూ విభాగం కూడా పూర్తిగా విఫలమైందనేది ప్రధాన ఆరోపణ.



శుక్రవారం ట్రినిడాడ్-టొబాగో గౌరవ పురస్కారం అందుకుంటున్న ప్రధాని మోడీ

## ప్రధానిమోడీకి ట్రినిడాడ్ టొబాగో
# అత్యున్నత పురస్కారం

**పోర్టాఫ్ స్పెయిన్, జులై 4:** ఐదుదేశాలపర్యటనలోభాగంగా ట్రినిడాడ్ టుబాగో దేశ పర్యటనలో ఉన్న ప్రధానిమోడీకి ఆదేశ అత్యున్నత పురస్కారంతో గౌరవించింది. ప్రధానిమోడీ కి 'ఆర్డర్ ఆఫ్‌ది రిపబ్లిక్ ఆఫ్‌ట్రినిడాడ్ అండ్ టొబాగో' పురస్కారం లభించింది. కారికోమ్ భాగస్వామి మాత్రమేకాకుండా ట్రినిడాడ్ టొబాగో భారత్‌తో దశాబ్దాల తరబడి సంస్కృతి సాంప్రదాయాలను పంచుకుంటున్నదని, 140 కోట్లమంది భారతీయుల తరపున తనకు ఈ దేశం అత్యున్నత పురస్కారం ఇవ్వడం తనకు లభించిన అరుదైన గౌరవమని ప్రధానిమోడీ అన్నారు. ట్రినిడాడ్‌టొబాగో ప్రధాని కమ్లా పెర్సాద్ బిస్సెసర్, అద్యక్షుడు కంగాలూల చేతులమీదుగా ఈపురస్కారం అందుకున్నారు. గ్లోబల్ సౌత్ అభ్యున్నతికి ఆదేశాలమధ్య సంబంధాలను మరింతపెంపొందించడంలో భారత ప్రధాని మోడీచేసిన అవిరళ కృషికి నిదర్శనంగా ఈ పురస్కారం ప్రధానంచేస్తున్నట్లు ట్రినిడాడ్‌ప్రధాని కమ్లా పెర్సాద్ పేర్కొన్నారు.

## ట్రినిడాడ్ టొబాగో ప్రధానికి మోడీ స్పెషల్ గిఫ్ట్!

**పోర్ట్‌ఆఫ్‌స్పెయిన్, జులై 4:** భారత ప్రధాని నరేంద్ర మోడీ, కరేబియన్ దేశమైన ట్రినిడాడ్ అండ్ టొబాగోతో మన దేశానికి ఉన్న బలమైన సాంస్కృతిక, ఆధ్యాత్మిక బంధాలను చాటిచెప్పారు. తన పర్యటనలో భాగంగా ఆ దేశ ప్రధాని కమలా ప్రసాద్ బిస్సెస్సర్ కు అయోధ్య రామ మందిర నమూనాను ప్రత్యేక కానుకగా అందజేశారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం ట్రినిడాడ్ వెళ్లిన ప్రధాని మోదీ గౌరవార్థం ప్రధాని కమలా ప్రసాద్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మోదీ, అయోధ్య రామాలయ నమూనాతో పాటు పవిత్ర సరయూ నదీ జలాన్ని, ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన మహాకుంభమేళా తీర్థాన్ని కూడా వారికి బహూకరించారు.

## విద్యార్థులకు అస్వస్థత

>> కెజిబివి ప్రత్యేక అధికారి అనిత వారిని హుటాహుటిన ప్రభుత్వాసుపత్రులకు తీసుకెళ్లి చికిత్సలు చేయించారు. అయితే తిరిగి వచ్చిన విద్యార్థులు రాత్రి మరోసారి వాంతులు చేసుకోవడంతో విషయాన్ని మండల వైద్యాధికారి ఓంకార్‌కు సమాచారం ఇవ్వడంతో ఆయన హుటాహుటిన సిబ్బందితో కలిసి వాంతులు చేసుకొన్న 19మంది, జ్వరంతో బాధపడుతున్న 14 మంది విద్యార్థినిలను పరీక్షించి చికిత్సలు నిర్వహించారు. పరిస్థితి గమనించిన మండల విద్యాధికారి ఆంజనేయులునాయక్ ఉన్నతాధికారులకు సమాచారమిచ్చారు. దీంతో వెంటనే పెనుకొండ ఆర్డీఒ ఆనంద్‌కుమార్ జిల్లా ఉపవైద్యాధికారి మంజువాణిలు అక్కడికి చేరుకుని అస్వస్థతకు గల కారణాలను ప్రత్యేక అధికారి అనితను అడిగి తెలుసుకున్నారు. ఈ విషయం విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియడంతో వారు హుటాహుటిన పాఠశాల వద్దకు చేరుకొని ఆందోళన చెందారు. అయితే లోపల విద్యార్థులకు వైద్య పరీక్షలు జరుగుతున్నాయని లోనికి వెళితే ఇన్ఫెక్షన్ అయ్యే అవకాశం వుందని చెప్పి వారిని అక్కడే వుంచడంతో వారు చాలా సేపు ఆందోళన చెందారు.

**విద్యార్థులను పరామర్శించిన వైసిపి జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీచరణ్ :** విషయం తెలుసుకున్న సత్యసాయి జిల్లా వైసిపి అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గం సమన్వయ కర్త ఉషశ్రీచరణ్ అక్కడకు చేరుకుని విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థినులు నీరసంగా వుండడంతో వైద్యాధికారి ఓంకార్‌ను పిలిచి వారిని వెంటనే ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు అందించాలని చెప్పడంతో ఇప్పటికే వైద్య పరీక్షలు చేశామని ఒక గంట తరువాత వారి పరిస్థితి అలాగా వుంటే తప్పక తరలిస్తామని చెప్పారు. అయితే విద్యార్థుల పరిస్థితి చూసిన ఉషశ్రీచరణ్ మాత్రం వెంటనే వారికి మంచి వైద్యం అందించాలని అక్కడే వున్న జిల్లా వైద్యాధికారికి చెప్పారు. ఇదే విషయంపై మాట్లాడుతుండగా అక్కడకు వచ్చిన పెనుకొండ సిఐ రాఘవన్ అందరూ బయటకు వెళ్లాలని, పిల్లలకు ఇబ్బంది లేకుండా దయచేసి సహకరించాలని కోరారు. మంత్రి వస్తున్నారని బయటకు వెళ్లాలని ఉషశ్రీచరణ్‌కు తెలిపారు. వైద్యులు అవసరమైతే విద్యార్థులను తప్పక ఆసుపత్రికి పంపిస్తారని మీరు బయటకు వెళ్లాలని చెప్పడంతో అగ్రహం చెందిన ఉషశ్రీ చరణ్ మండల వైసిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి పాఠశాల ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. మంత్రి వచ్చేంతవరకు విద్యార్థులను ఆసుపత్రికి పంపమని చెప్పడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. పాఠశాలలో రాజకీయాలు అవసరం లేదని ప్రభుత్వ నిర్లక్ష్యంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంతసేపైన ఆమె కదలకపోవడంతో ఆసుపత్రికి తరలించడానికి వచ్చిన అంబులెన్స్‌కు దారి వదలకపోవడంతో అక్కడే వున్న కొందరు టిడిపి నాయకులు వైసిపి నాయకులతో వాదోపవాదానికి దిగారు. ఇక్కడ ఆందోళన చేయాల్సిన అవసరం లేదని టిడిపి నాయకులు చెప్పడంతో ఇద్దరి మధ్య మాటల యుద్ధం జరిగింది. దీంతో విషయం చేయి దాటిపోతుందని భావించిన పోలీసులు వెంటనే అక్కడ నుండి ఉషశ్రీచరణ్‌తో పాటు వైసిపి నాయకులను పంపించి వేశారు.

### వారం - వర్జ్యం

తేది : 05-07-2025, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆషాఢ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, శుక్ల పక్షం
దశమి సా.6.59
స్వాతి రా.7.50
వర్జ్యం రా.2.06-3.53
దు.తె.5.40-7.20
శుభసమయం:ఉ.7.50-8.30,సా.6.30-7.00
రాహుకాలం - ఉ.9.00-10.30

### వార్తాఫలం

**మేషం:** బంధువుల నుండి వచ్చిన ఆహ్వానాలు ఆనందం కలిగిస్తాయి. ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి.

**వృషభం:** వివాహయత్నాలు ఫలిస్తాయి. నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు. వస్తు,వస్త్రాలాభాలు.

**మిథునం:** అనుకొని అవకాశాలు లభిస్తాయి.వాటిని సద్వినియోగం చేసుకోండి. పోటీపరీక్షలలో అనుకూలంగా వుండును.

**కర్కాటకం:** అందరిని మాటలతో ఆకట్టుకొని ముందుకు సాగుతారు. పారిశ్రామిక రంగాల వారికి విజయ వంతమైన కాలం.

**సింహం:** వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు. ఉద్యోగులు ఆశ్చర్యకరంగా ఇంక్రిమెంట్లు పొందుతారు.

**కన్య :** సేవాకార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. సన్నిహితుల నుండి కీలక సమాచారం అందుతుంది.

**తుల :** ఆస్తి వివాదాలు తీరి లబ్ది పొందుతారు. శత్రువులను సైతం మిత్రులుగా మార్చుకుంటారు.

**వృశ్చికం:** సంగీత సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు. ఇంటా బయటా ప్రోత్సాహం లభిస్తుంది.

**ధనుస్సు:** క్రయ విక్రయాలలో ప్రోత్సాహం పొందుతారు. గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.

**మకరం:** వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**కుంభం:** జీవిత భాగస్వామి నుండి ఆస్తి లాభం పొందుతారు. ఉద్యోగులకు బాధ్యతలు పెరిగిన సమర్థ వంతంగా నిర్వహిస్తారు.

**మీనం :** శ్రమ ఫలించే సమయం. సంతానం ఉద్యోగయత్నాలు ఫలిస్తాయి. పట్టుదలతో ముందుకు సాగుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్




## అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన డిజిపి హరీష్ కుమార్ గుప్తా

**విజయవాడ, జూన్ 4,ప్రభాతవార్తప్రతినిధి:** భారతదేశ స్వాతంత్ర్య సమరయోధుడు, మన్యం వీరుడు, విప్లవజ్యోతి అల్లూరి సీతారామరాజు 128వ జయంతిని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ పోలీసు రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన డీజీపీ హరీష్ కుమార్ గుప్తా. రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి, భారత దేశ స్వాతంత్ర్య ఉద్యమాన్ని విప్లవపథం వైపు నడిపి, భరతమాత దాస్యశృంఖలాలను తెంచడానికి సాగిన సమరంలో ప్రాణత్యాగం చేసిన అసమానశూరుడు అల్లూరి సీతారామరాజు అని డీజీపీ కొనియాడారు. ఆ మహనీయుని వ్యక్తిత్వం, నాయకత్వ లక్షణాలు నేటి యువతకి స్ఫూర్తిగా నిలుస్తాయని, భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో ఆయన పోషించిన పాత్ర చరిత్రలో అజరామరంగా నిలిచిపోతుందని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా పేర్కొంటూ ఆ మహనీయుని స్మృతికి ఘన నివాళులర్పించారు.

# టిడిపిలో భగ్గుమన్న వర్గ విభేదాలు!


సామరస్యంగా సర్దిచెపుతున్న డిఎస్పీ రామాంజి నాయక్

**ఆత్మకూరు,జూలై04,ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా సుపరిపాలన తొలిఅడుగు అంటూ అసెంబ్లీ స్థానాలలో ఎంఎల్ఏలు జోరుగా ఇంటింటికి తిరుగుతూ ప్రతి రోజు ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన ఆదేశాలను పాటించే విదంగా పరిపాలన కొనసాగుతుంది. ఒక్కసారిగా శ్రీశైలం నియోజకవర్గంలో వర్గ విబేదాలు తెలుగు తమ్ముల మద్య భగ్గుమన్నాయి. స్థానిక ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే సుపరిపాలన తొలిఅడుగు అంటూ ఆత్మకూరు పట్టణంలో ప్రచారం చేయడంతో తెలుగు తమ్ములు ఒక్కసారి అగ్రహాం వ్యక్తం చేశారు. శుక్రవారం పట్టణంలోని మాజీ న్యాయశాఖ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి నివాసంలో నంద్యాల పార్లమెంట్ ఎంపి బైరెడ్డి శబరి రావడంతో ఇక్కడ వర్గా విబేదాలు మరోసారి భగ్గుమన్నాయి. అసలకు ఎందుకు ఈ వర్గా విబేదాలు వచ్చాయి అనే విషయాలు పూర్తి తెలుసుకుందాం. పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయంలో వికలాంగులకు సైకిల్ పంపిణి కార్యక్రమానికి నంద్యాల ఎంపి బైరెడ్డి శబరి హాజరుకానున్నారు. ఈ విషయాని గమనించిన మాజీ న్యాయశాఖ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి, స్థానిక ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే ఇద్దరు కలసి మరో కొత్త రాజకీయం చేయాలనే ఆలోచన ఉండడంతో పట్టణంలో సుపరిపాలన తొలిఅడుగు అనే కార్యక్రమం ఇంటింటికి తిరిగి బైరెడ్డ శబరి ప్రచారం చేసిన విషయం గమనించిన ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి వర్గీయులు అక్కడికి వెళ్లి

**ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డికి ఎలాంటి సమాచారం ఇవ్వలేదు**

**సుపరిపాలన తొలిఅడుగు ఇంటింటికి ప్రచారం**

**ఎంపి బైరెడ్డి శబరిని అడ్డుకున్న బుడ్డా రాజశేఖరరెడ్డి వర్గీయులు**

**మాజీ న్యాయశాఖ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి నివాసంలో బైరెడ్డి శబరి**

**ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్ రాకతో సద్దుమణిగిన సమస్య**

**పార్టీలో ఎలాంటి వర్గవిబేదాలు లేవని మీడియా సమక్షంలో తెలిపిన ఎంపి**

మా ఎంఎల్ఏ లేకుండా ఎలా ప్రచారం చేస్తారని ప్రశ్నించారు. వెంటనే బైరెడ్డి శబరి అక్కడి నుంచి వెళ్లిపోయింది. తర్వాత మాజీ న్యాయశాఖ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి తన నివాసంలోకి ఎందుకు రానివ్వడం జరిగిందని టిడిపి నాయకులు ప్రశ్నించారు. దానికి సరైన సమాదానం చెప్పకపోవడంతో టిడిపి వర్గీయుల మద్య ఒక్కసారిగా విబేదాలు భగ్గుమన్నాయి. మాజీ న్యాయశాఖ మంత్రి ఎన్నికల ముందు నుంచి ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డికి వ్యతిరేకంగానే తన అనుచర వర్గంతో కక్షసాధింపు రాజకీయాలు కొనసాగిస్తునే ఉన్నారు. ఎన్నికలు ముగిసన తర్వాత మళ్లీ తన నివాసం కోసం రావడం బైరెడ్డి శబరితో రాజకీయాలు చేస్తున్నారనే అనుమానాలు రేకేతించి ప్రశాంతంగా ఉన్న ఆత్మకూరు పట్టణంలో వర్గా విబేదాలతో చిచ్చు రేపారు. ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్, అర్బన్ సిఐ రాము, రూరల్ సిఐ సురేష్‌కుమార్‌రెడ్డి అక్కడికి చేరుకోని తెలుగు తమ్ములను అక్కడి నుంచి తరమి పంపడంతో పట్టణంలో ప్రశాంతమైన వాతవరణం నెలకొంది.

తెలుగుదేశం పార్టీలో ఎలాంటి వర్గవిబేదాలు లేవు... ఎంపి బైరెడ్డి శబరి

తెలుగుదేశం పార్టీలో అందరం కలసికట్టుగా ఉన్నామని ఎలాంటి వర్గ విబేదాలు లేకుండా ముఖ్యమంత్రి ఇచ్చిన ఆదేశాలను పాటిస్తూ సుపరిపాలన తొలిఅడుగు అనే కార్యక్రమం స్వాగతించే విదంగా పరిపాలన కొనసాగిస్తామని నంద్యాల పార్లమెంట్ ఎంపి బైరెడ్డి శబరి శుక్రవారం ఆత్మకూరు పట్టణంలో మీడియా సమక్షంలో తెలిపారు.

# తిరుమల సమాచారం

## రేపు అలిపిరి గోశాలలో 12గంటలు అఖండ విష్ణుసహస్రనామ పారాయణం



**తిరుమల,జూలై 4ప్రభాతవార్తప్రతినిధి:** ఆషాడ శుద్ధ ఏకాదశి తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా తిరుపతి అలిపిరిలోని గోశాలలో ఆదివారం ఉదయం 12గంటలు పాటు నిరవధింకంగా అఖండ విష్ణుసహస్రనామాపారాయణం జరుగుతుంది. సర్వ జనసంరక్షణకు, ప్రపంచ మానవాళి ఆయురారోగ్యాలకు తిరుపతి పారాయణభక్త బృందాల సంయుక్త నిర్వహణలో మొదటిసారి తిరుపతిలో 12గంటలు విష్ణుసహస్రనామ అఖండ పారాయణంకు అందరూ ఆహ్వానితులేనని హనుమత్సేవాసమితి తెలిపింది. విష్ణుభగవానుడు యోగనిద్రలో సృష్టి రచనకు ఉపక్రమించిన శుభదినం కావడంతో విష్ణుసహస్రనామ స్తోత్ర సామూహిక పారాయణం మొదలగు సత్కర్మలు అత్యంత శుభఫలితాలనిస్తుందని తెలిపారు. ఆదివారం ఉదయం 6గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు ఈ అఖండపారాయణంలో తిరుపతి వాసులు, భక్తులు పాల్గొనవచ్చని తెలిపారు.

## వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో అందరికీ శుభాలు - శ్రీవారి సేవలో ప్రముఖులు



**తిరుమల,జూలై 4ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ శుబాలు కలగాలని, అంతా మంచి జరగాలని పలువురు ప్రముఖులు ఆకాంక్షించారు. శుక్రవారం ఉదయం విఐపి బ్రేక్‌లో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అరవింద్‌కుమార్ కుటుంబం, రాష్ట్రమంత్రి సవిత కుటుంబం, మాజీ కేంద్రమంత్రి సర్వేసత్యనారాయణ, బిఆర్ఎస్ ఎంఎల్ఏ కాలేరువెంకటేశ్, చమ్మక్‌చంద్ర వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ప్రపంచ పోలీస్ క్రీడల్లో టిటిడి విజిలెన్స్ అధికారులకు కాంస్య, స్వర్ణ పతకాలు

### - ఇది అద్భుత విజయమన్న టిటిడి



**తిరుమల,జూలై 4ప్రభాతవార్తప్రతినిధి:** అమెరికా బర్మింగ్‌హామ్ నగరంలో జరిగిన ప్రపంచ పోలీస్, ఫైర్ గేమ్స్-2025 పోటీల్లో టిటిడి సెక్యూరిటీ విజిలెన్స్ విభాగం అధికారులు కాంస్య,స్వర్ణ పతకాలు అందుకున్నారు. ఈ అద్భుత విజయాలు సాధించి జాతీయ మువ్వెన్నల పతాకాన్ని అమెరికాలోనూ రెపరెపలాడించారు. ఇద్దరు విజిలెన్స్ సెక్యూరిటీ విభాగం అధికారులు విఎస్ఓ (వింగ్)నెట్టెం తులసీవెంకట రామ్‌కుమార్, విఎస్ఓ అల్లంసురేంద్ర సింగిల్ టెన్నీస్ పోటీల్లో అద్భుతంగా ఆడి సత్తా చాటారు. ప్రపంచవ్యాప్తంగా 80దేశాల నుండి పోలీస్,ఫైర్ విభాగాల నుండి 9వేలమంది అథ్లెట్లు పాల్గొన్న ఈ ద్వైవార్షిక పోటీల్లో టిటిడి విజిలెన్స్ అధికారులు ఎన్టీవి రామ్‌కుమార్ 55 సంవత్సరాల పైబడిన విభాగం సింగిల్స్ టెన్నీస్ పోటీల్లో కాంస్యపతకాన్ని సాధించారు. 45 సంవత్సరాలుపైబడిన సింగిల్స్ టెన్నీస్ పోటీల్లో విఎస్ఓ సురేంద్ర స్వర్ణపతకం గెలుచుకున్నారు. ప్రపంచ దేశాల క్రీడల్లో భారతదేశం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి టిటిడి తరపున పాల్గొని విజయకేతనం సాధించిన ఇద్దరు విఎస్ఓలను ఈ సందర్భంగా టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు, టిటిడి ఇఓ శ్యామలరావు, అదనపు ఇఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఓ వీరబ్రహ్మం, సివిఎస్ఓ కెవి మురళీకృష్ణ ప్రత్యేకంగా అభినందించారు. ఈ విజయాలు దేశానికి, టిటిడికి గర్వకారణమని తెలిపారు. ప్రత్యేకంగా టిటిడికి ఇది ఒక గొప్పగౌరవమని హర్షం వ్యక్తం చేశారు. విజేతలైన విఎస్ఓలకు టిటిడి ఉద్యోగులు, అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. జాతీయస్థాయి విజయం టిటిడి విజిలెన్స్ సెక్యూరిటీ విభాగంలో అధికారుల నైపుణ్యాన్ని, నిబద్ధతను చాటిందన్నారు.

## తిరుమలలో దివ్యారామం నర్సరీలో మంటలు

**తిరుమల,జూలై 4ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకొండపై జిఎన్‌సి టోల్‌గేట్ సమీపంలోని దివ్యారామం నర్సరీలో శుక్రవారం ఉదయం మంటలు వ్యాపించాయి. ఈ నర్సరీ కాలినడక మార్గానికి ఆనుకుని ఉంది. నడకమార్గంలో వచ్చే భక్తులు చివరమెట్టున కర్పూరం వెలిగించడం,పెద్దగా మంటలు లేవడం జరుగుతుంది. మరీ దివ్యారామం నర్సరీలో మంటలు ఎలా వ్యాపించాయనేది మిస్టరీగా మారింది. అగ్నిప్రమాదం జరిగి మంలు వ్యాపించడంతో వెంటనే అప్రమత్తమైన అటవీశాఖ, అగ్నిమాపకశాఖ, విజిలెన్స్ సిబ్బంది అగ్నిమాపక వాహనాలతో మంటలను అదుపుచేశారు.

# కృత్రిమమేధ(ఎఐ) సహకారంతో భూ వివాదాలు, సమస్యలకు పరిష్కారం

### మంత్రి అనగాని సత్య ప్రసాద్


మీడియా సమావేశంలో రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్,రెవిన్యూ శాఖ స్పెషల్ సి.ఎస్. సిసిఎల్ఏ జి.జయలక్ష్మి అదనపు సిసిఎల్ఏ ప్రభాకర రెడ్డి

**విజయవాడ, జూలై 4,ప్రభాతవార్తప్రతినిధి:** అత్యాధునిక సాంకేతికత, కృత్రిమ మేధ సహకారంలో ఆధార్, సర్వే నంబర్లను లింక్ చేయడం ద్వారా భూ వివాదాలు, సమస్యలను శాశ్వత పరిష్కరించే దిశగా పటిష్టమైన చర్యలను ప్రభుత్వం చేపడుతున్నట్లు రాష్ట్ర రెవిన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ తెలిపారు. శుక్రవారంరాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ఎక్కడ కూడా మోస పూరితమైన రిజిస్ట్రేషన్లు, ఎంట్రీలకు ఏమాత్రం అవకాశం లేకుండా సర్వే, రిజిస్ట్రేషన్ మరియు రెవిన్యూ శాఖలను బ్లాక్ చైన్ టెక్నాలజీ ద్వారా ఇంటిగ్రేట్ చేయడం జరుగుతుందన్నారు. రెవిన్యూ శాఖకు చెందిన పది కీలక అంశాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పలు ఆదేశాలను జారీ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు, అటవీ మరియు నీటి వనరుల భూములకు పలు రకాల రంగులను నిర్ధేశిస్తూ వాటన్నింటినీ మ్యాపింగ్ చేసే అద్భుత కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టబోతుందని మంత్రి తెలిపారు. 200 నుండి 250 ఎకరాల భూమిని ఒక బ్లాక్ గా నిర్ధేశిస్తూ భూముల రీ సర్వే కార్యక్రమం ఎంతో పారదర్శకంగాను, విజయవంతంగా జరుగుచున్నదన్నారు. అన్ని భూ సమస్యలను పరిష్కరిస్తూ 2027 డిశంబరు నాటికి ఈ రీ సర్వే కార్యక్రమాన్ని పూర్తి చేయడమే కాకుండా అద్భుత మైన రెవిన్యూ వ్యవస్థను రాష్ట్రంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. రెవెన్యూ సదస్సుల్లో దాదాపు 1.85 లక్షల దరఖాస్తులురాగా, వాటిలో ఇప్పటికి కేవలం 687 మాత్రమే పెండింగ్ లో ఉన్నట్లు తెలిపారు. గత ఏడాది కాలంలో ప్రభుత్వానికి అందిన 4.63 లక్షల గ్రీవెన్సుల్లో ఇప్పటి వరకూ 3.99 లక్షల గ్రీవెన్సులను పరిష్కరించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో క్రమబద్ధీకరణ చేయని ఇల్లు ఉండకూడదు అనే లక్ష్యంతో అభ్యంతరం లేని నివాస యూనిట్లను జి.ఓ.నెం.30 ద్వారా ఉచితంగా క్రమ బద్ధీకరించడం జరిగిందని, ప్రస్తుతం నిర్వహిస్తున్న సుపరిపాలనతొలిఅడుగు కార్యక్రమంలో కూడా ఇందుకు సంబందించి అందే దరఖాస్తులను కూడా పరిగణలోకి తీసుకుని ఇళ్లను క్రమబద్ధీకరిస్తామన్నారు.

నాలా రద్దు అంశంపై మంత్రుల మంత్రివర్గ ఉప సంఘం ఇప్పటికే దాదాపు మూడు సార్లు సమావేశమై సుదీర్ఘంగా చర్చించడం జరిగిందని మంత్రి తెలిపారు. ఈ అంశానికి సంబందించి పంచాయితీరాజ్, పట్టణాభివృద్ధి మరియు రెవిన్యూ శాఖలు సమన్వయంతో పనిచేయాల్సిన అంశంపై అద్యయనం చేయాల్సి ఉందన్నారు. వచ్చే క్యాబినెట్ లో ఈ అంశంపై ఒక నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు.

అన్ని రకాల భూముల కన్వర్షన్ కు నాలుగు శాతం ప్లాట్ రేటును ప్రభుత్వానికి ప్రతిపాదించడం జరిగిందన్నారు.

## ఎన్.ఎస్.ఎస్. అధికారిగా డా.మద్దినేని సుధాకర్

**విజయవాడ, జూలై 4,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్.ఎస్.ఎస్. అధికారిగా డా.మద్దినేని సుధాకర్ నియమితులయ్యారు.



ఆర్.వి.ఆర్. జె.సి. ఇంజనీరింగ్ కళాశాల, గుంటూరులో గత 30 సంవత్సరములుగా మేథమెటిక్స్ విభాగంలో ఆచార్యునిగా సేవలందించారు గత 23 సంవత్సరాల నుండి కళాశాల ఎన్.ఎస్.ఎస్. అధికారిగా, జిల్లా అధికారిగా ఎన్.ఎస్.ఎస్. ద్వారా విశిష్ట సేవలు అందించారు. ఎన్.ఎస్.ఎస్. ద్వారా చేసిన సేవలకు గుర్తింపుగా జిల్లా, రాష్ట్ర, జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో అవార్డులు, పురస్కారాలు అందుకోవడంతో పాటు యూనివర్సిటీ స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఎన్.ఎస్.ఎస్. అధికారిగా, జాతీయ స్థాయిలో "నేషనల్ బెస్టు ఇందిరా గాంధి ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్" గా భారత రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ గారి నుండి అందుకున్నారు. వీరు అంతర్జాతీయ స్థాయిలో గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ రికార్డ్ ను కూడా సాధించారు. వీరి విద్యాభ్యాసం జె.కె.సి. కళాశాల, ఐఐటి బోంబే మరియు ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో పూర్తి చేశారు.

## గన్నవరం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో చోరీ


**విజయవాడ,జూలై4,ప్రభాతవార్తప్రతినిధి:** సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో చోరీ జరిగింది. వందల రూపాయలు విలువ చేసే స్టాంపు పేపర్లతో పాటుగా విలువైన ఇతర సామాగ్రిని దొంగలించారు. ఈ ఘటన కృష్ణా జిల్లా గన్నవరంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. గన్నవరం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఈ చోరీ జరిగింది. శుక్రవారం ఉదయం కార్యాలయం తెరిచేందుకు సిబ్బంది రాగా, అప్పటికే ప్రధాన ద్వారం గడి, బయటి గదిలోని బీరువా వగులగొట్టి కనిపించాయి. రూ. వంద విలువైన స్టాంపు పేపర్ల కట్టతోపాటు, సాధారణ స్టాంపులు, ఇతర సామగ్రి చోరీకి గురైనట్లు గుర్తించారు. ఎలాంటి ఆధారాలు దొరికేందుకు వీలు లేకుండా, వేలి ముద్రలు పడకుండా వేసుకున్న గ్లౌజులను సైతం నిందితులు అక్కడే పడేసి వెళ్లారు. 13,56,300 రూపాయల విలువైన స్టాంపు పేపర్లు చోరీ అయినట్లు జిల్లా రిజిస్ట్రార్ ఆఫీసర్ గోపాలకృష్ణమూర్తి తెలిపారు. పోలీసులు క్లూస్ టీమ్ సాయంతో దర్యాప్తు చేస్తున్నారు.

## మెగా డిఎస్సీ ప్రాథమిక 'కీ' విడుదల

**విజయవాడ,జూలై4,ప్రభాతవార్తప్రతినిధి:** మెగా డిఎస్సీ పరీక్షలకు సంబంధించిన ప్రాథమిక 'కీ' రెస్పాన్స్ షీట్లను నుంచి వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు కన్వీనర్ వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. జూన్ 6 నుంచి జూన్ 28 వరకు నిర్వహజంచిన పరీక్షలకు సైంబంధించిన 'కీ'ని విడుదల చేసామని, ఇందులో పీజీటీ కామర్స్, ఆంగ్లం, హిందీ, భౌతికశాస్రం, సంస్కృతం, సాంఘిక శాస్త్రం, తెలుగు, సూ ౭లు అసిస్టెంట్‌ల విభాగంలో ఆంగ్లం, భౌతికశాస్త్రం పరీక్షలక 'కీ'లు ఉన్నాయని వెల్లడించారు. అలాగే ఎస్జీటీ జనరల్, స్పెషల్ పోస్టులు, టీజీటీలో ఆంగ్లం, హిందీ,ౌతికశాస్త్రం, తెలుగు, ఆంగ్ల భాష ప్రావీణ్య పరీక్ష, స్పెషల్ పీఈటీ, జనరల్ పీఈటీకి సంబంధించిన అన్ని మాధ్యమాల ప్రాథమిక 'కీ'ని

# మనిషి ప్రాణం ఖరీదు రూ. 3 లక్షలా?

### వైద్యం వికటించి వ్యక్తి మృతి - ఆస్పత్రి వద్ద బంధువుల ఆందోళన మౌలిక సదుపాయాలు లేకున్నా చికిత్సలు



పులివెందుల,జూలై 4, ప్రభాత వార్త: మనిషి ప్రాణాన్ని డబ్బుతో ఒక ప్రైవేట్ ఆసుపత్రి డాక్టర్ లెక్క కట్టిన సంఘటన పులివెందులలో చోటు చూసుకుంది. వివరాలలోకి వెళితే పులివెందుల పట్టణంలో శుక్రవారం వైద్యం వికటించి వ్యక్తి మృతి చెందాడంతో బంధువులు ఆందోళన చేయడంతో ప్రాణానికి మూడు లక్షలు ఇచ్చి పెద్ద మనుషులు పంచాయతీ చేసారు. రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలై ప్రైవేట్ ఆసుపత్రికి వస్తే మోలిక సదుపాయాలు లేకపోయిన చికిత్స షురూ చేయడంతో ఆయన ఇచ్చిన వైద్యం వికటించి వ్యక్తి మృతి చెందినట్టు బంధువులు ఆరోపించారు. . గురువారం సాయంత్రం తొండూరు మండలం సైదాపురం గ్రామానికి చెందిన సందడి లక్ష్మీనారాయణ రెడ్డి, అనిల్ కుమార్ తో కలిసి ద్విచక్ర వాహనం లో పులివెందులకు వస్తుండగా మార్గమధ్యంలో బైకు అదుపుతప్పి ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో లక్ష్మీనారాయణ రెడ్డికి తీవ్ర గాయాలు కాగా అనిల్ కుమార్ కు స్వల్ప గాయాలయ్యాయి. అయితే తీవ్రంగా గాయపడ్డ లక్ష్మి నారాయణరెడ్డిని పులివెందుల పట్టణంలోని స్థానిక బైపాస్ రోడ్డులో గల ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రైవేట్ ఆస్పత్రిలో తీవ్రంగా గాయపడ్డ వ్యక్తికి చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందడం జరిగింది. చికిత్స కోసం ఆసుపత్రి సిబ్బంది కీ వేల రూపాయలు కట్టామని పరిస్థితి విషమంగా ఉన్న పెద్ద ఆస్పత్రులకు పంపించకుండా చికిత్స చేయడం వలనే లక్ష్మీనారాయణ రెడ్డి మృతి చెందినట్లు బంధువులు ఆరోపించారు. మృతుని బంధువులు ప్రైవేట్ ఆస్పత్రి ఎదుట ఆందోళన చేపట్టారు. దీంతో పెద్దమనుషులు పంచాయతీ చేసి మూడు లక్షల రూపాయలు ఇప్పించి ఆందోళన వివరింప చేసినట్లు తెలుస్తుంది. ఈ సంఘటనపై డాక్టర్ వెంకటేష్ నాయక్ ను వివరణ కోరగా సరైన వైద్యం చేయడం జరిగిందని తీవ్ర గాయాలు కావడం వల్ల అప్పటి ఆసుపత్రికి చేరే సమయానికే పరిస్థితి విషమంగా ఉన్నదని బంధువులకు తెలియజేయడం జరిగిందని వివరణ ఇచ్చారు. ఏది ఏమైనప్పటికీ మనిషి ప్రాణానికి విలువ కట్టడంపై పలువురు విమర్శిస్తున్నారు.

## మెప్మా రిసోర్స్ పర్సన్స్ఆదాయం మెరుగ్గా ఉంది : మంత్రి నారాయణ



**విజయవాడ,జూలై4,ప్రభాతవార్తప్రతినిధి:** పేదలు, నిరుపేదల ఆదాయాన్ని డబుల్ చేయాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకల్పమని పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. రాష్ట్రవ్యాప్త రిసోర్స్ పర్సన్స్ (ఆర్పీలు) సీఆర్డీఏ ఆఫీసు వద్ద మంత్రి పొంగూరు నారాయణను గురువారం రాత్రి మెమో అబియెన్స్ చేయడంపై కలిసి తమ సంతోసాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల కంటే మన రాష్ట్రంలో గల మెప్మా రిసోర్స్ పర్సన్స్ (ఆర్పీ) ఆదాయం ఎంతో మెరుగ్గా ఉందన్నారు. ఆర్పీల ఆదాయం రెట్టింపు అయ్యేలా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అంతేకాకుండా వారు వ్యాపార వేత్తలుగా ఎదిగేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అందుకే ప్రభుత్వం ఇసుక రీచ్ లను కూడా వారికి అందించిందన్నారు. సాంకేతిక ఇబ్బందులు వల్ల కొద్ది రోజులే అమలు చేయగలిగామన్నారు. గత ప్రభుత్వం మూడు సంవత్సరాలుగా వీరిని ఎన్నో ఇబ్బందులకు గురిచేసిందన్నారు. ఆర్పీలు ఎవరైనా మూడేళ్ల వరకే పనిచేయాలనే గత ప్రభుత్వం విధించిన అత్యంత ప్రమాదకరమైన ఉత్తర్వులను కూటమి ప్రభుత్వం అబియెన్స్ లో పెట్టిందన్నారు. ఈ మేరకు ప్రభుత్వం మూడేళ్ల కాలపరిమితి ఉత్తర్వులను అబియెన్స్ (త్జ్బ్బు) లో పెడుతూ పట్టణాభివృద్ధి శాఖ మెమో ను జారీ చేసిందన్నారు.. ఇప్పటి వరకూ పని భద్రత లేదన్న భయంతో గడిపిన ఆర్పీలు కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులతో ఆనందోత్సాహాలకు గురయ్యారన్నారు.

**నివాస్ హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్**
(పూర్వపు ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌గా తెలిసినది, NHFPLగా ఇటుపై రిఫర్ చేయబడును)
సమోదిత కార్యాలయం : యూనిట్ నెం.305, 3వ అంతస్తు, వింగ్ 2/E, కార్పొరేట్ ఎవెన్యూ, అంధేరీ ఘట్‌కోపర్ లింక్ రోడ్, చాకల, అంధేరీ (ఈస్ట్), ముంబై-400093
ఇ-మెయిల్: -connect@niwashfc.com CIN నంబర్: U65990MH2016PTC271587 సంప్రదించు నం.: కాగిత కిషోర్-9966111777
NIWAS HOUSING FINANCE

**[అనుబంధం-IV-A] స్థిరాస్తుల యొక్క అమ్మకానికి విక్రయ ప్రకటన [8(6) నిబంధనకు ఏర్పాటు చూడండి]**

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ చట్టం 2002 సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 8(6)కు ఏర్పాటుతో చదువబడే దాని క్రింద స్థిరాస్తుల యొక్క అమ్మకానికి ఇ-వేలం విక్రయ ప్రకటన. సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ చట్టం 2002 క్రింద NHFPL అధీకృత అధికారిచే రుణగ్రహీత(లు) నుండి రుణబకాయి మొత్తం వసూలు కొరకు ఇక్కడ క్రింద పేర్కొనబడిన సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనంలోకి తీసుకొనుట విషయమై సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత(లు)కు ఇందుమూలముగా ప్రకటన జారీచేయడమైనది. దిగువ సంతకందారునిచే క్రింద ఇక్కడ వివరింపబడిన విధంగా స్థిరాస్తి కొనుగోలు నిమిత్తం మా సేల్స్ & మార్కెటింగ్ మరియు ఇ-వేలం సర్వీస్ భాగస్వామి Credresolution ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అనగా Credauction.com యొక్క వెబ్ పోర్టల్ పైన ఆన్‌లైన్ దాఖలుకు ఆఫర్లు కోరబడుతున్నవి.
సెక్యూర్డ్ ఆస్తులు తిరిగి పొందడానికి సమయ లభ్యతకు సంబంధించి చట్టం యొక్క 13 సెక్షన్ యొక్క ఉప-సెక్షన్ (8) యొక్క ఏర్పాటు విషయం రుణగ్రహీత దృష్టికి తీసుకురావడమైనది. 'ఏది ఎక్కడ ఉన్నదీ అక్కడ అలా', ప్రాతిపదికన ఏది ఎలా ఉన్నవీ అలా ప్రతిపాదికన అక్కడ ఉన్నది అలా' ప్రాతిపదికన, సహాయంపై ఆధారపడకుండా ప్రాతిపదికన సదరు ఆస్తి భౌతికంగా స్వాధీనం చేసుకోబడింది. దాని వివరాలు ఇక్కడ క్రింద పేర్కొనబడిన విధంగా.

| రుణగ్రహీత(లు) వివరాలు | డిమాండ్ నోటీసు 13(2) యొక్క మొత్తం మరియు తేదీ | రిజర్వ్ ధర బయానా బిడ్ పెంపు మొత్తం | ఇ-వేలం తేది & సమయం |
|---|---|---|---|
| LNKKN0HL-07190011009 బ్రాంచి : కాకినాడ రుణగ్రహీత-కన్నయ్య భర్తాల సహ-రుణగ్రహీత(లు): జ్యోతి భరతాల | 11/03/2022 రూ.6,35,874/- (రూపాయలు ఆరు లక్షల ముప్పై ఐదు వేల ఎనిమిది వందల డెబ్బై నాలుగు మాత్రమే) 27/01/2022 నాటికి తిరిగి చెల్లింపు వరకు అపై తదుపరి వడ్డీ మరియు చార్జీలతోసహా | రూ.5,00,000/- రూ.50,000/- రూ.10,000/- | 24/07/2025 సమయం: ఉ.10.30 నుండి మ.12.30 గం.కు 5 నిమిషాల యొక్క అపరిమిత పొడిగింపుతో |
| ఆస్తి కలిగి ఉన్నది: తూర్పుగోదావరి 533005, ఆంధ్రప్రదేశ్, ఇండియా, తూర్పుగోదావరి జిల్లా, కాకినాడ గ్రామీణ మండలం, సర్పవరం గ్రామం మరియు గ్రామ పంచాయితీ, ఇ.నం.4-100 దగ్గర. నాలుగు సరిహద్దులు: ఉత్తరం: పుల్ల లక్ష్మి యొక్క స్థలం 27 అ', దక్షిణం: 21 అ'-రోడ్, తూర్పు: 14 అ-6 అం పంచాయితీ రోడ్, పడమర: 14 అ' 6 అం పుల్ల రాము 2 యొక్క స్థలం. | | | |
| LNKKNLAP-04190009985 బ్రాంచి : కాకినాడ రుణగ్రహీత-శ్రీనివాసు ఎం. సహ-రుణగ్రహీత(లు): సూర్య అపర్ణ సుందరి మాదుగుల | 26/04/2022 రూ.7,72,418/- (రూపాయలు ఏడు లక్షల డెబ్బై రెండు వేల నాలుగు వందల పదెనిమిది మాత్రమే) 27/01/2022 నాటికి తిరిగి చెల్లింపు వరకు అపై తదుపరి వడ్డీ మరియు చార్జీలతోసహా | రూ.8,75,000/- రూ.87,500/- రూ.10,000/- | 24/07/2025 సమయం: ఉ.10.30 నుండి మ.12.30 గం.కు 5 నిమిషాల యొక్క అపరిమిత పొడిగింపుతో |
| ఆస్తి కలిగి ఉన్నది: ఆంధ్రప్రదేశ్, ఇండియా 533433, తూర్పుగోదావరి జిల్లా, పెద్దాపురం మండలం, గోరింట గ్రామం మరియు గ్రామ పంచాయితీ ఎస్.నం.85/6, ఇ.నం.1-34. నాలుగు సరిహద్దులు: ఉత్తరం: 33 అ' మెయిన్ రోడ్, దక్షిణం: 33 అ' ఆక్కాల రాములు యొక్క ఖాళీ స్థలం, తూర్పు: 66 అ' మలిరెడ్డి సూరరాజు యొక్క గోడ, పడమర: 66 అ' పచ్చిపాల అన్నవరం యొక్క ఇల్లు. | | | |

ఇ-వేలం యొక్క నియమాలు మరియు నిబంధనలు :
1. విక్రయం యొక్క సవివరమైన నియమాలు మరియు నిబంధనలకు దయచేసి www.niwashfc.com పై ఏర్పాటు చేయబడిన లింక్‌కు రిఫర్ చేయండి మరియు మా సేల్స్ & మార్కెటింగ్ మరియు ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్, Credauction.com యొక్క వెబ్‌సైట్‌కు.
2. మా పోర్టల్స్ https://www.niwashfc.com/Auction-Notices లింక్ క్రింద అవన్నీ ప్రచురింపబడినవి.
3. కాగోరు బిడ్డర్లు ఇ-వేలానికి సంబంధించి ఏ విచారణకైనా, ఆస్తి యొక్క సమాచారం & తనిఖీ, సపోర్ట్, విధానం మరియు ఆన్‌లైన్ శిక్షణకు మా సేల్స్ & మార్కెటింగ్ విభాగం మరియు ఇ-వేలం సర్వీస్ భాగస్వామి యొక్క క్లైంట్ సర్వీస్ డెలివరీ (CSD) విభాగాన్ని సంప్రదించవచ్చును.
Credresolution ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సెల్. నం.: +91 9137100020 & 9819167197 మరియు ఇ-మెయిల్ ID: balram@credsolv.com లేదా amit@credsolv.com NHFPL యొక్క అధీకృత అధికారి కాగిత కిషోర్- 9966111777 ద్వారా.
* గమనిక :- NHFPL విక్రయ ప్రకటనను రుణగ్రహీత(లు) అందరికీ స్పీడ్/రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా జారీ చేస్తున్నారని దయచేసి గమనించ కోరుతున్నాము. ఎవరైనా పార్టీలకు అది అందని పక్షంలో ఈ విక్రయ ప్రకటన యొక్క ప్రచురణ సర్వీస్ యొక్క పద్ధతికి ప్రత్యామ్నాయంగా పరిగణించబడుతుందని ఇందు మూలముగా ప్రకటించడమైనది.
ప్రదేశం : తూర్పుగోదావరి, ఆంధ్రప్రదేశ్
తేదీ : 05.07.2025
సం/ అధీకృత అధికారి
నివాస్ హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున

వార్త

చక్కగా ఆలోచించడం, మితంగా మాట్లాడటం, మితంగా తినడం అలవర్చుకోవాలి.

-ఆర్. షోకాల్డ్

# జిన్‌పింగ్ ప్రస్థానానికి తెర!

జిన్‌పింగ్ ప్రీమియర్‌గా ఇన్నాళ్లూ ఏకచ్ఛత్రాధిపత్యం వహించిన చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ ఎక్కడున్నారో వెతుక్కోవడానికి చైనా ప్రజలు ఆపసోపాలు పడుతున్నారు. పన్నెండేళ్ల పాటు ఆయన పాడిందే పాట, ఆడిందే ఆట. ఏ దేశం మీద ఎలాంటి వ్యూహాలు పన్నినా, ఎలాంటి విధానాలు అవలంబించినా ఆయన మాటకు ఎంతో విలువుండేది. ఎందుకో ఆయన ఈ మధ్య చైనా అంతర్గత పాలనా మండలి సమావేశంలో అంతకన్నా అత్యంత కీలక సమావేశాల్లోనూ కనపడటం లేదు. ఆయన గొంతు వినపడడం లేదు. త్వరలో జరుగనున్న 'బ్రిక్స్' శిఖరాగ్ర సదస్సులో ఆయన పాల్గొంటారా లేదా! అన్న అంశంపై రకరకాల ఊహాగానాలు వెలువడుతున్నాయి. బ్రెజిల్, రష్యా, భారత్, చైనా, దక్షిణాఫ్రికా, ఈజిప్టు, ఇథియోపియో, ఇరాన్, సౌదీ అరేబియా, యుఎఇల వంటి దేశాలతో కొనసాగుతున్న 'బ్రిక్స్' శిఖరాగ్ర సదస్సు బ్రెజిల్‌లోని రియో డి జనీరోలో జులై ఐదు నుంచి ఎనిమిది వరకు జరుగుతుంది. భారతప్రధాని నరేంద్రమోడీ కూడా పాల్గొంటారు. నిజానికి ఈసారి భారత్, చైనా అధ్యక్షుడు కలిసినప్పుడు ఎన్నో సౌహార్ద్ర సంబంధాలపై మాట్లాడుకోవాల్సి ఉంది. పాకిస్థాన్‌కు చైనా ఎంత దగ్గరనుకున్నా చూసి చూసి ఎవరికోసమో భారత్‌తో పేజీ తెచ్చుకోదు. చైనాకు అధ్యక్షుడెవరైనా వారిని చైనా కమ్యూనిస్టు పార్టీ చెప్పుచేతల్లోనే నడిపిస్తుంది. పాలనా వ్యవహారాల్లోనూ పార్టీ ఆదేశాలు లేకుండా అడుగు ముందుకు కదలదు. కొంత కాలంగా జీ జిన్‌పింగ్ ఆచూకీ తెలియనివ్వకుండా చైనా జాగ్రత్త పడుతోందంటే అక్కడ అధ్యక్ష మార్పు తప్పదేమో అనే సంకేతాలను ప్రపంచానికి పంపుతున్నట్లు అనుకోవాలా? అంటే ఔననే మాటే వినిపిస్తోంది. గత 'బ్రిక్స్' సమావేశంలో మోడి, జిన్‌పింగ్‌లు స్నేహపూర్వక వాతావరణంలో సఖ్యతతో మాట్లాడుకున్నాక భారత్, చైనాల మధ్య సజావుగానే వ్యవహారాలు నడుస్తున్నాయి. అందుచేత ఈసారి 'బ్రిక్స్' సమావేశాల్లో వారిద్దరి భేటీ జరిగితే ఇరుదేశాల మధ్య మరింత సఖ్యత వెల్లివిరుస్తుందని భావిస్తున్న తరుణంలో ఓ పెద్దాయన పాత్ర కనుమరుగవడం విశేషంగా చెప్పుకోదగినదే. చైనాలో జిన్‌పింగ్ చేపట్టిన సంస్కరణల నేపథ్యంలో ఆయన్ని ఈ శకపురుషునిగా అభివర్ణించిన సందర్భాలున్నాయి. సంస్కరణాభిలాషిగా చెప్పుకుంటారు. పరిపాలనాదక్షుడు కూడా. ఎంతున్నా ఎంతన్నా ఎలాంటి వారినైనా చైనా కమ్యూనిస్టు పార్టీ పక్కన పెట్టేయగలదు. దీనంతటికీ కారణం చైనాలో సామాజిక పరిస్థితుల్లో మార్పు వస్తోందని గమనించిన పార్టీ ఎలాంటి నిర్ణయం తీసుకోడానికైనా వెనుకాడదు. అక్కడి జీవన ప్రమాణాలు పడిపోవడంతో ప్రభుత్వం మీద జనానికి అసహనం పెరిగిపోతోంది. ప్రభుత్వంపై అసంతృప్తి చాపకింద నీరులాపెరుగుతోంది. కొన్ని ప్రాంతాల్లో నిరసన ప్రదర్శనలు జరుగుతున్నందున పార్టీ ప్రజల పక్షాన ఆలోచించడం తప్పడం లేదని ఓ వాదన. అంతేకాదు కమ్యూనిస్టు పార్టీ ఎంతబలంగా ఉన్నా అక్కడా పార్టీ నేతల్లో విబేధాలూ ఉంటాయి. రాజకీయాలు జరుగుతుంటాయి. పార్టీ వివిధకోణాల్లో ఆలోచించడానికి అంతర్గత రాజకీయాలు కూడా కారణమవుతుంటాయి. గత కొంతకాలం నాడు జరిగిన సందర్భాలను ఇప్పుడు గుర్తు చేసుకోవాలి. 2022లో సిపిస మహాసభల నుంచి మాజీ అధ్యక్షుడు జింటావోను అవమానకర రీతిలో సాగనంపడానికి ప్రధాన కారణం జీ జిన్‌పింగ్ అనే అపప్రధ ఉంది. అది కమ్యూనిస్టుపార్టీల ఆలోచనా విధానమొక్కటేఎలాంటి మార్పునైనా ప్రకటిస్తుంది. అయినా జిన్‌పింగ్ మీదనే జింటావో తొలగింపు అపనింద పడింది. ఈసారిజింటావో వంతు వచ్చి జిన్‌పింగ్ ఉద్వాసనకు దారి చూపిస్తున్నారని చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలోనే మరికొన్ని విషయాలు జిన్‌పింగ్ ఉద్వా సన ఖాయమనే భావనలను సృష్టించింది. జిన్‌పింగ్ మద్దతుదారులను, ప్రధానంగా జనరల్స్‌ను కీలక బాధ్యతల నుంచి తప్పిస్తున్నారు. జిన్‌పింగ్‌ను తప్పించేందుకు పార్టీ వ్యూహాత్మక వైఖరిని అవలంబిస్తోందని చెప్పాలి. ఇవన్నీ క్రోడీకరించి చూస్తే రేపోమాపో జిన్‌పింగ్ ఉద్వా సన సమాచారాన్ని పార్టీ అందించినాఆశ్చర్య పోనక్కర్లేదు. ఎవరున్నా ఎవరులేకున్నా కమ్యూనిస్టు దేశాల్లో 'పాలనాశూన్యత' అనే అంశానికి ప్రాధాన్యతఉండదు. చైనాలో జరుగుతున్నది అదే! ఈనెల 5-8 తేదీల్లో జరిగే 17వ బ్రిక్స్ సదస్సుకు జిన్‌పింగ్ హాజరుకాబోవడం లేదనే వార్త కమ్యూనిస్టు దేశాలనేకాక ప్రపంచ దేశాలను కదిలించింది. ఈ సదస్సుకు జీ జిన్‌పింగ్‌కు బదులు ప్రధాని లీక్వియాంగ్ హాజరవుతారని చైనా విదేశాంగ ప్రతినిధి వివరించారు. గత కొద్దిరోజులుగా జిన్‌పింగ్ ప్రభుత్వ పాలనలో స్వయం గా జోక్యం చేసుకుంటున్నారో లేదో అధికార నిర్ణయాల చర్చలోఉంటున్నారో లేదో తెలియదు కాని బహిరంగ అధికార కార్యక్రమాల్లో మాత్రం పాల్గొనడంలేదు. అలాగే జిన్‌పింగ్ ఫొటోలతోనూ, ప్రసంగాలతోనూ సందేశాలతో నూ నిండిపోయి కనిపించే 'పీపుల్స్ డైలీ' పత్రిక ప్రథమ పేజీలుకనీసం ఆయన ఫొటోలు లేకుండానే వెలుడుతున్నాయి. ఆయనకున్న వ్యక్తిగతభద్రతా సిబ్బందిని బాగా తగ్గించారు. ఆయన తండ్రి స్మారక కేంద్రానికి ఉన్న అధికా రిక హోదాను తొలగించారు. ద్వైపాక్షిక సమావేశాల్లోనూ జిన్‌పింగ్ ప్రస్తావన వినిపించడం లేదు. చైనాకు వచ్చే విదేశీ అధికార ప్రతినిధులు కానీ, పాలకులు కానీ వచ్చిన పుడు చైనా కమ్యూనిస్టుపార్టీ సీనియర్ నేతలే ఆతిథ్యమిచ్చి సాగనంపుతున్నారు. జిన్‌పింగ్ జాడలేకపోవడంతో చైనా పాలనలో ఆయన శకం ముగిసిందనే సంకేతాలు వెలువడుతున్నాయి.

> కొద్దిపాటి నిర్లక్ష్యం కూడా ఒక్కోసారి పెద్దపెద్ద సమస్యలను సృష్టిస్తుంది.
>
> ఫ్రాంక్లిన్



> కాలానికి మంచి, చెడు అని రెండు రకాలు లేవు. అలా మనం అనుకుంటామంతే.
>
> నెపోలియన్



## ప్రజావాక్కు



### సమస్యగా మారుతున్న ఇ-వేస్ట్

ఈ డిజిటల్ యుగంలో సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ, ఎలక్ట్రానిక్ వ్యర్థాలు(ఈవేస్ట్) ఒక తీవ్రమైన సమస్యగా మారుతోంది. మొబైల్, కంప్యూటర్, టీవీ, ఫ్రిజ్ వంటి పరికరాల వినియోగం వేగంగా మారుతూఉండటం ఈసంక్షోభాన్ని మరింతపెంచుతోంది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రకారం, భారతదేశంలో 2023వ సంవత్సరంలో సుమారు 17 లక్షల టన్నుల ఈవేస్ట్ ఉత్పత్తి అయింది. అయితే, దీనిలో కేవలం 30 మాత్రమే అధికారికంగా ప్రాసెస్ చేయబడింది. మిగిలిన వ్యర్థాలు అనధికారిక రంగాల్లో సరైన భద్రతా చర్యలు లేకుండా నిర్మూలించబడుతున్నాయి. దీని వల్ల వాయు, జల, మట్టికాలుష్యం వంటి తీవ్రమైన సమస్యలు ఏర్పడుతున్నాయి. ఈవ్యర్థాలలో సీసం, పాదరసం, క్యాడ్మియం వంటి విషపదార్థాలు ఉంటాయి.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### నిప్పులేందే పొగరాదు

కాళేశ్వరం కమిషన్ విచారణకు కెసిఆర్ హాజరై వివరణ ఇచ్చుకోవలసి వచ్చింది. అంతకు కెసిఆర్ మేనల్లుడు కూడా విచారణకు హాజరైఅధికారులు అడిగిన ప్రశ్నలకు జవాబులు ఇవ్వవలసి వచ్చింది. ఈ కార్‌రేసులో కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డారంటు కెసిఆర్‌తనయుడిపై ఆరోపణలు వచ్చాయి. ఇక లిక్కర్ స్కాంలో కెసిఆర్ తనయ ఏకంగా జైలుకి వెళ్లవలసి వచ్చింది. ఇవీ కెసిఆర్ కుటుంబ చరిత్ర 9ఏళ్ల పాటుఅధికారంలో ఉండిరాష్ట్రాన్ని కెసిఆర్ కుటుంబం దోచుకుందని ప్రతిపక్షాల నాయకులు నిందిస్తున్నారు. అయితే తమపై వచ్చినవన్నీ నిందలేకాని నిజాలు కావని బిఆర్ఎస్ నాయకులు అంటున్నారు. వీరిలో ఎవరు కరెక్ట్, ఎవరు రాంగ్. ఏవి ఏమైనా పాలకులు నిజాయితీగా ఉండాలి.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### లెక్చరర్ హోదా కల్పించాలి

తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగంలో నూతన సంస్కరణలు ప్రవేశపెట్టాలని ప్రభుత్వం భావించడం చాలా సంతోషకరం. 12వ తరగతివరకు పాఠశాలవిద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించాలి అని ప్రభుత్వం భావిస్తుంది. రాష్ట్రంలో ఉన్న జూనియర్, గురుకుల కళాశాలలో పని చేస్తున్న లెక్చరర్‌లకు ప్రత్యేకహోదా కల్పించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా

### వీరు అవినీతిపరులేనా?

గత యేడాది జరిగిన అసెంబ్లీ లోక్‌సభ ఎన్నికల సమయంలో బిజెపి అగ్రనాయకులు రాష్ట్రానికి వచ్చి అవినీతికి తెలంగాణ కేరాఫ్ అడ్రస్‌లా అయిందని ఇంతటి అవినీతి ప్రభుత్వాన్ని ఎప్పుడూ ఎక్కడా తాము చూడలేదని ముఖ్యమంత్రి కెసిఆర్ అవినీతి సామ్రాట్ అని ఆయన కనుసన్నల్లోనే అవినీతి జరుగుతోందని, ఆయన భాగోతాన్ని బయటపెడతామని కెసిఆర్ జైలు పాలు చేస్తామని, కెసిఆర్‌పై ఎన్నో విమర్శలు చేస్తూ నిప్పులు చెరిగారు. అలాగే కాంగ్రెస్ మాజీ మంత్రులు, ఎంపిలు అవినీతి పరులని వారిపై కూడా తరచూ విమర్శలు చేస్తుంటారు. వీరిని అది చేస్తాం, ఇది చేస్తాం ఏదో చేస్తాం అంటూ ఒంటికాలుపై లేస్తుంటారు. అయితే కెసిఆర్‌ని గాని, కాంగ్రెస్ నాయకులను గాని బిజెపివాళ్లు ఏమీ చేయలేకపోతున్నారు. దర్యాప్తు సంస్థలతో వారు చేసిన తప్పులు బహిర్గతం చేయాలి. వారికి శిక్ష పడేలా చేయాలి.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

### ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయాలి

నేడు దేశంలోని అనేక ప్రతిష్టాత్మక యూనివర్సిటీలలో ఐఐటీయన్ ఐటీ విద్యా సంస్థలలో సగానికి పైగా ప్రొఫెసర్ ఉద్యోగాలు భర్తీకి నోచుకోకపోవడం మూలంగా ఆయా ఉన్నత విద్యా సంస్థలలో విద్యాబోధనకు తీవ్రప్రతిబంధక పరిస్థితులు తలెత్తుతున్నాయి. విద్య, మహిళలు, పిల్లలు, యువత, క్రీడలపై ఏర్పాటు చేసిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ పార్లమెంటులో ప్రవేశపెట్టినఉన్నత విద్యాశాఖ 2025-26డిమాండ్స్ ఫర్ గ్రాంట్స్ నివేదిక ఈ విషయాన్ని వెల్లడి చేసింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఖాళీలని గుర్తించి ప్రొఫెసర్ పోస్టులను బర్తీ చేయాలి.

-కామిడి సతీష్ రెడ్డి, భూపాల్ పల్లి జిల్లా

### న్యాయ విచారణ చేపట్టాలి

మెయింటనేన్స్ లేక గాలిలోనే ప్రాణాలను కలిపేస్తున్న విమాన ప్రమాదాలు, ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా పాతబడిన బస్సులలో, రైళ్లలోప్రమాదాలలో కోల్పోతున్న ప్రాణాలు. మొన్న సీగాచి లోజరిగిన రియక్టర్ పేళ్లులు. మానేజ్మెంట్ ఎలాంటి రియాక్టర్లను చిరకాలంగా వాడుతోంది, మైంటెనెన్స్‌కి పనికి వచ్చేవేనా, లేదా డిసకార్డ్ చేసి కొత్తవి పెట్టాలా. వీటి గురించి ఎవ్వరూ మాట్లాడరు. ముందు ప్రాణాలు పొట్టన పెట్టుకుంటున్నారు. న్యాయవిచారణజరపించరు. ఇదిఅసలుజరగనే జరగదు.

-గార్లపాటి సీతారామయ్య, హైదరాబాద్

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# గిట్టుబాటు కాకపోతే జరుగుబాటెట్లా?

**ఎన్నో సమస్యలతో అతలాకుతలమవుతున్న రైతాంగంపై కూలీల కొరత మోయలేని భారంగా తయారైంది. ఉపాధి హామీ పథకం ఏమేరకు, ఎంతవరకు ఉపయోగపడిందో ఏమోకానీ వ్యవ సాయరంగంపై తీవ్రప్రభావం చూపుతున్నది. వ్యవసాయరంగం మీదనేకాదు దాని అనుబంధ రంగాలైన పాడి, కోళ్ల పరిశ్రమలపై కూడా తీవ్రంగా పడింది. కేవలం కూలీల కొరతతో సాగు కావాల్సిన దేశవ్యాప్తంగా లక్షలాది ఎకరాలకు చెందిన రైతులు కాడి కింద పెట్టారు. ఎంత సాగు చేస్తే అంత నష్టం అన్నట్లు తయారైంది పరిస్థితి. వ్యవసాయానికి మంగళం పాడేందుకే రైతులు సిద్ధమైతే పరిస్థితి ఏమిటో విజ్ఞతతో ఆలోచించాలి. పొలాలు బీడుపడితే దేశం కడుపు నిండదు. పండించేవారు లేకపోతే పాలించేవారికి ముద్దపుట్టదనే విషయాన్ని విస్మరించకూడదు.**

దామెర్ల సాయిబాబ

భూమిని నమ్ముకున్నవారు ఎన్నటికీ చెడిపోరనేది పాత కాలపు నమ్మకంగా మారిపోయింది. గ్రామాల్లోఉంటూ భూమిపైనే ఆధారపడుతూ వ్యవసాయమే ఏకైక జీవనాధారంగా బతకడం ఒక శాపంగా పరిణమిస్తున్న దురదృష్టపు రోజులు దాపురించాయి. రైతు సంక్షేమమే ధ్యేయంగా వారి అభ్యున్నతికి ఏమి చేయడానికి అయినా వెనుకాడమని రాజకీయ పార్టీల నేతలు ఎంతగా చెబుతున్నా రైతులకు చేయూతనిచ్చేందుకు ఎన్ని కార్యక్రమాలు చేపడుతున్నా వ్యవసాయదారుల పరిస్థితి ఏమాత్రం మెరుగుపడడం లేదు. ఒకపక్క ప్రకృతి సహాయ నిరాకరణ, మరొకపక్క తోటి మానవుడు చేస్తున్న దోపిడీ, దగాలతో అన్నదాతలు రోజురోజుకు కృంగిపోతున్నారు. పిట్టల్లా రాలిపోతున్నారు. ఆత్మహత్యల పరంపరం కొనసాగుతూనే ఉన్నది. తెలుగు రాష్ట్రాలతోసహా దేశవ్యాప్తంగా ప్రధానంగా వ్యవసాయం గిట్టుబాటుకాక అప్పులు తీర్చే మార్గంలేక ఎందరో అన్నదాతలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. తాము చేసే కష్టానికి తగినట్టుగా పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఇప్పించమని దశాబ్దాల తరబడి పాలకులను వేడుకుంటున్నారు. ఐదేళ్లలో రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని ప్రకటించిన కేంద్ర పాలకులు ఆదాయం సంగతి దేవుడెరుగు, పెట్టుబడిని రెండు మూడు, రెట్లు పెంచారని రైతులు వాపోతున్నారు. వాస్తవంగా వ్యవసాయరంగంలో పెట్టుబడులు విపరీతంగా పెరిగాయి. ఎరువులు, క్రిమిసంహారక మందుల దగ్గర నుంచి కూలీల రేట్లతోపాటు ప్రతి దశలోనూ ఖర్చులు ఊహించని రీతిలో పెరిగిపోయాయి. గతంలో ఒక ఎకరం వరిపొలం దుక్కి దున్నేందుకు గంటకు ఆరేడు వందల రూపాయలు ట్రాక్టర్‌కు చెల్లించేవారు ఇప్పుడది పద్నాలుగు వందల నుండి పదిహేడు వందల తీసుకొంటున్నారు. కేంద్రం పెంచిన డీజల్ పెట్రోల్ ధరలు వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఈ ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి కేంద్ర పాలకులు వరితోపాటు పద్నాలుగు పంటలకు కనీస మద్దతు ధరలు గత నెలలో ప్రకటించారు. అవి ఏమాత్రం ఆశాజనకంగా లేవు. క్వింటాలుకు వరికి అరవైతొమ్మిది రూపాయలు, జొన్నలకు మూడువందల ఇరవైఎనిమిది, సజ్జలకు నూటయాభై, మొక్క జొన్నలకు నూటయాభై, కందిపప్పుకు నాలుగు వందల యాభై, మినుములకు నాలుగువందలు, పెసర్లకు ఎనభైఆరు రూపాయలు, పొద్దుతిరుగుడుకు నాలుగువందల నలభైఒక్కటి పెంచారు. గతయేడాదితో పోలిస్తే ఇదితక్కువే. వాస్తవంగా ఒక వరి పంటనే తీసుకున్నా క్వింటాలు వరి ఉత్పత్తికి జాతీయ సగటు ఉత్పత్తి వ్యయం మూడువేల నూటముప్పైఐదు రూపాయలుగా రైతు సంఘాలు అంచనా వేస్తున్నాయి. కానీ కేంద్రం తాజాగా వరికి ప్రకటించిన కనీస మద్దతు ధర రెండువేల మూడువందల అరవైతొమ్మిది రూపాయలు మాత్రమే. అలాగే పత్తికి క్వింటాలుకు పదహారువేల రూపాయలు ప్రకటించాలని తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదిస్తే కేంద్రం ఏడువేల ఏడువందల పదిరూపాయలకు మాత్రమే పరిమితమైంది. దాదాపు అన్ని పంటలకు ఇదే పరిస్థితని చెప్పొచ్చు. తెలంగాణ ప్రభుత్వం వరికి క్వింటాల్‌కు ఐదువందల రూపాయలు ప్రకటించడం తెలంగాణలోని రైతులకు కొంతలో కొంత ఊరట కల్గించింది. మొత్తం మీద వ్యవసాయంలో లాభాల మాట అటుంచి పెట్టుబడులు వెళ్లని పరిస్థితులు దాపురించాయి. రాబోయే సీజన్‌లో విత్తనాల కొరత ఉండదు, సకాలంలో రుణాలను పంపిణీ చేస్తాం, ఎరువుల సమస్య రానేరాదు, అవసరానికి

## ఒక్క మాట

మించి అన్ని గోదాముల్లో నిల్వ ఉంచుతాం, ఏ రైతు విత్తనాలు, ఎరువులకు ఇబ్బంది పడకుండా చూస్తాం, నకిలీ, నాసిరకంపై ఉక్కుపాదం మోపి రైతులు మోసపోకుండా పకడ్బందీగా చర్యలు తీసుకుంటామని ఖరీఫ్ ముందు పాలకులు పెద్దపెద్ద మాటలు చెప్పడం ఆనవాయితీ అయిపోయింది. ఆ తర్వాత పరిస్థితి యథాతథమే. ఇదేదో ఈ ప్రభుత్వాలు వచ్చిన తర్వాత మొదలైందని చెప్పడం లేదు. ఏనాటినుంచో జరుగుతున్నది. అందుకే వ్యవసాయం రోజురోజుకు సంక్షోభంలో కూరుకుపోతున్నది. అధికారంలో ఉన్నవారు మాత్రం పైకి ఏమనలేకపోయినా ఇందుకు తాము బాధ్యులం కాదన్నట్లుగా వ్యవహరించడం ఆనవాయితీగా మారిపోయింది. ప్రతిపక్షంలో ఉన్నవారు ఈ ప్రభుత్వం చేస్తున్న హత్యలేనంటూ విమర్శలు కురిపించడం, పరామర్శించడం పరిపాటైపోయింది. వాస్తవంగా రైతుల సమస్యలు కొత్తగా పుట్టుకొచ్చినవి కాదు. నాయకులకు తెలియనివి కూడా కావు. అసలు వ్యవసాయ ప్రణాళిక ప్రారంభం నుండే లోపాలతో మొదలవుతున్నది. వ్యవసాయ, బ్యాంకు తదితర సంబంధితశాఖల ఉన్నతాధికారులు ఖరీఫ్ ప్రారంభానికి ముందే ఒక ప్రణాళికను తయారు చేసి సుదీర్ఘంగా చర్చించి ముసాయిదాను తయారు చేస్తారు. ఎరువులు ఎంత కావాలి? బ్యాంకుల నుంచి రుణాలు ఎంత ఇవ్వాలి? తదితర అంశాలన్నీ చర్చించి, పొందుపరిచి పక్కాప్రణాళిక తయారు చేసి ఆమోద ముద్ర వేస్తారు. అయితే ఈ ప్రణాళికను ఎవరికోసం ఉద్దేశించబడిందో, ఎవరు ఆచరించాలో ఆ రైతులకే తెలియదు. ఆ రైతు ప్రతినిధులకు అందులో ప్రవేశం ఉండదు. వారిని సంప్రదించే పద్ధతి కూడా లేదు. అధికారులు రాత్రింబవళ్లు కష్టపడి తయారు చేసిన ప్రణాళిక వాస్తవంగా సాగుకుచాలా సందర్భాల్లో పొంతన ఉండడం లేదు. వర్షాలు, నీటి ఆధారాన్ని బట్టి ఏయేరకం పంటలు ఎప్పుడు వేయాలి? ఏ విత్తనం వాడాలి. తదితర అంశాలు రైతులే ఆయా ప్రాంతాల పరిస్థితులను బట్టి నిర్ణయించుకుంటున్నారు. అందరూ ఊహించినట్టుగా రోహిణికార్తెలో వర్షాలు ఆరంభమై మృగశిర ఆరుద్ర కార్తెల వరకు చెరువులు, కుంటల్లోకి నీరు వస్తే వేసే వంగడాలు వేరు. ఆ వర్షాలు ఆలస్యమై నీరు సమృద్ధిగా లేకపోతే విత్తేవిత్తనాలు, పంటలు వేరు. ఇలా వర్షాల పరిస్థితులను బట్టి సాగు చేసుకుంటారు. ఇవన్నీ అధికారులకు తెలియంది కాదు. జీతభత్యాలు తీసుకుంటున్నారు కనుక వారిపాటికి వారు ఏవో తయారు చేసి ప్రభుత్వానికి సమర్పిస్తుంటారు. అందుకే క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఈ ప్రణాళికలకు కొన్ని సందర్భాల్లో సంబంధం లేకుండాపోతుంది. పత్తిపెట్టవద్దు, ప్రాణం మీదకు తెచ్చుకోవద్దని ఎన్ని విధాలుగా చెప్తున్నా కూడా చావో బతుకో పత్తిలోనే తేల్చుకోవాలనే ధ్యేయంతో పత్తిసాగువైపే మొగ్గుచూపుతున్నారు. ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతుల్లో పత్తి, మిర్చి తదితర వాణిజ్యపంటల రైతులే ఎక్కువ శాతం మంది ఉన్నారనే విషయం రికార్డులే వెల్లడిస్తున్నాయి. ఇక నకిలీ, నాసిరకం విత్తనాలు రైతుల ప్రాణాలు తీస్తున్నాయి. శ్రమంతా చేసి తలతాకట్టుపెట్టి, పెట్టుబడి అంతా పెట్టిన తర్వాత ఆ విత్తనం నకిలీదో, నాసిరకమై పంట దెబ్బతింటే ఆ రైతు ఒక్కసారిగా కుప్పకూలిపోతున్నాడు. అంతెందుకు గత ఐదేళ్లలో ఏయే విత్తనాల కంపెనీలు ఎన్నివేల క్వింటాళ్లు సరఫరా చేశాయో, వారికున్న మౌలిక వసతులు ఏమిటి? వారుఎక్కడి నుండి విత్తనాలు సేకరించారు? తదితర అంశాలుపరిశీలిస్తే, పరిశోధిస్తే విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తాయి. ప్రతిసారి ఈ సీజన్‌లో నకిలీ, నాసిరకం విత్తనాలు విస్తృతంగా సరఫరా కావడం అధికారులకు పట్టుబడడం, కేసులు పెట్టడం జరుగుతున్నది. రైతులను మోసం చేసిన వ్యాపార సంస్థలపై చర్యలు తీసుకునేందుకు చట్టాలున్నా అవి దళారులకు ఉపయోగపడే విధంగా ఉన్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వాటిని సవరించి రైతులను దగా చేసిన వ్యాపారులను ఉక్కుపాదంతో అణచివేసే విధంగా చట్టాన్ని సవరిస్తామని గత రెండు, మూడు దశాబ్దాలుగా పాలకులు చెబుతున్నా ఇంతవరకు ఆచరణకు నోచుకోలేదు. ఇలాంటి ఎన్నో సమస్యలతో అతలాకుతలమవుతున్న రైతాంగంపై కూలీల కొరత మోయలేని భారంగా తయారైంది. ఉపాధి హామీపథకం ఏమేరకు, ఎంతవరకు ఉపయోగపడిందో ఏమోకానీ వ్యవ సాయరంగంపై తీవ్రప్రభావం చూపుతున్నది. వ్యవసాయరం గం మీదనేకాదు దాని అనుబంధ రంగాలైన పాడి, కోళ్ల పరి శ్రమలపై కూడా తీవ్రంగా పడింది. కేవలం కూలీల కొరతతో సాగు కావాల్సిన దేశవ్యాప్తంగా లక్షలాది ఎకరాలకు చెందిన రైతులు కాడి కింద పెట్టారు. ఎంత సాగు చేస్తే అంత నష్టం అన్నట్లు తయారైంది పరిస్థితి. వ్యవసాయానికి మంగళం పాడేందుకే రైతులు సిద్ధమైతే పరిస్థితి ఏమిటో విజ్ఞతతో ఆలోచించాలి. పొలాలు బీడుపడితే దేశం కడుపు నిండదు. పండించేవారు లేకపోతే పాలించేవారికి ముద్దపుట్టదనే విషయాన్ని విస్మరించకూడదు. ●

# ప్రాణాంతక వ్యాధులకు అపరిశుభ్రతే కారణం!

బుగ్గన మధుసూదనరెడ్డి

వర్షాకాలం రానే వచ్చింది, ఇక మనమంతా వ్యక్తిగత పరిశుభ్రత పాటించడంతో పాటు మన ఇంటిని, మన ఇంటి పరిసరాలను సైతం అత్యంత శుభ్రంగా పెట్టుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా వుంది. ఎందుకంటే మనం ఈ వర్షాకాలంలో ఏమాత్రం అపరిశుభ్రతకు తావు ఇచ్చినా ఇంటి ఆవరణలోని గుంతలలోను, మనం తీసి పారేసిన వస్తువుల లోను మురికినీరు నిల్వ ఉండేందుకు ఏమాత్రం అవకాశం ఇచ్చినా అవి దోమలకు ఆనవాలుగా మారడంతో పాటు అవి మన ఇంటిలో తిష్టవేసి తద్వారా డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, డయేరియా వంటి వ్యాధులు మనపై దాడి చేసి మన రోగ నిరోధక వ్యవస్థను అత్యంత దారుణంగా చేసేందుకు ఎక్కువగా అవకాశం ఉంటుంది. ముఖ్యంగా దోమకాటు వల్ల ప్రబలే డెంగ్యూ వ్యాధి అత్యంత ప్రమాదకరమైనది. ఇది మనకు పొరపాటున సోకితే మాత్రం మనకు తీవ్ర తల నొప్పులు, కండరాల, కీళ్ల నొప్పులు రావడంతో పాటు, విరోచనాలు, వాంతులు, చర్మంపై దురదలు వంటివి ఏర్పడి ఒక్కొక్కసారి ఆ వ్యాధికి సకాలంలో చికిత్స తీసుకోకపోతే అది మనకు ప్రాణాంతకరంగా సైతం మారే ప్రమాదం పొంచి వుంది. ముఖ్యంగా ఈ సీజనల్ వ్యాధులు మన ఇంటిలోని చిన్నారులపై ఎక్కువగా ప్రభావం చూపి వారి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతూ ఉంటాయి. అదేవిధంగా మన ఆరోగ్యాన్ని అస్తవ్యస్తం, అధోగతిపాలు చేసే ఈ సీజనల్ వ్యాధులు మన దరి



చేరకుండా ఉండాలంటే ఎప్పటికప్పుడు మన చేతులను శుభ్రం చేసుకుంటూ, మన ఇంటిలోకి దోమలు ప్రవేశించడానికి వీలులేకుండా దొంతెరలు, జెట్ వంటివి వాడుకుంటూ తగు జాగ్రత్తలు పాటిస్తే అది మనకు, మన కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిరక్షణకు ఎంతగానో తోడ్పడుతుంది. అలాకాకుండా మనం తగు జాగ్రత్తలు తీసుకోకుండా ఎలా పడితే అలా వ్యవహరించి మన ఆరోగ్యం విషయంలో అత్యంత నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తే మాత్రం అది మొదటికే మోసం వచ్చి డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యా, డయేరియా వంటి వ్యాధులకు చేజేతులారా మనమే రహదారి చూపి అనవసరంగా ఆయా జబ్బులను కొని తెచ్చుకొని హాస్పిటల్స్ చుట్టూ తిరుగుతూ జేబులకు చిల్లులు పెట్టుకోవాల్సిన దుస్థితి దాపురించడం తథ్యం. ఏదిఏమైనా ఆరోగ్యమే మహాభాగ్యం అని మన పెద్దల నానుడిని ఎల్లవేళలా గుర్తుచేసుకుంటూ ఆరోగ్యాన్ని మరో పదికాలాల పాటు కాపాడుకోవాలంటే మాత్రం ఈ వర్షాకాలంలో ప్రబలే సీజనల్ వ్యాధులు మన దరి చేరకుండా అత్యంత అప్రమత్తంగా మసలుకోవడం ఇంటికి, వంటికి మంచిది. ఏమైనా ఈ వర్షాకాలంలో ఆరోగ్యం పట్ల ఏమాత్రం అశ్రద్ధ, నిర్లక్ష్యం కనబరచినా సీజనల్ వ్యాధులు చుట్టుముట్టి మనల్ని ఆసుపత్రుల పాలుచేయడంతో పాటు వేలాది రూపాయలు హారతి కర్పూరంలా ఖర్చు అయిపోయి ఆర్థికంగా సైతం చితికిపోయే ప్రమాదం పొంచి వుంది. కాబట్టి పరిశుభ్రత అనే ఆయుధానికి పెద్దపీటవేసి మనతోపాటు మన కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిరక్షణకు పాటుపడదాం! ●

# భారత్‌లో తగ్గిన బాలికల జననాల రేటు



మేకిరి దామోదర్

మన దేశం జనాభా పరంగా ఈ ఏడాది ప్రపంచంలోనే నెంబర్ వన్ (మొదటి) స్థానంలో కొనసాగుతోందని ఐక్యరాజ్య సమితి తెలిపింది. ఈ ఏడాది చివరి కల్లా జనాభా 146 కోట్ల చేరుకుంటుందని అంచనా వేసింది. అయితే జననాల రేటు నిర్దేశిత స్థాయి కంటే దిగువకు పడిపోయిందని వెల్లడించింది. గత నలభై ఏళ్ల తర్వాత తగ్గుముఖం పట్టినట్టు నివేదిక తెలుపుతుంది. భారత్‌లో జననాల రేటు1.9 శాతంగా ఉంది. ఏ దేశంలోనైనా సగటు రీప్లేస్మెంట్ రేటు కనీసం 2.1 శాతంగా ఉండాలి. కానీ భారత్‌లో సంతాన ఉత్పత్తి రేటు పడిపోయింది. జననాల రేటు తగ్గిపోయినప్పటికీ, భారతదేశ జనాభా సంఖ్య నిలకడగా కొనసాగుతుంది. ఇలా ఇంకొన్నాళ్లు కొనసాగి ఆ తర్వాత నుంచి జనాభా తగ్గుదల మొదలయ్యే అవకాశం ఉందని విశ్లేషించింది. మన దేశ జనాభాలో వయసుల వారిగా 68 శాతం జనాభా 15 నుంచి 64 ఏళ్లలోపు వయో వర్గానికి చెందినవారు. ఇది వర్కింగ్ ఏజ్ గ్రూప్, అత్యధిక జనాభా వర్కింగ్ ఏజ్ గ్రూపులో ఉండటం అనేది భారత్‌కు కలిసి వచ్చే అంశం. ఈ వయసులోని వారికి తగినన్ని ఉపాధి అవకాశాలు, ప్రభుత్వ విధానపరమైన మద్దతు లభిస్తే భారత్ ఆర్థికంగా మంచి పురోగతి సాధిస్తుంది. అలాగే 10 నుంచి 24 ఏళ్లలోపు వారు 26శాతం. 0 నుంచి 14 ఏళ్లలోపు వారు 24శాతం. 10 నుంచి 19 ఏళ్లలోపు వారు 17 శాతం మంది ఉన్నారు. అదేవిధంగా 65 ఏళ్లకు పైబడిన వారు భారత దేశంలో కేవలం 7శాతం మంది ఉన్నారు. ప్రజల ఆయుర్దాయాలు పెరుగుతున్నందున రాబోయే కొన్ని రోజుల్లో 65 ఏళ్ల పైబడిన వయోవర్గంలోని వృద్ధుల సంఖ్య మరింత పెరగవచ్చు. 2025 నాటికి భారతదేశంలోని పురుషుల సగటు ఆయుర్దాయం 71 ఏండ్లు కాగా, మహిళల సగటు ఆయుర్దాయం 74 ఏళ్లుగా ఉంది. మనదేశ మహిళల వల్లే ఈ మార్పు 1971 దశకం నాటికి మనదేశ మహిళల సగటు సంతానోత్పత్తి రేటు ఐదుగురు పిల్లల్ని కనడం. కానీ ఇప్పుడు పరిస్థితి మారిపోయింది. మహిళలు సగటున ఇద్దరు పిల్లలకే జన్మనిస్తున్నారు. ప్రెగ్నెన్సీ సమయంలో సంభవించే మరణాలు తగ్గిపోయాయి. ఈ విషయంలో వివిధ రాష్ట్రాలలో కులాలు, ఆదాయ వర్గాలు తేడాలు ఉన్నాయి. సంతానం ఎంతమంది ఉండాలనే దానిపై స్వేచ్ఛగా నిర్ణయం తీసుకునే హక్కు ప్రతి ఒక్కరికి ఉంది. అలాగే తెలంగాణ రాష్ట్రంలో బాలురుతో పోలిస్తే బాలికల జననాలు గణనీయంగా తగ్గుతున్నాయి. 2022లో ప్రతి 1000 మంది బాలురకు 907 మంది అమ్మాయిలు మాత్రమే జన్మించారు. ఈ మేరకు బాలురు, బాలికల జననాల నిష్పత్తి జాబితాలో తెలంగాణ దేశంలో దిగువ నుంచి మూడో స్థానంలో ఉంది. తెలంగాణ



తరువాత బీహార్ (891), మహారాష్ట్ర (906)లు మాత్రమే ఉన్నారు. ఏపీలో ఇది (938)గా నమోదయింది. ఈమేరకు దేశవ్యాప్తంగా 2022లో జనన మరణాల నివేదికను కేంద్ర జనాభా లెక్క విభాగం విడుదల చేసింది. అందులోని ప్రధాన అంశాలు 2022లో రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో బాలురు కంటే బాలికల జననాలు ఎక్కువగా ఉన్నవి. ముచ్చటగా మూడు మాత్రమే. ఆ మేరకు ప్రతి వెయ్యి మంది బాలురకు అత్యధికంగా నాగాలాండ్లో 1,068మంది. అరుణాచల్ ప్రదేశ్‌లో 1,036, లద్దాఖ్‌లో1,027 మంది బాలికలు జన్మించారు. కానీ తాజాగా 2023-24లోకి వచ్చేసరికి దేశంలో విద్యావంతులు పెరుగుతున్న లైంగిక వివక్ష, కరడుగట్టిన పితృస్వామ్య భావజాలం సమాజాన్ని వదిలిపోవడం లేదు. దాంతో అబ్బాయిల కంటే అమ్మాయిలు తక్కువ సంఖ్యలో ఉంటున్నారు. 2023-24 జాతీయ సగటు 1000 బాలురుకు/బాలికలు (930)తో పోలిస్తే చాలా రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఆడ శిశువుల జననాలు తక్కువే. అవి ఏవంటే (వెయ్యి మంది అబ్బాయిలకు అమ్మాయిల సంఖ్య) లక్షదీవులు 831, అండమాన్ నికోబార్ 832, బీహార్ 882, మహారాష్ట్ర 915, చండీగఢ్ 916, తెలంగాణ 917, హర్యానా 917, ఢిల్లీ 918, నాగాలాండ్ 919, పంజాబ్ 928, దాద్రా, నగర్ హవేలీ, ధమణ్, దీవ్ 924, గుజరాత్ 925, మధ్యప్రదేశ్ 929, మణిపూర్ 929, వెయ్యి మంది అబ్బాయిలకు గాను పైవిధంగా కేంద్ర పాలిత ప్రాంతాలు, వివిధ రాష్ట్రాల్లో అమ్మాయిల వ్యత్యాసం కొనసాగుతుండడం భారత సమాజానికి శ్రేయస్కరం కానే కాదు. (లోకసభలో కేంద్రం వెల్లడించిన వివరాలు) 2022లో తెలంగాణలో వెయ్యి మంది బాలురకు 907 మంది బాలికలతో తక్కువ నిష్పత్తి నమోదయింది. దేశంలో బాలురు 52.4 శాతం ఉంటే, బాలికలు 47.6 శాతంగా ఉంది. ఇలా బాలికల జననాల రేటు తగ్గిపోవడం ప్రమాదకర సంకేతమే. మహిళలను గౌరవించాలి, అన్ని చోట్ల వారికి సమాన అవకాశాలు కల్పించాలన్న ఉపన్యాసాలు మన దేశంలో వినసొంపుగా వినిపిస్తుంటాయి. సమస్త రంగాల్లో స్త్రీల భాగస్వామ్యం పెరగాలని అప్పుడే అభివృద్ధి పథంలో మనం దూసుకుపోతామని ప్రభుత్వాలు నిత్యం ప్రచారం చేస్తుంటాయి. కానీ ముఖ్యంగా సమాజంలో గుణాత్మక మార్పులకు సాహకారం చేసి రాజకీయ రంగంలో స్త్రీల వాటా వారి జనాభాకు తగినట్టుగా ఉందా! ప్రపంచ ఆర్థిక వేదిక తాజాగా విడుదల చేసిన లింగ సమానత్వ సూచి నేటికీ లేదని చెప్తుంది. అమలుకు నోచుకోని మహిళా రాజకీయ రిజర్వేషన్లు చూస్తున్నాం. ఆర్థిక కార్యకలాపాల్లో స్త్రీ, పురుషుల భాగస్వామ్యం, అందుకు లభిస్తున్న అవకాశాలు, విద్య, ఆరోగ్యం, జీవనస్థితిగతులు, రాజకీయ సాధికారత ప్రాతిపదికలుగా 148 దేశాల కేటాయించిన ర్యాంకుల్లో ఇండియా 131 స్థానంలో చతికిలబడింది. ఆధునిక సాంకేతిక యుగంలో కూడా ఇంకా వెర్రితలలు వేస్తున్న లింగ వివక్ష, పురుష ఆధిపత్య చట్రంలోంచి బయట పడలేకపోతున్న సమాజంలో బాలికల నిస్సహాయతకు అర్థం పడుతుంది. సమాజం, ప్రభుత్వాలు బాలికల జననాల రేటు తగ్గి పోతూ స్త్రీ పురుష నిష్పత్తిలో ఆగాధం పెరిగిపోతే సృష్టికి ప్రమాదం. సమానత్వం సుదూర స్వప్నం కారాదు?. దీన్ని నివారించేందుకు అవగాహన, చైతన్యం పెంచు కోవాల్సిన ఉమ్మడి బాధ్యత చాలా ఉంది. ●

# చర్చలూ ఆగలేదు..యుద్ధమూ ఆపలేదు

## ట్రంప్-పుతిన్ మధ్య మరో దఫా చర్చలు

## కాల్పుల విరమణకు సుముఖంగాలేని పుతిన్



**వాషింగ్టన్, జూలై 4:** అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ అధికారం చేపట్టిన నాటి నుంచి రష్యాతో యుద్ధ విరమణ చేయించడానికి నానా తంటాలు పడుతున్నారు. ఈ క్రమంలో పుతిన్‌ను ఆకాశానికి ఎత్తేస్తున్నారు. కానీ, గతంలో గూఢచర్య సంస్థలో పనిచేసిన నేపథ్యం ఉన్న రష్యా అధినేత వద్ద ట్రంప్ ఎత్తులు పారడం లేదు. అమెరికా అధ్యక్షుడికి గౌరవం ఇస్తూనే ఉక్రెయిన్ విషయంలో పట్టువిడవడం లేదు. తాజాగా అలాంటి ఘటనే చోటుచేసుకుంది. రష్యా అధినేత పుతిన్ గురువారం ఏజెన్సీ ఫర్ స్ట్రాటజిక్ ఇనీషియేటివ్స్ అనే సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. అదే సమయంలో అమెరికా అధ్యక్షుడితో ఫోన్‌కాల్ మాట్లాడాలని షెడ్యూల్ ఫిక్స్ అయింది. ఈ క్రమంలో ఆయన సదస్సు మధ్యలోనే తాను అమెరికా అధ్యక్షుడితో మాట్లాడాల్సి ఉందంటూ అర్థంతరంగా వేదికపై నుంచి లేచివెళ్లిపోయారు. 'దయచేసి మీరు కోప్పడొద్దు. మనం చాలా అంశాలపై మాట్లాడుకోవాలని నాకు తెలుసు. కానీ, ఆయన్ను వెయిట్ చేయించడం ఇబ్బందికరం. ఆయన బాధపడొచ్చు కూడా' అంటూ బహిరంగ వేదికపై మైకులో పుతిన్ చెప్పారు. ఇప్పుడు ఆ వీడియో ఆన్‌లైన్‌లో వైరల్‌గా మారింది. ట్రంప్ అంటే విపరీతమైన గౌరవం ఉన్నట్లు ఈ సంఘటన కనిపిస్తుండగా వాస్తవానికి చర్చల్లో మాత్రం పుతిన్ ఒక్క అంగుళం కూడా వెనక్కి తగ్గలేదు. అమెరికా కాలమానం ప్రకారం గురువారం ఉదయం 10గంటలకు ఉక్రెయిన్ యుద్ధం తదితర అంశాలపై పుతిన్-ట్రంప్ సుమారు గంటసేపు చర్చలు జరిపారు. ఇంత చేసినా వారు ఏ నిర్ణయానికి రాలేదు. ఈ విషయాన్ని స్వయంగా ట్రంప్ ఆతర్వాత అంగీకరించారు. ఈ విషయమై జర్నలిస్టులతో ఆయన చెబుతూనే 'మేము ఈరోజు ఎటువంటి పురోగతి సాధించలేదు. ఫోన్‌కాల్‌లో సుదీర్ఘంగా మాట్లాడుకొన్నాం. ఇరాన్ విషయం సహా పలు అంశాలపై మాట్లాడుకొన్నాం. మీకు తెలుసు కదా ఉక్రెయిన్ అంశం చర్చకు వచ్చింది. ఆ విషయంలో నేను ఏమాత్రం సంతృప్తిగా లేను. ఏమాత్రం పురోగతి సాధించలేదు' అని ట్రంప్ నిరాశ వ్యక్తం చేశారు.

**రష్యా వెనక్కి తగ్గదు: క్రెమ్లిన్**

ఇక పుతిన్ సహాయకుడు యూరీ ఉష్కోవ్ మాట్లాడుతూ ఇరువురు నాయకులు సూటిగా చర్చించుకొన్నారు. తక్షణమే కాల్పుల విరమణ చేపట్టాలని ట్రంప్ సూచించినా పుతిన్ తిరస్కరించారు. ఈ యుద్ధానికి కారణమైన మూల సమస్యల విషయం రష్యా లక్ష్యాలను సాధించడానికి కట్టుబడి ఉన్నట్లు తేల్చిచెప్పారు. అదే సమయంలో దౌత్య మార్గంలో అంతిమంగా పరిష్కరించుకొనేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. యుద్ధవిరమణ కోసం ట్రంప్-పుతిన్ చర్చించుకోవడం ఇది ఆరోసారి.

**సమావేశం ముగిసింది.. దాడి మొదలైంది..**


ట్రంప్ బాధ పడతారు అంటూ పుతిన్ హడావుడిగా వెళ్లినా ఉక్రెయిన్‌పై కఠినవైఖరిలో ఏమాత్రం సడలింపు లేదు. అమెరికా అధ్యక్షుడితో సమావేశం ముగిసిన కొద్దిసేపటికే ఉక్రెయిన్ రాజధాని కీవ్‌సహా 13 ప్రదేశాలను లక్ష్యంగా చేసుకొని మాస్కో భారీగా క్షిపణులు, డ్రోన్లతో దాడి చేసింది. దీనిలో 14 మంది తీవ్రంగా గాయపడ్డారు. కింజాల్ హైపర్‌సోనిక్ క్షిపణులను రష్యా వాడినట్లు ఉక్రెయిన్ వాయుసేన పేర్కొంది. వీటితోపాటు బాలిస్టిక్ క్షిపణులు కూడా ప్రయోగించినట్లు వెల్లడించింది. మొత్తం రెండు విడతల్లో ఈ దాడి జరిగింది.



## నౌకాదళ ఏవియేషన్ పైలట్‌గా

# తొలి మహిళ ఆస్తాపూనియా

**న్యూఢిల్లీ, జూలై 4:** భారత నావికాదళంలోనికి మొట్టమొదటిసారిగా ఫైటర్ బృందంలోనికి శిక్షణ పొందిన సబ్ లెఫ్టినెంట్ ఆస్తా పూనియా నియమితులయ్యారు. భారత యుద్ధనౌకల ఏవియేషన్ విభాగంలోనికి మొట్టమొదటి మహిళా పైలట్‌గా ఆమెను నియమిస్తున్నట్లు నౌకాదళ చీఫ్‌ప్రకటించారు. అంతేకాకుండా పూనియాతో పాటే లెఫ్టినెట్ అతుల్‌కుమార్‌దుల్ ప్రతిష్టాత్మకమైన వింగ్స్ ఆఫ్ గోల్డ్ ధృవపత్రాన్ని అందుకున్నారు. నావికాదళ సిబ్బంది అసిస్టెంట్ చీఫ్‌నుంచి ఆమె ఈ పురస్కారం అందుకున్నారు. ఆస్తాపూనియా నియామకంతో భారత నౌకాదళం యుద్ధనౌకలపైకి కూడా మహిళా పైలట్లు తొలిసారిగా నియమితులయినట్లు అసిస్టెంట్ చీఫ్ జనక్ బేవ్లీ ప్రశంసించారు. పూనియా ఇటీవలే సెకండ్ బేసిక్ హాక్ కన్వర్షన్ కోర్టును విశాఖపట్టణంలోని ఐఎన్ఎస్ డేగాలో పూర్తిచేసారు. ఇప్పటికే మహిళలు నావికాదళం ఎయిర్‌ఫోర్స్ ఆపరేషన్లలోను, ఎంఆర్ ఎయిర్‌క్రాఫ్ట్‌లు, హెలికాప్టర్లు వంటివాటిలో మహిళలను నియమించారు. ఆస్తాపూనియా ఫైటర్ పైలట్ బృందంలోకి రావడంతో నావికాదళ ఏవియేషన్ విభాగంలో నారిశక్తిని ప్రతిబింబిస్తోందని అంతేకాకుండా ఎలాంటి వివక్ష లేకుండా సమానత్వం, సంస్కృతి సాంప్రదాయాలు, మహిళలకు లభించే అవకాశాలను ప్రోత్సహిస్తున్నట్లు భారత నౌకాదళం ఒక ప్రకటన విడుదలచేసింది. 2016లోనే భారతీయ వైమానికశాఖ ముగ్గురు మహిళా అధికారులను నియమించింది. అవని చతుర్వేది, భావనా కాంత్, మోహనాసింగ్‌లు యుద్ధవిమానాల పైలట్లుగా నియమించింది. ఆ తర్వాత ఇపుడు నౌకాదళం ఎయిర్‌ఫోర్స్ ఆపరేషన్లలో కూడా నియమించిన తర్వాత యుద్ధనౌకల్లోకి ఫైటర్ పైలట్లుగా మహిళలు రావడం ఇదే తొలిసారి అని నౌకాదళ విభాగం ప్రకటించింది.



## దలైలామా ఎంపిక విషయంలోకి రాకండి

### భారత్‌కు చైనా హెచ్చరిక

**బీజింగ్, జూలై 4:** టిబెట్ ఆధ్యాత్మిక గురువు దలైలామా వారసుడి ఎంపికపై నిర్ణయం తీసుకునే హక్కు ఆయనకే ఉందని భారత్ ఇటీవల స్పష్టం చేసిన విషయం తెలిసిందే. తాజాగా దీనిపై స్పందించిన చైనా టిబెట్ విషయల్లో భారత్ జోక్యం చేసుకోవడంతగదని, ఇరు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతినకుండా చూసుకోవాలని పరోక్ష హెచ్చరికలు చేసింది. అంతకుముందు ఇదే అంశంపై కేంద్రమంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ దలైలామా వారసుడిని నిర్ణయించే అధికారం, అందులో జోక్యం చేసుకొనే హక్కు ఎవరికీ లేదని లేదన్నారు. ఆ నిర్ణయం పూర్తిగా ఆయన చేతుల్లోనో లేదా ఆ సంస్థ పరిధిలోనో ఉందన్నారు. దీనిపై తాజాగా చైనా విదేశాంగ శాఖ స్పందిస్తూ అంతర్గత విషయాల్లో జోక్యం చేసుకోవడానికి టిబెట్ అంశాన్ని వాడుకోవడం భారత్ ఆపివేయాలని ఆశిస్తున్నామని పేర్కొంది. దలైలామా వారసుడిని ఆమోదించే హక్కు తమకు వారసత్వంగా కొనసాగుతోందని తెలిపింది. మరోవైపు తన వారసత్వంపై లామా టెంజిన్ గ్యాట్సో (14వ దలైలామా) ఇటీవల స్పందిస్తూ తన మరణాంతరం ఇది కొనసాగుతుందని ప్రకటించారు. భవిష్యత్తు గురువును (పునర్జన్మ పొందిన బాలుడిని) గాడెన్ ఫోడ్రాంగ్ ట్రస్టు మాత్రమే గుర్తిస్తుందని, మరెవరికీ ఈ విషయంలో జోక్యం చేసుకునే అధికారం లేదని పరోక్షంగా చైనాకు తేల్చి చెప్పారు. అయినా చైనా మాత్రం తన మొండి వాదనను కొనసాగిస్తూనే ఉంది.

# దేవభూమిలో ప్రకృతి విలయం

## 69 మంది మృతి, రూ.400 కోట్ల నష్టం



**సిమ్లా, జూలై 4:** దేవభూమిగా పేరొందిన హిమాచల్‌ప్రదేశ్‌ను భారీ వర్షాలు, ఆకస్మిక వరదలు అతలాకుతలం చేస్తున్నాయి గత రెండు వారాలుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న కుండపోత వానలకు రాష్ట్రం చిగురుటాకులా వణికిపోతోంది. ఈ ప్రకృతి విపత్తు కారణంగా జూన్ 20 నుంచి జూలై 3 మధ్యకాలంలో సుమారు 69 మంది ప్రాణాలు కోల్పోయారు. రాష్ట్రవ్యాప్తంగా రూ. 400 కోట్లకు పైగా ఆస్తి నష్టం వాటిల్లినట్లు ప్రాథమికంగా అంచనా వేశారు. వరదల తీవ్రతకు మండీ జిల్లా అత్యధికంగా ప్రభావితమైంది. ఇక్కడ ఆకస్మిక వరదలకు అనేక ఇళ్లు పేకమేడల్లా కూలిపోగా, వందలాది వాహనాలు నీటి ప్రవాహంలో కొట్టుకుపోయాయి. "క్లౌడ్ బరస్ట్ (కుండపోత) తర్వాత సర్వం కోల్పోయామని ఓ స్థానికుడు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఆర్మీ, స్థానిక పోలీసులు, విపత్తు ప్రతిస్పందన దళాలు సహాయక చర్యల్లో నిమగ్నమయ్యాయి. రాష్ట్ర విపత్తుల నిర్వహణ అథారిటీ ప్రత్యేక కార్యదర్శి డీసీ రాణా మాట్లాడుతూ, "ప్రస్తుతం మా ప్రధాన దృష్టి సహాయక చర్యలు, పునరుద్ధరణ పనులపైనే ఉంది. నష్టం అంచనాకు మరింత సమయం పడుతుందని తెలిపారు. మండీ జిల్లాలో కూలిపోయిన మౌలిక సదుపాయాల పునరుద్ధరణకు సీనియర్ ఇంజనీర్లు, అధికారులను పంపినట్లు ఆయన వివరించారు. ఈ విపత్తుల వెనుక వాతావరణ మార్పుల ప్రభావం ఉందని అధికారులు పేర్కొంటున్నారు. గ్లోబల్ వార్మింగ్, వాతావరణ మార్పుల పర్యవసానమే ఈ ఘటనలు. దీని ప్రభావం హిమాచల్‌పైనా పడిందని రాణా అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.400 కోట్లకు పైగా ఆస్తి నష్టం వాటిల్లినట్టు హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ ప్రాథమికంగా అంచనా వేసింది. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తునాగ్ సబ్‌డివిజన్‌లో రోడ్లు కొట్టుకుపోయి రాకపోకలు పూర్తిగా నిలిచిపో యాయి. విద్యుత్, తాగునీటి సరఫరా వ్యవస్థలు దెబ్బతిన్నాయి. ఒక్క మండి జిల్లాలోనే సుమారు 40 మంది గల్లంతైనట్లు సమాచారం. అక్కడి ఒక గ్రామం పూర్తిగా నాశనమైందని అధికారులు తెలిపారు. బాధితుల కోసం సహాయక శిబిరాలను ఏర్పాటు చేసి, భారత వైమానిక దళం హెలికాప్టర్ల ద్వారా ఆహార ప్యాకెట్లను జారవిడుస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 250కి పైగా రోడ్లు మూసుకుపోగా, 500కు పైగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, సుమారు 700 తాగునీటి పథకాలు దెబ్బతిన్నాయి. మరోవైపు, సిమ్లాలోనూ వర్షాల కారణంగా తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి. భారీగా వర్షం కురుస్తోంది. మా తరగతి గదుల్లోకి నీళ్లు వస్తున్నాయి. బట్టలు, పుస్తకాలు తడిసిపోతున్నాయి. ఇళ్ల దగ్గరే ఉండమని మా టీచర్లు చెబుతున్నారు. పాఠశాల చుట్టూ ఉన్న చెట్లు ఎప్పుడు కూలిపోతాయోనని భయంగా ఉందని సిమ్లాకు చెందిన తనుజా ఠాకూర్ అనే విద్యార్థిని తన ఆవేదనను వ్యక్తం చేసింది. రాష్ట్ర, కేంద్ర బలగాలు ఎన్‌డీఆర్‌ఎఫ్, ఎస్‌డీఆర్‌ఎఫ్, పోలీసులు, హోంగార్డులు సమన్వయంతో సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. 7వ తేదీ వరకు రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించడంతో అధికారులు అప్రమత్తంగా ఉన్నారు.



## సరిహద్దుల్లో ఒక్కరుకాదు ముగ్గురు శత్రువులు

### డిప్యూటీ ఆర్మీ చీఫ్ రాహుల్ ఆర్.సింగ్

**న్యూఢిల్లీ, జూలై 4:** భారత్‌కు ఒక సరిహద్దులో ఏకంగా ముగ్గురు విరోధులు ఉన్నారని డిప్యూటీ చీఫ్ ఆఫ్ ఆర్మీస్టాఫ్ లెఫ్టినెంట్ జనరల్ రాహుల్ ఆర్.సింగ్ అన్నారు. బోర్డర్‌లో ఎదురుగా పాకిస్థాన్ కనిపిస్తున్నప్పటికీ, దాని వెనుక చైనా ఉందన్నారు. శుక్రవారం దిల్లీలో ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఫిక్కీ ) ఆధ్వర్యంలో న్యూ ఏజ్ మిలిటరీ టెక్నాలజీస్ అనే అంశంపై నిర్వహించిన సదస్సులో రాహుల్ ఆర్.సింగ్ ప్రసంగించారు. పాక్ వినియోగిస్తున్న సైనిక ఉత్పత్తుల్లో 81 శాతం చైనావే అని రాహుల్ ఆర్.సింగ్ అన్నారు. భారత్‌తో సైనిక ఘర్షణ జరిగినప్పుడల్లా పాక్‌కు చైనా నుంచి అన్ని రకాల సాయం, సైనిక టెక్నాలజీ అందుతోందన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలోనూ అలాగే జరిగిందని ఆయన గుర్తుచేశారు. ఓ వైపు భారత్, పాక్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంఓ)లు చర్చలు జరుపుతుంటే, మరోవైపు భారత్ క్షిపణులు ప్రయోగిస్తున్న లొకేషన్ల సమాచారం చైనా నుంచి పాక్‌కు చేరిందన్నారు. చైనాకు లైవ్ ల్యాబ్‌లా మారిన పాక్ చైనా తయారు చేస్తున్న కొత్తకొత్త ఆయుధాలు, నిఘా వ్యవస్థలకు లైవ్ ల్యాబ్‌లాగా పాక్ మారిందని రాహుల్ ఆర్.సింగ్ చెప్పారు. తమ ఆయుధాలను పాక్ గడ్డపై చైనా టెస్ట్ చేయిస్తోందని, ఇతర దేశాల ఆయుధాలతో పోల్చి చూసుకుంటోందని తెలిపారు. ఇటీవలే భారత్‌తో సైనిక ఘర్షణ వేళ తుర్కియే నుంచి కూడా పాక్‌కు కీలకమైన సైనిక సహాయం లభించిందని ఆయన పేర్కొన్నారు. యుద్ధాన్ని మొదలుపెట్టడం సులభమేనని, కానీ దాన్ని కంట్రోల్ చేయడం మాత్రం కష్టతరమైన అంశమని రాహుల్ ఆర్.సింగ్ వ్యాఖ్యానించారు. భారత్ పాక్ యుద్ధాన్ని ఆపేందుకు చాలాపెద్ద మాస్టర్ స్ట్రోక్‌లా డీజీఎంఓల స్థాయి చర్చలు పనిచేశాయన్నారు. ఆపరేషన్ సిందూర్ నుంచి కొన్ని పాఠాలను నేర్చుకోవాల్సిన అవసరం ఉందని డిప్యూటీ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ రాహుల్ ఆర్.సింగ్ అన్నారు. ఆపరేషన్ వేళ దేశ అత్యున్నత నాయకత్వం నుంచి స్పష్టమైన, వ్యూహాత్మక సందేశం అందరికీ అందిందని ఆయన చెప్పారు. కొన్నేళ్ల క్రితం వరకు ఉగ్రదాడులు జరిగితే భారత్ ఓర్చుకునేదని, ఇప్పుడు ఎప్పటికప్పుడు బలమైన సమాధానాన్ని ఇస్తోందన్నారు. పాక్, పాక్ ఆక్రమిత కశ్మీర్ పీవోకేలలోని ఉగ్రవాద స్థావరాలపై భారత్ అత్యంత కచ్చితత్వంతో దాడి చేసిందని తెలిపారు. ఈ ఆపరేషన్ కోసం మొత్తం 21 శత్రు టార్గెట్లను ఎంపిక చేయగా, వాటిలో 9 టార్గెట్లను అప్పటికప్పుడు ఫైనలైజ్ చేసి దాడులు మొదలుపెట్టామన్నారు. శత్రు టార్గెట్ల ఎంపిక, దాడి ఒకేరోజు జరిగాయని రాహుల్ ఆర్.సింగ్ చెప్పారు. భారత్‌లో మరింత విస్తారంగా గగనతల రక్షణ వ్యవస్థలను మోహరించాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు. ఈసారి ఆపరేషన్ సిందూర్ వేళ భారీ జనాభా ఉండే ప్రాంతాల్లో గగనతల రక్షణ వ్యవస్థలను అంతగా మోహరించలేకపోయామని, మరోసారి ఇలాంటి అంశంలో మనం సన్నద్ధంగా ఉండాలన్నారు.

## ముస్లింలను ఓటు బ్యాంకుగా చూస్తోన్న కాంగ్రెస్: కేంద్ర మంత్రి కిరణ్‌రిజిజు



**న్యూఢిల్లీ, జులై 4:** భారత్‌లో మైనారిటీలు అనుభవిస్తున్న వసతులు ప్రపంచంలో ఏ దేశ ప్రజలూ అనుభవించడం లేదని కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. గత 75 ఏళ్లుగా ముస్లిం సామాజిక వర్గానికి చెందిన ప్రజలను కాంగ్రెస్ పార్టీ ఓ ఓటు బ్యాంకుగా చూస్తోందని విమర్శించారు. దీనివల్ల వారికి నష్టం చేకూరుతోందని కాంగ్రెస్ మాత్రం లబ్ధి కలుగుతోందని అన్నారు. శుక్రవారం ఆయన హజ్ యాత్రపై సమీక్ష నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ మైనారిటీల్లో చాలా మంది ఇప్పటికీ పేదవారిగానే ఉండిపోవడానికి కాంగ్రెస్ కారణమన్నారు. ఇందుకు స్వస్తి పలకాల్సిన అవసరముందని, ఇప్పటికైనా కాంగ్రెస్ తీరు మార్చుకోవాలని హితవు పలికారు. మరోవైపు బీహార్ ఎన్నికలపైనా రిజిజు స్పందించారు. ఎఐఎంఐఎం రాష్ట్ర అధ్యక్షుడు అఖ్తరుల్ ఇమాన్ ఇటీవల ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్‌కు లేఖ రాసిన సంగతి తెలిసిందే. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎఐఎంఐఎంను మహాఘట్‌బంధన్‌లో చేర్చుకోవాలని ఆ లేఖ సారాంశం. దీనిపై రిజిజు మాట్లాడుతూ మేం లౌకికవాదులం. కులం, మతం ఆధారంగా రాజకీయాలు చేయం. అలాంటి పార్టీలు మతపరమైనవి. భారత్‌లో అన్ని మతాల ప్రజలు సురక్షితంగా, సమాన హక్కులతో జీవిస్తున్నారు. ఆ కూటమిలో ఎఐఎంఐఎం చేరినా పెద్ద ప్రభావం ఉండబోదు. కానీ మతాల ఆధారంగా రాజకీయాలు చేయడం సరికాదు అని అన్నారు.



## తెహ్రాన్‌లో దిగిన తొలి విదేశీ విమానం

**టెహ్రాన్, జూలై 4:** ఇరాన్, ఇజ్రాయెల్ పరస్పర దాడుల నేపథ్యంలో రణరంగంలా మారిన పశ్చిమాసియాలో పరిస్థితులు క్రమంగా సద్దుమణుగుతున్నాయి. టెలిఅవీవ్ దాడుల నేపథ్యంలో అంతర్జాతీయ వైమానిక సేవలను నిలిపివేసిన ఇరాన్ తాజాగా వాటిని పునరుద్ధరించింది. 20 రోజుల నిషేధం తర్వాత టెహ్రాన్‌లోని ఇమామ్ ఖొమేని అంతర్జాతీయ విమానాశ్రయంలో తొలిసారిగా విదేశీ విమానం ల్యాండ్ అయ్యింది. ఈ మేరకు స్థానిక మీడియా వెల్లడించింది. అంతకుముందు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఎఇ) నుంచి ఫ్లయింగ్ దుబాయ్ సంస్థకు చెందిన విమానం భారీ భద్రత నడుమ ల్యాండ్ అయినట్లు ఇరాన్ పౌర విమానయాన శాఖ వెల్లడించింది. ఇరాన్ వైమానిక రంగం స్థిరత్వం సాధించే దిశగా అడుగులు వేసేందుకు దోహదపడుతుందని పౌర విమానయాన శాఖ అధికార ప్రతినిధి మెహ్‌దీ రమేజానీ మీడియాకు వెల్లడించారు. అంతర్జాతీయ విమానాలు ఇరాన్‌లో సురక్షితంగా ల్యాండ్ అయ్యేలా అవసరమైన చర్యలు చేపడతామని, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని క్రమంగా సర్వీసుల సంఖ్యను పెంచుతామని ఆయన తెలిపారు.



## సీఎం కావాలన్న కోరిక అలాగే ఉంది

### కర్ణాటక ఉపముఖ్యమంత్రి డికె శివకుమార్!

**బెంగళూరు, జులై 4:** కర్ణాటక రాజకీయాల్లో సీఎం మార్పుపై ఇటీవల తీవ్ర చర్చ జరిగింది. కాంగ్రెస్ అధిష్టానం బుజ్జగింపులతో డిప్యూటీ సిఎంగా ఉన్న డికె శివకుమార్ సర్దుకుపోవడంతో ప్రస్తుతానికి సమస్య తీరిపోయింది. అయితే సిఎం కావాలన్న తన కోరిక అలాగే ఉందనే అర్థంలో డికె తాజాగా వ్యాఖ్యలు చేశారు. తన రాజకీయ ఆకాంక్షలపై మీడియా అడిగిన ప్రశ్నకు బదులిచ్చారు. ప్రయత్నాలు ఫలించకపోయినా , నేను బలంగా కోరుకున్న దాని కోసం చేసిన ప్రార్థనలకు సమాధానం దొరక్కుండాపోదు. అయితే రాజకీయాల గురించి చర్చించే సందర్భం ఇది కాదు. రాష్ట్రానికి మంచి జరగాలి అంటూ తన ఆకాంక్షలను నేరుగా బయటపెట్టకుండా సమాధానం చెప్పారు. డికె. మల్లికార్జున ఖర్గే తమకు జాతీయ అధ్యక్షుడని, ఆయన సూచనల ప్రకారం పార్టీ కోసం పనిచేస్తామన్నారు. ఇటీవల కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యే ఇక్బాల్ హుసేన్ ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ మరో రెండు, మూడు నెలల్లో ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ కర్ణాటక ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించే అవకాశముందన్నారు. ఆ వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. అయితే అయిదేళ్లు తానే ముఖ్యమంత్రిగా కొనసాగుతానని సిద్ధరామయ్య స్పష్టం చేయడంతో ఆ ఊహాగానాలకు చెక్ పడింది. ఆ సమయంలో డికె ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఆయనకు అండగా ఉండటం తప్ప నాకు ఇంకో ఆప్షన్ లేదు. నేను ఆయనకు మద్దతు ఇవ్వాలి. అధిష్టానం ఏది చెబితే అది చేయాలి అని మీడియాతో మాట్లాడిన సంగతి తెలిసిందే. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రి పదవిపై రాష్ట్ర కాంగ్రెస్‌లో తీవ్ర స్థాయిలో చర్చ జరిగింది.

## తమిళనాడు సిఎం అభ్యర్థిగా టివికె విజయ్!



**చెన్నై,జూలై 4:** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల కోసం తమిళగ వెట్రి కజగం (టీవీకే) పార్టీ ఇప్పటి నుంచే సమాయత్తం అవుతోంది. ఇందులో భాగంగా ఆ పార్టీ శుక్రవారం అధికారికంగా నటుడు, తమ పార్టీ వ్యవస్థాపకుడైన విజయ్‌ను ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించింది. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ తమ పార్టీ ఎప్పుడూ బీజేపీతో పొత్తు పెట్టుకోదని స్పష్టం చేశారు. బహిరంగంగానే కాదు, లోపాయికరంగా కూడా కాషాయ పార్టీతో పొత్తు పెటుకోమని ఆయన తేల్చిచెప్పారు. బీజేపీని సైద్ధాంతిక శత్రువుగా అభివర్ణించిన విజయ్, వారితో ఎప్పటికీ చేతులు కలపనని పేర్కొన్నారు. బీజేపీ మరెక్కడైనా విష బీజాలు నాటవచ్చు. కానీ తమిళనాడులో కాదు. మీరు తమిళనాడులో అన్నాదురై, పెరియార్‌లను వ్యతిరేకించలేరు, అవమానించలేరు. అసలు మీరు తమిళనాడులో గెలవలేరు. బీజేపీతో కలవడానికి టీవీకే పార్టీ డీఎంకే, ఏఐఏడీఎంకే కాదని విజయ్ అన్నారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలకు ముందు పొత్తులపై నిర్ణయం తీసుకునే పూర్తి అధికారం విజయ్‌కు అప్పగిస్తూ టీవీకే పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. అంతేకాదు టీవీకే పార్టీ సభ్యులను, సభ్యత్వాన్ని మరింత విస్తరించాలని నిర్ణయించింది. రాష్ట్రంలో ఏకంగా 2 కోట్ల మందిని తమ పార్టీలో చేర్చుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది.

## ట్రంప్ బిగ్ బ్యూటిఫుల్ బిల్లుకు ప్రతినిధుల సభ ఆమోదం




**వాషింగ్టన్,జూలై 4:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన రెండోసారి పదవీకాలంలో అత్యంత ప్రధాన రాజకీయ విజయాన్ని అందుకున్నారు. అమెరికా స్వాతంత్ర్య దినోత్సవానికి ఒక రోజు ముందు, ఆయన ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న పన్నులు, వ్యయాల బిల్లుకు కాంగ్రెస్‌లో స్వల్ప మెజారిటీతో ఆమోదం లభించింది. ప్రతినిధుల సభలో ఉత్కంఠభరిత ఓటింగ్‌లో ఈ బిగ్ బిల్లుకు అనుకూలంగా 218 ఓట్లు, వ్యతిరేకంగా 214 ఓట్లు పడ్డాయి. దీంతో ట్రంప్ తన అజెండాను ముందుకు తీసుకెళ్లేందుకు మార్గం సుగమమైంది. ఈ విజయంపై ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్రూత్ సోషల్ లో స్పందిస్తూ, ఇది అత్యంత ప్రభావవంతమైన బిల్లుల్లో ఒకటి. ప్రపంచంలోనే అమెరికా ఇప్పుడు హాటెస్ట్ దేశం అని వ్యాఖ్యానించారు. ఈ బిల్లుపై శుక్రవారం సాయంత్రం 5 గంటలకు అధ్యక్షుడు సంతకం చేస్తారని ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లెవిట్ తెలిపారు. బిల్లులోని ప్రధానాంశాల పరంగాచూస్తే ఈ బిల్లు ద్వారా ట్రంప్ తన ఎన్నికల వాగ్దానాలను నెరవేర్చుకోనున్నారు.

సైనిక వ్యయాన్ని పెంచడం, వలసదారులను వెనక్కి పంపే కార్యక్రమానికి నిధులు సమకూర్చడం, పన్నుల ఉపశమనాన్ని పొడిగించేందుకు 4.5 ట్రిలియన్ డాలర్లు కేటాయించడం వంటివి ఇందులో ప్రధానాంశాలు. అయితే, ఈ బిల్లు వల్ల దేశ జాతీయ అప్పు మరో 3.4 ట్రిలియన్ డాలర్లు పెరుగుతుందని అంచనా. అదే సమయంలో పేదల కోసం ఉద్దేశించిన ఫుడ్ అసిస్టెన్స్ కార్యక్రమం, మెడికేర్‌ఆరోగ్య బీమా పథకాలకు భారీగా కోతలు విధించనున్నారు. దీనివల్ల సుమారు 17 మిలియన్ల మంది బీమా కవరేజీనికోల్పోవచ్చని నిపుణులు భావిస్తున్నారు. బిల్లు ఆమోదం పొందకుండా అడ్డుకునేందుకు డెమొక్రాటిక్ పార్టీ నేత హకీమ్ జెఫ్రీస్ దాదాపు తొమ్మిది గంటలపాటు ప్రసంగించి సభా కార్యక్రమాలను ఆలస్యం చేసే ప్రయత్నం చేశారు.

ఈ బిల్లు అమెరికా ప్రజల జీవితాలను నాశనం చేస్తుంది. ఇది ఒక అసహ్యకరమైన, ప్రమాదకరమైన బిల్లు అని ఆయన తీవ్రంగా విమర్శించారు. రిపబ్లికన్ పార్టీలోనూ కొంత వ్యతిరేకత వ్యక్తమైనప్పటికీ, స్పీకర్ మైక్ జాన్సన్ చివరి నిమిషంలో అసమ్మతి నేతలను ఒప్పించి బిల్లు నెగ్గేలా చేయడంలో సఫలమయ్యారు.

## విందు వినోదాల్లో మునిగిన మాల్యా, లలిత్‌మోడీ



**లండన్,జూలై 4:** భారత చట్టాల నుంచి తప్పించుకుని లండన్‌లో తలదాచుకుంటున్న వివాదాస్పద వ్యాపారవేత్తలు లలిత్ మోదీ, విజయ్ మాల్యా విందువినోదాలతో ఎంజాయ్ చేస్తున్నారు. తాజాగా లండన్‌లో జరిగిన ఓ విలాసవంతమైన పార్టీలో వీరంతా కలిసి పాటలు పాడుతూ ఎంజాయ్ చేస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. భారత్‌లో తీవ్రమైన ఆర్థిక నేరారోపణలు ఎదుర్కొంటున్న ఈ ఇద్దరూ ఇలా బహిరంగంగా సంబరాలు చేసుకోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఐపీఎల్ మాజీ కమిషనర్ లలిత్ మోదీ స్వయంగా ఏర్పాటు చేసిన ఈ పార్టీకి సుమారు 310 మందికి పైగా అతిథులు హాజరయ్యారు. ఈ వేడుకలో విజయ్ మాల్యాతో కలిసి లలిత్ మోదీ, ఫ్రాంక్ సినాత్రా పాడిన ప్రఖ్యాత ఖై డిడ్ ఇట్ మై వేఖ (నేను నా పద్ధతిలోనే చేశాను) అనే పాటను ఆలపించారు. వెస్టిండీస్ మాజీ క్రికెటర్ క్రిస్ గేల్ కూడా ఈ పార్టీలో పాల్గొని లలిత్ మోదీ, మాల్యాతో దిగిన ఫోటోను సోషల్ మీడియాలో పంచుకున్నాడు. ఈ వీడియోను స్వయంగా లలిత్ మోదీనే తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేయడం గమనార్హం. ఈ వీడియో ఇంటర్నెట్‌ను బ్రేక్ చేయదని ఆశిస్తున్నా. కచ్చితంగా ఇది వివాదాస్పదమే. కానీ నేను చేసేది అదే" అంటూ ఆయన పెట్టిన క్యాప్షన్ వారి ధిక్కార వైఖరిని స్పష్టం చేస్తోంది. లలిత్ మోదీ మనీ లాండరింగ్ సహా పలు ఆర్థిక అవకతవకల ఆరోపణలతో 2010 నుంచి లండన్‌లోనే ఉంటున్నారు. మరోవైపు, కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ అధినేత విజయ్ మాల్యా భారత బ్యాంకులకు సుమారు 9,000 కోట్ల రూపాయల రుణాలు ఎగ్గొట్టి లండన్‌కు పారిపోయారు. ఆయనపై కూడా మోసం, మనీలాండరింగ్ కేసులు ఉన్నాయి. వీరిని భారత్‌కు రప్పించేందుకు ప్రయత్నాలు జరుగుతుండగా, వారు మాత్రం ఇలా విలాసవంతమైన జీవితం గడుపుతూ కనిపించడం చర్చనీయాంశంగా మారింది.

# ఘాట్‌లో భక్తులను భయపెడుతున్న ఏనుగులు!

## - తరచూ మొదటిఘాట్‌రోడ్డుపై సంచారం - ద్విచక్రవాహనాలపై వెళ్లవద్దని హెచ్చరిక

**తిరుమల,జూలై 4ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలం రిజర్వుఅటవీప్రాంతంలో మొన్నటి వరకు చిరుతపులుల సంచారంతో భయపడిన భక్తులు ఇప్పుడు తాజాగా తిరుమల నుండి తిరుపతికెళ్ళే మొదటిఘాట్‌లో ఏనుగుల భయంతో వణికిపోతున్నారు. ఏనుగులు గుంపులుగా అటవీప్రాంతంలో రోడ్డును దాటుతుండటంతో ఎప్పుడు ఎలా వచ్చి దాడిచేస్తాయనే భయపడుతున్నారు. తాజాగా గురువారం రాత్రి 9.30గంటల ప్రాంతంలో తిరుమల మొదటిఘాట్‌లో ఏనుగుల ఆర్చి సమీపంలో గుంపుగా ఏనుగులు రోడ్డుదాటుతుండటంతో అటుగా వచ్చిన ద్విచక్రవాహనదారులు, వాహనదారులు భయపడిపోయారు. గుంపునుండి ఓ ఏనుగు ఘాట్‌రోడ్డుమీదికి రావడంతో మరింత వణికిపోయారు. సమాచారాన్ని టిటిడి విజిలెన్స్‌కు, అటవీశాఖకు తెలియజేయడంతో ఏడవమైలు,మోకాళ్ళపర్వతం వద్దఉన్న సెక్యూరిటీ సిబ్బంది అక్కడకు చేరుకుని ఏనుగులను అడవిలోకి తరిమేందుకు వాహనాల హారన్లు, గట్టిగా కేకలు, వాహనాల హెడ్‌లైట్ల వెలుగును ప్రసరింపజేయడంతో అవి వెనక్కివెళ్ళాయి. అయితే తిరుమల ఘాట్‌లో ఇప్పటి వరకు ఏనుగులు యాత్రికులపై దాడిచేసిన సందర్భాలు లేవనే తెలుస్తుంది. తిరుమల-తిరుపతి ఘాట్‌రోడ్డులో ఏనుగులు సంచారం మొదలవడంతో టిటిడి అధికారులు కూడా వాహనదారులకు తగిన జాగ్రత్తలు తెలియజేస్తున్నారు. ఎవరూ కూడా వాహనాల్లో ఒకరుగా వెళ్ళొద్దని, గుంపులుగా వెళ్ళాలని హెచ్చరిస్తున్నారు. మొన్నటివరకు ఘాట్‌లో,కాలినడక మార్గాల్లో చిరుతల సంచారంతో బెంబేలెత్తిపోయిన భక్తులకు ఇప్పుడు ఏనుగులు రాకతో భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. వేసవిలో అడవిలో ఆహారం దొరకని సమయంలో ఏనుగులు దారిమళ్ళి ఇలా ఘాట్‌రోడ్డుపైకి వచ్చేస్తున్నాయనేది టిటిడి అటవీశాఖ వర్గాల సమాచారం. ఈ సమయంలో ఏనుగులను ఏమీ అనకపోతే వాటిదారిన అవి వెళ్ళిపోతాయని, ఏనుగులకు మనుషులు కూడా కనిపించరాదని చెబుతున్నారు. ఏనుగులు నాలుగైదుపైగా గుంపులుగా సంచరిస్తున్నట్లు తెలుస్తోంది. శేషాచలంలో మామండూరు నుండి పాపవినాశనం, శిలాతోరణం, శ్రీవారి పాదాలు, భాకరాపేట, చంద్రగిరి, రంగంపేట, బీమవరం, యర్రావారిపాళెం ప్రాంతాల్లోని అడవుల్లో ఏనుగులు సంచారం ఉంది. ఈ ఏనుగులు ఆహారం వెదుక్కుంటూ దారితప్పి ఇలా పంటపొలాలపై, నీటికోసం సమీపంలోని మడుగులు, చెరువుల వద్దకు వస్తున్నాయి. టిటిడి అటవీశాఖ, విజిలెన్స్ విభాగాలు ఘాట్‌రోడ్డులో పెట్రోలింగ్ నిర్వహిస్తూ భక్తులకు భద్రత కల్పించేలా చూస్తున్నారు. ఇదేగాక శేషాచలం అటవీప్రాంతంలో తిరుమలకొండకు ఉన్న కాలినడకమార్గాల్లో క్రూరమృగాల బారి నుండి భక్తులను కాపాడటానికి టిటిడి చర్యలు చేపట్టింది. ఘాట్‌లో ఏనుగులు, చిరుతలు సంచారం ఉన్నచోట్ల "ఫోకస్‌టలైట్లు "ఏర్పాటు చేస్తే వన్యప్రాణుల సంచారం తగ్గుముఖం పట్టే సూచనలు ఉన్నాయి. భక్తుల భద్రతకు అటవీశాఖ ఆధ్వర్యంలో చర్యలు తీసుకుంటున్నారు. తరచూ ఏటా మే,జూన్,జూలై నెలల్లో ఏనుగులు తిరుమలలోని పానవినాశనం, శ్రీవారి పాదాలు ప్రాంతాల్లో ఆహారం కోసం సంచారం ఉంటుంది. దారితప్పి ఇలా ఘాట్‌లో వచ్చేస్తుండటం జరుగుతుంది.

### ప్రోటోకాల్ విధులు తీసివేయడంపై సిఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు: విఆర్ఒ అసోసియేషన్

**విజయవాడ, జూలై 4, ప్రభాతవార్త :** రెవెన్యూ అధికారులకు ప్రోటోకాల్ విధులు తీసివేస్తూ నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఏపి గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్ర రాజు కృతజ్ఞతలు తెలిపారు. రేషనలైజేషన్లో విఆర్ఓలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులకు ఆదేశాలివ్వడంపై కూడా భూపతిరాజు హర్షం వ్యక్తం చేశారు. అలాగే విఆర్ఓల సమస్యలపట్ల సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకున్న రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర రెవెన్యూ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ, సిసిఎల్ఎ జి విజయలక్ష్మిలకు కూడా భూపతిరాజు కృతజ ్ఞతలు తెలిపారు. ఇకపై విఆర్ఓ లు అందరూ చిత్తశుద్ధితో రెవెన్యూ సమస్యలపై రైతులకు ప్రజలకు సేవలందించి ప్రభుత్వానికి మంచి పేరు తెస్తామని భూపతిరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అప్పలనాయుడులు తెలిపారు.

### అన్ని అడ్డంకులు దాటుకుని మెగా డిఎస్సీని సజావుగా నిర్వహించాం : మంత్రి లోకేష్



**విజయవాడ,జూలై 4,ప్రభాత వార్త ప్రతినిధి:** అన్ని అడ్డంకులు దాటుకొని మెగా డిఎస్సీని 23 రోజుల్లో సజావుగా నిర్వహించామని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. మెగా డీఎస్సీ నిర్వహించిన అధికారులందరికీ అభినందనలు తెలిపారు. ఇప్పటకే డీఎస్సీ ప్రాథమిక 'కీ' విడుదల చేసామని,అభ్యర్ధనలు పరిశీలించాక తుది 'కీ' విడుదల చేస్తామన్నారు. కోర్టు కేసులతో డీఎస్సీని అడ్డుకునేందుకు వైకాపా కుట్ర చేసిందని మండిపడ్డారు. కోర్టులో 31 కేసులు వేసినప్పటికీ పరీక్షలు నిష్పాక్షికంగా పారదర్శకంగా జరిగాయన్నారు. ఎస్సీ ఉప వర్గీకరణ,స్పోర్ట్స్ కోటా వంటి నిబంధనలు పాటించామని తెలిపారు..ఏడు సంవత్సరాల తర్వాత, మెగా డీఎస్సీ 23 రోజుల్లో సజావుగా నిర్వహించి 16,347 మంది ఉపాధ్యాయులను నియమించిందని అన్నారు. 3.36 లక్షల మంది అభ్యర్థులు 5.77 లక్షల దరఖాస్తులను సమర్పించారని, 92.9శాతం మంది హాజరయ్యారని లోకేష్ వెల్లడించారు. ఇకపై ప్రతీ సంవత్సరం డీఎస్సీ నిర్వహించి టీచర్ పోస్టులు భర్తీ చేస్తామని స్పష్టం చేశారు.

# బిటిపి కాలువ పనులు పునఃప్రారంభం..

## ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు



**అనంతపురం, జులై 4 ప్రభాతవార్తబ్యూరో** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం ప్రాంత రైతులు, ప్రజల జీవనాడి బీటీపీ కాలువ పనులను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు, ఎంపీ అంబికా లక్ష్మినారాయణతో కలసి బ్రహ్మసముద్రం మండలం పొబ్బర్లపల్లి గ్రామ సమీపంలో శనివారం సాయంత్రం 4.00 గంటలకు పునఃప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు తెలిపారు. భూములు ఇచ్చిన రైతులకు పరిహారం ఇవ్వడానికి ప్రభుత్వం అంగీకారం తెలిపిందని, విడతల వారిగా నగదు రైతుల ఖాతలకు జమ అవుతాయన్నారు. రైతులు కాలువ తవ్వడానికి సంతోషంగా ఒప్పుకుంటున్నారని, కళ్యాణదుర్గం ప్రాంతంలో 90 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారని, ఇక్కడ ఇంత మంది ఆధారపడి ఉన్నారని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళాం. వెంటనే ఆర్థిక శాఖ మంత్రికి చెప్పి పనులు ప్రారంభించాలని చెప్పారన్నారు. గత పాలకులు ఐదేళ్లు ఒక్క పైసా కూడా రైతులకు పరిహారం ఇవ్వకుండా, పనులు చేయకుండా నిర్వీర్యం చేశారని, ఇప్పుడు తిరిగి బీటీపీ పథకాన్ని గాడిలో పెడుతున్నామని, వచ్చే 16 నుంచి 20 నెలల్లో కాలువ పూర్తి చేసి నియోజకవర్గంలోని అన్ని చెరువులకు నీళ్ల తీసుకువస్తామన్నారు. జగన్ మీద వచ్చిన వ్యతిరేకతతో ప్రజలు, మహిళలు స్వచ్ఛందంగా బయటకు వచ్చి పెద్ద విజయాన్ని అందించారు.

నేడు సుపరి పాలనలో తొలి ఏడాది పురష్కరించుకొని గ్రామాల్లోకి వెళ్తుంటే నేడు కూడా సంతోషంతో మహిళలు, ప్రజలు బ్రహ్మరథం పడుతు న్నారన్నారు. పీ4 విధానం ద్వారా నియోజకవర్గంలో 10 వేల కుటుంబాలను అధికారులు గుర్తించారని అందులో 1500 నుంచి 2000 కుటుంబాలను పూర్తి స్థాయిలో నిరుపేదలుగా గుర్తించామని వారిని పీ4 విధానంలో దాతలను తీసుకువచ్చి వారిని బంగారు కుటుంబంగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు.

# తిరుపతి ఐఐటిలో సినర్జి ఆఫ్ మెటీరియల్స్ అండ్ స్ట్రక్చర్స్ సమావేశాలు



తిరుపతి ఐఐటిలో నిర్వహిస్తున్న జాతీయ సదస్సులో మాట్లాడుతున్న డైరెక్టర్ సత్యనారాయణ

**శ్రీకాళహస్తి,జూలై 4 ప్రభాతవార్త** తిరుపతి ఐఐటిలో మూడు రోజుల సినర్జీ ఆఫ్ మెటీరియల్స్ అండ్ స్ట్రక్చర్స్ అనే ఇతివృత్తంతో కూడిన అంతర్జాతీయ నిర్మాణ సామగ్రి మరియు నిర్మాణాల సమావేశం ప్రారంభం అయ్యింది.శుక్రవారం జరిగిన సదస్సులో డైరెక్టర్ ప్రొఫెసర్ సత్యనారాయణ అధ్యక్షత వహించగా నిర్వాహకులుగా ప్రొఫెసర్ బిజిలి బాలకృష్ణన్ పర్యవేక్షించారు. ప్రొఫెసర్ సురేష్‌జైన్ పోషకుడిగా వ్యవహరించారు. మొదటి సెషన్‌లో అంతర్జాతీయగా విశిష్ట పండితుల మూడు స్థాయిల్లో ప్లీనరీ ఉపన్యాసాలు అందించారు. ఆస్ట్రేలియాలోని సిడ్ని విశ్వవిద్యాలయం నుంచి ప్రొఫెసర్ జియాన్కులకారాంజీ కాంక్రీట్ మరియు కాంపోజిట్ నిర్మాణాలలో సర్వీస్ బిలిటి డిజైన్ కోసం ఆధునాతన విశ్లేషణ పద్దతులను వివరించారు. సంప్రదాయ మాడ్యూలస్‌ఆధారిత నమూనాల నుండి శుద్ధి చేయబడిన మెకానిక్స్ ఆధారిత విధానాలకు మారాలని సూచించారు. రాంజీ ప్రముఖ బ్రిడ్జి కేస్ స్టడీస్ ద్వారా వాస్తవ-ప్రపంచ అనువర్తానాలను ప్రదర్శించారు. ప్రయత్నించకపోవటం వల్ల కలిగే ఖర్చు ఏమిటి? అనే సభకు ఓ సవాలు విసిరారు. చెన్నై ఐఐటి విశిష్ట ప్రొఫేసర్ రవీంద్రగెట్టు మాట్లాడుతూ భారతీయ నిర్మాణంలో వినూత్న పదార్థాలను స్వీకరించటంలో కీలకమైన సవాళ్ళను ప్రస్తావించారు. జీరో-కార్బన్,జీరో-వేస్ట్ నిర్మాణ నమూనాల కోసం ఆయన చేసిన పిలుపు వ్యర్థ జలాలను తిరిగి ఉపయోగించడం,పాలిప్రోపైలిన్ ఫైబర్‌ల ద్వారా పగుళ్ళను తగ్గించటం మరియు ఎనర్జీ ఇండెక్స్ ఆపాతి ఇండెక్క్‌స వంటి స్థిరత్వ కొలమానాలను డిజూన్ నిర్ణయం తీసుకోవంలో సమగ్రపరచటం యొక్క ఆవశ్యకతను నొక్కి చెప్పారు. ఆచరనాణాత్మక క్షేత్ర సవాళ్ళను ప్రతిబింబిస్తూ ఉపరితల సమ్మతి కంటే నిర్మాణ నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన ప్రేక్షకులను కోరారు. 'మీరు మీ తప్పులను కప్పిపుచ్చుకుంటున్నారని' వివరించారు.యుయస్‌ఏలోని మిచిగాన్ స్టేట్ యూనివర్శిటి ప్రొఫేసర్ వెంకటేష్ కోడూర్ మాట్లాడుతూ'అధిక పని తీరు మరియు స్థిరమైన నిర్మాణ సామగ్రి యుగంలో అగ్నిభద్రతా సవాళ్లు అనే అంశంపై ఒకశక్తివంతమైన ప్రసంగాన్ని అందించారు.ఇది ఆధునిక సన్నని నిర్మాణాలు మరియు అల్ట్-హై-పెర్ఫార్మెన్స్ కాంక్రీటుల అగ్ని ప్రమాదలను ఎపైలెట్ చేసారు.

# ఘనంగా జెఎన్టీయూ 11వ స్నాతకోత్సవం

## : ముఖ్యఅతిథిగా పాల్గొన్న గవర్నర్ అబ్దుల్ నజీర్



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూలై 4(ప్రభాతవార్త):** కాకినాడ జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ పదకొండవ స్నాతకోత్సవనికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ విచ్చేశారు. కాకినాడ పోలీస్ పరేడ్ గ్రౌండ్ హెలిపాడ్ వద్ద జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ఎస్పీ బిందు మాధవ్, ఎంపీ సానా సతీష్ బాబు, శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు, పంతం నానాజీ పుష్పగుచ్ఛం అందజేసి సాదర స్వాగతం పలికారు. అనంతరం కాకినాడ జేఎన్టీయూకు చేరుకున్న గవర్నర్ పోలీసులు అతిథి గృహం వద్ద గౌరవ వందనం స్వీకరించారు. జేఎన్టీయూ పదకొండవ స్నాతకోత్సవం శుక్రవారం యూనివర్సిటీలోని అల్యూమినియం ఆడిటోరియంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. రాష్ట్ర గవర్నర్, యూనివర్సిటీ కులపతి ఎస్ అబ్దుల్ నజీర్ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలకు అమెరికాలోని బోస్టన్ గ్రూపు చైర్మన్ కోట సుబ్రహ్మణ్యం ముఖ్య అతిథిగా విచ్చేయగా ఆయనకు గౌరవ డాక్టరేట్ ను ప్రధానం చేశారు. స్నాతకోత్సవంలో ఉప కులపతి సి ఎస్ఆర్ కే ప్రసాద్, రెక్టార్ కె.వి రమణ, ఇంచార్జ్ రిజిస్టర్ వి రవీంద్రనాథ్, ఓ ఎస్ డి కోటేశ్వరరావు, డైరెక్టర్లు కళాశాల ప్రిన్సిపాల్ లు వేదికపై ఆసీనులయ్యారు. పిహెచ్డీ అవార్డు గ్రహీతలు, బంగారు పతకాలు సాధించిన విద్యార్థులను గవర్నర్ ప్రత్యేకంగా అభినందించారు. గవర్నర్ మాట్లాడుతూ యువత ధైర్యంగా విభిన్నంగా ఆలోచించాలని, సమస్యలను ఎదుర్కొని విజయ బావుటా ఎగురువేయాలన్నారు. ప్రస్తుతం విశ్వవిద్యాలయాలు క్వాంటమ్ కంప్యూటింగ్ టెక్నాలజీస్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, బయో టెక్నాలజీ, నానో టెక్నాలజీ ,అన్వేషణ ,పరిశోధన తాత్విక ఆలోచనలతో సాంకేతికతను మందుకు తీసుకువెళ్లాలన్నారు. సరికొత్త బోధన పద్ధతులతో డిజిటల్ ప్లాట్ ఫామ్ ను ఏర్పరచవలసి ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. క్వాంటమ్ మిషన్ వలన 2026 కల్లా ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని , పరిశోధకులు మరిన్ని ఆవిష్కరణలు చేపట్టాలని గవర్నర్ సూచించారు. ఉప కులపతి సి ఎస్ ఆర్ కే ప్రసాద్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయాలను ప్రపంచవ్యాప్తంగా పోటీ తత్వంతో తీర్చిదిద్దాలని సాంకేతిక కార్యకలాపాలలో లోతైన పరివర్తనకు ధైర్యం అవసరమని పట్టభద్రులకు సూచించారు. అనంతరం ఉపకులపతి ప్రసాద్ గవర్నర్ను సాలువాతో సత్కరించి మెమెంటోను బహుకరించగా సెక్టార్ కె.వి రమణ వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, రాజ్ భవన్ అధికారులు, జేఎన్టీయూకే పాలకమండలి సభ్యులు, మాజీ ఉప కులపతులు, కళాశాల ప్రిన్సిపాల్ ,వైస్ ప్రిన్సిపాల్, విద్యావేత్తలు జిల్లా ఉన్నతాధికారులు ,అనుబంధ కళాశాలల ప్రిన్సిపాల్ ,పీహెచ్ అవార్డు గ్రహీతలు ,విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అర్జున తపస్సుకు తరలి వచ్చిన భక్త జనం - భక్తి పారవశ్యంతో పూజలు



.ధర్మరాజుల బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం అర్జున తపస్సు దృశ్యం

**శ్రీకాళహస్తి, జూలై 4 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహించబడుతున్న ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం అర్జునతపసు ్స కన్నులపండువగా నిర్వహించారు. పట్టణంలో 12 రోజుల పాటు నిర్వహించే ఉత్సవాల్లో అర్జున తపస్సు నుంచి జనం కార్యక్రమాలుగా మారాయి. శుక్రవారం ఉదయం నుంచి ఆలయం వద్ద ఆదివారం అగ్నిగుండం ప్రవేశించే భక్తులు కంకణాలు ధరిస్తున్నారు.దాంతో పట్టణంలో ఎటు చూసినా పసుపు మయంగా మారింది.జయరామారావు కోనేరు వద్ద అప్పడే పసుపు బట్టలు ధరించి స్నానమాచరిస్తున్న భక్తుల సందడి చోటు చేసుకుంది.అయితే కోనేరులో నీరు లేకపోవటంతో దేవస్థానం ప్రత్యామ్నాయంగా ట్యాంకర్లకు కోళాయిలు ఏర్పాటు చేశారు. సాయంత్రం ఆలయం మైదానంలో నిర్వహించిన అర్జున తపస్సు ఉత్సవానికి తండోపతండాలుగా చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్త జనం తరలివచ్చారు.అంతేకాక పట్టణానికి చెందిన వారుకూడా తరలి రావటంతో తిరునాళ్ళు సందడి చోటు చేసుకుంది. అర్జున తపస్సు సందర్భంగా చల్లే నిమ్మకాయల కోసం భక్తులు ప్రతి ఏడాది తిప్పల పడుతున్నారు. ఈ నేపథ్యంలోనే శుక్రవారం కూడా నిమ్మకాయల కోసం తిప్పలు ఎదుర్కొంటూ తోసులాడుకున్నారు.ఉదయం ఆలయం నుంచి అర్చకులు వైష్ణవ కోనేరు నుంచి కలశాన్ని తీసుకొచ్చారు. ముందు పోతు రాజు వెళుతుంటే పంబ వాయిద్యాలు,మేళ తాళాలతో ఈ కార్యక్రమాలు భక్తి శ్రద్దలతో నిర్వహించారు.అనంతరం అర్జునుడు పట్టణంలో ఊరేగింపు జరిపారు.భారత పఠనంలో శుక్రవారం అర్జున తపస్సు ప్రధానాంశంగా వచ్చింది. ఈ అంశాన్ని భారతాన్ని సామాన్యులకు సైతం అర్థమయ్యే రీతిలో ఏర్పాట్లు చేశారు.ధర్మరాజుల ఆలయ ఆవరణలో అర్జున తపస్సు కార్యక్రమాల్ని ఏర్పాటు చేశారు అర్జునుని విగ్రహాన్ని చక్కగా అలంకరించి అర్జున తపస్సు వద్దకు తీసుకువచ్చారు. శివార్జునుల పోరాటాన్ని చక్కగా రంగస్థల కళాకారులు ప్రదర్శించారు. అర్జునిని పూర్వజన్మ వృత్తాంతాన్ని భక్తులకు అర్థమయ్యేరీతిలో ప్రదర్శించారు. శివార్జునుల పోరాటాన్ని ప్రదర్శించిన తరువాత అర్జునుడు తపస్సు కోసం తాటిమానుపై ఎక్కటం అక్కడ శివయ్య కోసం తపస్సు చేయటం జరిగింది. అక్కడ అర్జునుడు తపస్సు చేసిన నిమ్మకాయల్ని భక్తుల మీదకు విసరటం జరిగింది. వీటి కోసం భక్తులు తిప్పలు పడ్డారు.కొందరు గొడుగుల్ని పట్టారు. విభూదితో కలిపిన ఈ నిమ్మకాయల్ని తింటే దీర్ఘకాలంగా సంతానం లేని వారికి సంతాన ప్రాప్తి కల్గుతుందని నమ్మకం ఉంది. గతంలో వీటిని బ్లాక్‌లో కూడా విక్రయించే వారు. మారుతున్న కాలానుగుణంగా జనంలో మార్పు వచ్చింది.

# పోలవరం బనకచర్ల పథకంపై లోతైన అధ్యయనం చేయండి

## - ప్రభుత్వానికి ఆలోచనపరుల వేదిక తరపున టి.లక్ష్మినారాయణ విజ్ఞప్తి



**అనంతపురం, జులై 4 ప్రభాతవార్త బ్యూరో** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని ప్రయత్నాలు చేస్తున్న పోలవరం బనకచర్ల పథకం విషయంలో నేను పట్టిన కుందేలుకు మూడే కాళ్లు అన్న చందంగా వ్యవహారించకుండా విజ్ఞతతో పునరాలోచించి నీటిపారుదల రంగానికి చెందిన నిపుణులు, జలవనరుల అధ్యయనకారులతో లోతుగా చర్చించి తగు నిర్ణయం తీసుకోవాలని ఆలోచన పరుల వేదిక తరపున నీటిపారుదల నిపుణులు టి.లక్ష్మినారాయణ ప్రత్యేకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు విజ్ఞప్తి చేశారు. పోలవరం బనకచర్ల పథకంపై రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన ప్రీ ఫిజిబులిటీ రిపోర్ట్‌ను కేంద్ర పర్యావరణ అధ్యయన కమిటీ తిరుగుతపాలలో వెనక్కు పంపిన విషయాన్ని గుర్తు చేశారు.. కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని వెనక్కి పంపడం ద్వారా మాకు ఆశ్చర్యం కలిగించలేదని, అది అత్యంత లోపాఇష్టంగా ఉండడమే కారణమని ఆయన అభిప్రాయపడ్డారు. కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ ప్రస్తావించిన అంశాలను పరిశీలిస్తే.. గోదావరిలో వరద నీటి లభ్యతపై కేంద్ర జలవనరుల సంఘం అభిప్రాయాన్ని ముందుగా ఆంధ్రప్రదేశ్ తీసుకోవాలి, పోలవారం ప్రాజెక్టుకు 2005లో పర్యావరణ అనుమతులు మంజూరు చేశామని, ఒడిస్సా, చత్తీష్‌ఘడ్ రాష్ట్రాలు దాఖలు చేసిన వ్యాజ్యాలు న్యాస్థానంలో విచారణలో ఉన్నాయన్నారు. అంతరాష్ట్ర అంశాలు, గోదావరి ట్రిబ్యూనల్ తీర్పుతో కూడా ముడిపడి ఉన్నదన, పెద్ద ఎత్తున అటవీ భూముల సేకరణ, టైగర్ పారెస్ట్ అయిన నల్లమల అడవుల గుండా నిర్మించబడే పథకంగా రూపొందించబడిందన్నారు. ఈ పూర్వ రంగంలో పర్యావరణ అనుమతుల ప్రక్రియను చేపట్టలేమన్న అభిప్రాయాన్ని వెల్లడించిందన్నారు. వాస్తవిక దృష్టితో పరిశీలిస్తే ఇవన్నీ సంక్లిష్టమైన సమస్యలే అని పేర్కొన్నారు. ఈ అంశాలను మేము గత మీడియా సమావేశంలోనే స్థూలంగా ప్రస్తావించినట్లు గుర్తు చేశారు. ఒడిస్సా, ఛత్తీష్‌ఘడ్ రాష్ట్రాల్లో బిజెపి, ఆంధ్రప్రదేశ్‌లో కూటమి, కేంద్రంలో మోడీ నేతృత్వంలో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలో ఉన్నాయి. కావున పోలవరంపైన, వంశధార ట్రిబ్యూనల్ తీర్పుపైన సుప్రీం కోర్టులో పెండింగ్‌లో ఉన్న వ్యాజ్యాలపై చర్చల ద్వారా పరిష్కరించుకోవడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చొరవ తీసుకోవాలని సూచించినట్లు తెలిపారు. నేడు మళ్లీ ఇంకోసారి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. నదీ జలాల హక్కులపై మన రాష్ట్ర ముఖ్యమంత్రి.. తెలంగాణ నిర్మించుకుంటున్న ప్రాజెక్టులను నేనెప్పుడూ వ్యతిరేకించలేదని, గోదావరిలో 3వేల టీఎంసీలు సముద్రంలో కలిసిపోతున్నాయని, మేము ప్రాజెక్టును నిర్మించుకుంటాం, మీరు కూడా ప్రాజెక్టులు నిర్మించుకోండి అటూ చేసిన వ్యాఖ్యలపై గతంలోనే స్పందించి, సద్విమర్శ చేశామన్నారు. 1980లో గోదావరి ట్రిబ్యూనల్ ఇచ్చిన తీర్పుకు, ఆంధ్రప్రదేశ్ పునర్వవస్తీకరణ చట్టం-2014కు లోబడి మాత్రమే ప్రాజెక్టులను రెండు రాష్ట్రాలు నిర్మించుకోవాలని, అపెక్స్ కౌన్సిల్ ఆమోదం లేకుండా నిర్మిస్తున్న ప్రాజెక్టులను వ్యతిరేకించాలన్న అభిప్రాయాన్ని నాడు చెప్పామని.. నేడు పునరుద్ఘాటిస్తున్నామన్నారు. రాష్ట్ర విభజన తర్వాత రెండు రాష్ట్రాల మధ్య గోదావరి జలాల పంపిణీకి సంబంధించి అస్పష్టత కొనసాగుతోందని, రెండవ అపెక్స్ కౌన్సిల్ సమావేశం మినిట్స్‌లో కూడా రికార్డు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ పూర్వరంగంలో తెలంగాణ వాటా 968 టీఎంసీలంటూ ఓ కాకిలెక్క చెబుతూ వెయ్యి టీఎంసీలు తమకు కేటాయిస్తూ రాత పూర్వకంగా ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు.

ఆంధ్రప్రదేశ్ 485 టీఎంసీలకు మించి వాడుకునే హక్కు లేదని జులై 1న తెలంగాణ శాసనసభ్యుల సమావేశంలో రాష్ట్ర జలవనరుల శాఖ ఉన్నతాధికారులు ముఖ్యమంత్రి సమక్షంలోనే పవర్ పాయింట్ ప్రజంటేషన్ చేస్తూ వ్యాఖ్యానించడం అత్యంత గర్హనీయం అన్నారు.

కృషా నది జలాలపై మాట్లాడుతూ.. తెలంగాణలో 68శాతం కృష్ణా బేసిన్ ఉన్నదని, 555 టీఎంసీలు తెలంగాణకు కేటాయించాలని రేవంత్‌రెడ్డి డిమాండ్‌ాచేసనఉ్తన్నారు.

# పేదరికంపై యుద్ధం చేయాలి... చరిత్ర సృష్టించాలి :సిఎం చంద్రబాబునాయుడు



వర్చువల్ సమావేశంలోసిఎం చంద్రబాబు

**విజయవాడ. జులై 4,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని అమలు చేస్తున్న పీ4 విధానంపై కీలక అడుగులు పడ్డాయి. స్వర్ణాంధ్ర పీ4 ఫౌండేషన్ తొలి జనరల్ బాడీ సమావేశం శుక్రవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో జరిగింది. రాష్ట్ర సచివాలయం నుంచి నిర్వహించిన ఈ జనరల్ బాడీ సమావేశంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రజా ప్రతినిధులు, జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. పీ4 పథకం సమర్థవంతంగా అమలుకు రెండు కమిటీలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్ర స్థాయిలో ఎగ్జిక్యూటీవ్ కమిటీ, అడ్వైజరీ కమిటీలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అలాగే జిల్లా, నియోజకవర్గం స్థాయిలో పీ4 ఛాప్టర్లు ఏర్పాటుకు జనరల్ బాడీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఆయా కమిటీల్లో స్వర్ణాంధ్ర పీ4 ఫౌండేషన్ వైస్ ఛైర్మన్ సహా ఇన్చార్జ్ మంత్రులు, ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయి అధికారులు సభ్యులుగా ఉంటారు. పీ4 స్ఫూర్తిని చాటేలా రూపొందించిన లోగోను ముఖ్యమంత్రి ఖరారు చేశారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులకు, అధికారులకు చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు. "పేదల బతుకుల్లో వెలుగును నింపేలా పీ4 విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోంది. పీ4 స్ఫూర్తిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి. పేదలు, ధనికుల మధ్య అంతరాలు తగ్గించేలా పీ4 విధానం అమలు చేస్తున్నాం. గతంలో జన్మభూమి అని పిలుపు ఇస్తే మంచి స్పందన వచ్చింది. ఇప్పుడు పీ4 అంటున్నాం.. మంచి స్పందన వస్తోంది. ఆగస్టు 15వ తేదీ నాటికి 15 లక్షల బంగారు కుటుంబాలను, లక్ష మంది మార్గదర్శులను గుర్తించేలా లక్ష్యంగా పెట్టుకుని పని చేయాలి. ఇక పీ4 బంగారు కుటుంబాలకు చేయూతనిచ్చే మార్గదర్శులు పాత్రపై మరింత క్లారిటీకి రావాలి. బంగారు కుటుంబాలు అన్ని అంశాల్లో సాధికారత సాధించేలా.. వారి కాళ్ల మీద వాళ్లు నిలబడేలా మార్గదర్శులు గైడ్ చేస్తూ ఉండాలి. అవసరమైన సమయంలో సాయంతోపాటు.. నిరంతర మార్గనిర్దేశనం చేసేలా మార్గదర్శులు ఉండాలి. కొందరు మార్గదర్శులు.. ఒక్కసారి ఆర్థిక సాయం చేస్తే సరిపోతుందేమోనని భావిస్తున్నారు. ఇలాంటి వారి సాయాన్ని పీ4 వేదికగా పేదలకు అందించేందుకు ప్రభుత్వం సిద్ధమే. కానీ దత్తత తీసుకున్న పేద కుటుంబాలకు నిరంతరం గైడెన్స్ ఇచ్చే మార్గదర్శులను గుర్తించండి. వివిధ నియోజకవర్గాల పరిధిలో ఉండే ఎన్ఆర్ఐలు.. వివిధ పరిశ్రమలు.. ధనవంతులు ఎవరో గమనించాలి. వివిధ రూపాల్లో పేదలకు సేవలు అందించే వారిని గుర్తించండి. ఇలాంటి వారిని పీ4 వేదిక మీదకు తీసుకురావాలి." అని ముఖ్యమంత్రి చెప్పారు.

# దుర్గమ్మ ఆలయంలో విఐపి దర్శనాలు రద్దు



సారె అందుకుని అనుగ్రహిస్తున్న దుర్గమ్మ

**ఇంద్రకీలాద్రి, జూలై 4, ప్రభాతవార్త** దుర్గమ్మవారి ఆలయానికి సోలార్ పవర్ పనుల్లో పురోగతి పై ఇఒ వికె శీనా నాయక్ చర్యలు చేపట్టారు. గత జూన్ 25న సోలార్‌ప్లాంట్‌ను సందర్శించి అక్కడ మిగులు విద్యుత్‌కు సంబంధించిన మీటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం నాడు రాష్ట్ర ఏపిసిపి డిసిఎల్ చైర్మన్ , ఎండి పొగాకు పుల్లారెడ్డి దుర్గమ్మవారి ఆలయానికి రాగా ఆయనకు వివరాలు తెలిపారు.

దీంతో ఆయన వెంటనే స్పందించి సోమవారం నెట్‌మీటర్ల ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకుంటామని ఇఒకు హామీ ఇచ్చారు. చాలాకాలంగా ఈ విషయంలో జరుగుతున్న జాప్యానికి ఇఒ చర్యలతో ఫుల్‌స్టాప్ పడనుంది. దీంతో ఆలయానికి సోలార్ పవర్ ద్వారా ఆదాయం సమకూరే అవకాశముంది. ఈ సందర్భంగా పొగాకు పుల్లారెడ్డి దుర్గమ్మవారిని దర్శించుకున్నారు. ఆయనకు ఇఒ దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. దుర్గమ్మ వారికి పలువురు భక్తబృందాల వారు పెద్ద ఎత్తున తరలివచ్చి శుక్రవారం ఆషాడం సారెను సమరి ్పంచారు. మేళతాళాలు, డప్పువాయిద్యాల నడుమ పలు ప్రాంతాలకు చెందిన బృందాలు తమ ఇంటి ఆడపడుచుగా భావించి దుర్గమ్మవారికి సారె సమర్పించారు. ఆషాడం సారె సమర్పించిన భక్తుల బృందాలకు దుర్గమ్మవారి దర్శనంఏర్పాటు చేసిన అధికారులు అన్నప్రసాదాలు అందించారు. శుక్రవారం మధ్యాహ్న సమయంలో విఐపి దర్శనాల రద్దు చేశారు. దుర్గమ్మవారిని శుక్రవారం నేషనల్ ట్రైబల్ వెల్ఫేర్ కు చెందిన కేంద్ర అధికారుల బృందం, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం ఎం నాయక్ దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసి శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటో అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం లో ఇఒ వికె శీనా నాయక్ పలు ప్రదేశాలను పరిశీలించారు.

భక్తులతో స్వయంగా ముచ్చటించి వారికందుతున్న సౌకర్యాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇఒ పొంగల్‌షెడ్డు, క్లోక్‌రూం, చెప్పులస్టాండ్, తాగునీటి సౌకర్యం పరిశీలించారు. మెరుగుఅయిన సౌకర్యాలపై భక్తులకు అధికారులకు సూచనలు, సలహాలు చేయడానికి వీలుగా ఏర్పాట్లు చేశారు.

# వాడవాడలా విప్లవ వీరుడు అల్లూరి 128వ జయంతి



**రావులపాలెం,, జులై 04 , ( ప్రభాతవార్త ) :**
విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 128వ జయంతిని శుక్రవారం వాడవాడలా ఘనంగా నిర్వహించారు. రావులపాలెం జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో అల్లూరి సీతారామరాజు సేవా సంస్థ ఆధ్వర్యంలో అల్లూరి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో ఉన్న అల్లూరి విగ్రహానికి సంస్థ అధ్యక్ష కార్యదర్శులు పోతంశెట్టి కనికిరెడ్డి, దుళ్ళ వెంకటేశ్వర్లు, ఎస్.ఎం.సి ఛైర్మన్ నందం వీర వెంకట సత్యనారాయణ, సఖినేటి వాకులరాజు, క్షత్రియ పరిషత్ సభ్యులు, తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు జానకీ దేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఊబలంక మదర్ థెరీసా ఆశ్రమంలో అల్లూరి సీతారామరాజు యూత్ వారి ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జయంతిని ఘనంగా నిర్వహించారు. నల్లమిల్లి సూర్యనారాయణరెడ్డి, సత్తి బాలు రెడ్డి అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి పిల్లలకు పంచిపెట్టారు. అల్లూరి సీతారామరాజు సేవా సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి దుళ్ళ వెంకటేశ్వర్లుని గ్రామ పెద్దలు ఘనంగా సత్కరించారు. డ్రాయింగ్, ఆట పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ కన్వీనర్ నడింపల్లి సుబ్బరాజు వర్మ, దండు సత్యనారాయణ రాజు, మల్లిడి రామిరెడ్డి, మల్లిడి చిట్టిరెడ్డి, కర్రి సత్తి రెడ్డి, దండు విజయరాజు, కిషోర్ మాస్టర్ తదితరులు పాల్గొన్నారు. వెదిరేశ్వరంలో జెడ్పీ ఉన్నత పాఠశాలలో అల్లూరి సీతారామరాజు జయంతిని ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు ఎం.వి. మురళీకృష్ణ, ఎస్.ఎం.సి చైర్మన్ మారే సుబ్బాయమ్మ, పి.ఈ.టి వై.ప్రసాద్, విద్యార్థులు గ్రామంలో ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# వనదుర్గమ్మ ఆలయంలో ఘనంగా చండీ హెూమం



**అన్నవరం, జులై 04 , ( ప్రభాతవార్త ) :**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం సత్యదేవుని రత్నగిరి పై కొలువైయున్న వనదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో శుక్రవారం చండీ హెూమము ఘనంగా నిర్వహించారు. ఉదయం 9 గం.లకు పండితులు విఘ్నేశ్వర పూజ,పుణ్యహ వాచనం,అమ్మవారికి మూల మంత్ర జపములు, సప్తసతి పారాయణ, మహాదాశీర్వచనం నిర్వహించారు. కళశ స్థాపన, మండపారాధన తదితర చండీహెూమ పూజలు అనంతరం ఉదయం 11 గంటలకు హెూమ గుండంలో పవిత్ర హెూమ ద్రవ్యాలు సమర్పించి హెూమానికి పూర్ణహుతి గావించారు. పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు మరియు ఆస్థాన వేదపండితులు, ఋత్విక బృందం తదితరులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి వీర్ల సుబ్బారావు దంపతులు, ఆలయ సిబ్బంది భక్తులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.


# ప్రతి ఇంటికి సురక్షిత తాగునీరు అందించడమే లక్ష్యం : ఎమ్మెల్యే గిడ్డి



## రూ. 4 కోట్లతో నిర్మించిన పైప్ లైన్ ప్రారంభం

**అంబాజీపేట , జులై 04 , ( ప్రభాతవార్త ) :**
జలజీవన్ మిషన్ పథకంలో ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత తగునీరు అందించేటమే లక్ష్యమని పి. గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. మాచవరం పంచాయతీ పరిధిలో రూ. 4.15 కోట్లతో నిర్మించిన సురక్షిత మంచినీటి కుళాయిలను ఎమ్మెల్యే సత్యనారాయణ మాచవరం గ్రామ సచివాలయం-4 వద్ద శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తీసుకున్న గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా రహదారుల నిర్మాణాలతో పాటు సురక్షిత తాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. పంచాయతీ పరిధిలోని పోతాయిలంకలో రూ. 92.50 లక్షలు, కోటివారి వారి అగ్రహారంలో రూ. 50 లక్షలు, నాగాబత్తులవారి పాలెంలో రూ. 90 లక్షలు, అంబాజీపేటలో రూ. 54.15 లక్షలు,మాచవరంలో రూ. 86.50 లక్షలతో పైప్ లైన్లు నిర్మించామని ఆర్డబ్ల్యూఎస్ జెఈ జి. జయశ్రీ తెలిపారు. అనంతరం మాచవరం గ్రామ సర్పంచి నాగాబత్తుల శాంత కుమారి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. అంతకుముందు ఎమ్మెల్యే సత్యనారాయణకు పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ టిడిపి కన్వీనర్ నామన రాంబాబు,ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్పిటిసి సభ్యురాలు బూడిద వరలక్ష్మి, ప్రతిపాదిత ఏయంసి చైర్మన్ చిట్టూరి శ్రీనివాస్, ఉప సర్పంచి మట్టపర్తి సాంబశివరావు, ఎంపిటిసిలు మట్టా పార్వతి, వాకపల్లి దొరబాబు, పంచాయతీ కార్యదర్శి కె.వి.వి. సత్యనారాయణ ,నాయకులు శిరిగినీడి వెంకటేశ్వరరావు, బొంతు పెదబాబు, గణపతి వీరరాఘవులు,దాసరి వీర వెంకట సత్యనారాయణ, మేడిది శ్రీనివాసరావు, కొర్లపాటి గోపి,మైపాల తాతాజీ,నాగాబత్తుల సుబ్బారావు, అరిగెల సూరిబాబు, దొమ్మేటి సాయికృష్ణ,అరిగెల బలరామమూర్తి,చిన్నం బాలవిజయరావు, రవణం రాము, చిటికెన నాని, కొప్పినీడి ఈశ్వరరావు, మేడిది శ్రీను, కుసుమ విజయ కుమారి తదితరులు పాల్గొన్నారు.

# జగ్గంపేటలో అద్వాన్నంగా జగనన్న కాలనీ కి వెళ్లే రోడ్డు



**జగ్గంపేట , జులై 04 , ( ప్రభాతవార్త ) :**
కాకినాడ జిల్లా జగ్గంపేటలో జగనన్న కాలనీ కి వెళ్లే రోడ్డు చాలా అద్వాన్నంగా,బురదమయంగా ఉన్నాయని జగ్గంపేట నియోజకవర్గం బహుజన్ సమాజ పార్టీ ఇంచార్జ్ మరియు కాకినాడ జిల్లా అడ్వైజర్ జుత్తుక నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం జగనన్న కాలనీని పర్యవేక్షించిన అయన ఈ సందర్భంగా మాట్లాడుతూ జగనన్న కాలనీ వాసులు రాకపోకలకు ఎంతో ఇబ్బంది పడుతున్నారని ఎన్నాళ్ళు ఈ అవస్థలు అని గగ్గోలు పెడుతున్నారని కాలనీవాసులు ఎటుపక్క నుంచి వెళ్లాలన్న వెళ్లడానికి సరైన రోడ్డు మార్గం లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పుడున్నటువంటి ఈ కూటమి ప్రభుత్వం ఎంతో గొప్పగా ఒక సంవత్సర పాలన లో ఎంతో సంక్షేమం చేసామని చెప్పుకుంటూ వస్తుందని మరి జగనన్న కాలనీ లో నివసిస్తున్న ప్రజల ఇబ్బందులు ఈ అధికారులకు మరియు నాయకులకు కనిపించలేదా అని వారు పడుతున్న ఇబ్బందులు మీకు కనబడటం లేదా అని ఈ సందర్భంగా అయన తెలియజేసారు.

# అల్లూరికి ఘన నివాళి



**అన్నవరం, జులై 04 , ( ప్రభాతవార్త ) :**
అన్నవరంలో అల్లూరి సీతారామ రాజు 128వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ అన్నవరం శ్రీ సత్యదేవా ఆధ్వర్యంలో గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద గల అల్లూరి విగ్రహానికి, పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా, లయన్స్ క్లబ్ సభ్యులు, సత్యదేవ జూనియర్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ డొంకాడ గిరి మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. స్వాతంత్ర్య సముపార్జనలో ఆయన కృషి శ్లాఘనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల అధ్యాపకులు, లయన్స్ క్లబ్ సెక్రటరీ పొన్నాడ సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# టీబీ వ్యాధిని నిర్లక్ష్యం చేయొద్దు : జిల్లా టీవీ వైద్యాధికారి రామానుజరావు



**అంబాజీపేట, జులై 04 , ( ప్రభాతవార్త ) :**
టీబీ వ్యాధి పట్ల రోగులు నిర్లక్ష్యం వహించకుండా మెరుగైన వైద్య సేవలు పొందాలని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా టీబీ వైద్యాధికారి ఎం.రామానుజ రావు తెలిపారు. టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ముక్కామల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో చిరతపూడిలో వైద్యురాలు కె.సుమప్రియ టీబీ వ్యాధి లక్షణాలుపై అవగాహణ సదస్సును శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా టీబీ ముక్త్ భారత్ కొరకు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోట బేబీరాణి,ఎస్టీఎల్ఎస్ జి.సర్వారాయుడు, ఎం ఎల్ హెచ్ పి రేష్మ, ఎఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

# ఘనంగా జేఎన్టీయూ 11వ స్నాతకోత్సవం..ముఖ్యఅతిథిగా పాల్గొన్న గవర్నర్ అబ్దుల్ నజీర్



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జులై 04 , ( ప్రభాతవార్త ) :**
కాకినాడ జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ పదకొండవ స్నాతకోత్సవనికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ విచ్చేశారు. కాకినాడ పోలీస్ పరేడ్ గ్రౌండ్ హెలిపాడ్ వద్ద జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ఎస్పీ బిందు మాధవ్, ఎంపీ సానా సతీష్ బాబు, శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు, పంతం నానాజీ పుష్పగుచ్ఛం అందజేసి సాదర స్వాగతం పలికారు. అనంతరం కాకినాడ జేఎన్టీయూకు చేరుకున్న గవర్నర్ పోలీసులు అతిథి గృహం వద్ద గౌరవ వందనం స్వీకరించారు. జేఎన్టీయూ పదకొండవ స్నాతకోత్సవం శుక్రవారం యూనివర్సిటీలోని అల్యూమినియం ఆడిటోరియంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. రాష్ట్ర గవర్నర్, యూనివర్సిటీ కులపతి ఎస్ అబ్దుల్ నజీర్ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలకు అమెరికాలోని బోస్టన్ గ్రూపు చైర్మన్ కోట సుబ్రహ్మణ్యం ముఖ్య అతిథిగా విచ్చేయగా ఆయనకు గౌరవ డాక్టరేట్ ను ప్రధానం చేశారు. స్నాతకోత్సవంలో ఉప కులపతి సి ఎస్ఆర్ కే ప్రసాద్, రెక్టార్ కె.వి రమణ, ఇంచార్జ్ రిజిస్టర్ వి రవీంద్రనాథ్, ఓ ఎస్ డి కోటేశ్వరరావు, డైరెక్టర్లు కళాశాల ప్రిన్సిపాల్ లు వేదికపై ఆసీనులయ్యారు. పిహెచ్డీ అవార్డు గ్రహీతలు, బంగారు పతకాలు సాధించిన విద్యార్థులను గవర్నర్ ప్రత్యేకంగా అభినందించారు. గవర్నర్ మాట్లాడుతూ యువత ధైర్యంగా విభిన్నంగా ఆలోచించాలని, సమస్యలను ఎదుర్కొని విజయ బావుటా ఎగురువేయాలన్నారు. ప్రస్తుతం విశ్వవిద్యాలయాలు క్వాంటమ్ కంప్యూటింగ్ టెక్నాలజీస్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, బయో టెక్నాలజీ, నానో టెక్నాలజీ ,అన్వేషణ ,పరిశోధన తాత్విక ఆలోచనలతో సాంకేతికతను మందుకు తీసుకువెళ్లాలన్నారు. సరికొత్త బోధన పద్ధతులతో డిజిటల్ ప్లాట్ ఫామ్ ను ఏర్పరచవలసి ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. క్వాంటమ్ మిషన్ వలన 2026 కల్లా ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని , పరిశోధకులు మరిన్ని ఆవిష్కరణలు చేపట్టాలని గవర్నర్ సూచించారు. ఉప కులపతి సి ఎస్ ఆర్ కే ప్రసాద్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయాలను ప్రపంచ వ్యాప్తంగా పోటీ తత్వంతో తీర్చిదిద్దాలని సాంకేతిక కార్యకలాపాలలో లోతైన పరివర్తనకు ధైర్యం అవసరమని పట్టభద్రులకు సూచించారు. అనంతరం ఉపకులపతి ప్రసాద్ గవర్నర్ను సాలువాతో సత్కరించి మెమెంటోను బహుకరించగా సెక్టార్ కె.వి రమణ వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, రాజ్ భవన్ అధికారులు, జేఎన్టీయూకే పాలకమండలి సభ్యులు, మాజీ ఉప కులపతులు, కళాశాల ప్రిన్సిపాల్ ,వైస్ ప్రిన్సిపాల్, విద్యావేత్తలు జిల్లా ఉన్నతాధికారులు ,అనుబంధ కళాశాలల ప్రిన్సిపాల్ ,పీహెచ్ అవార్డు గ్రహీతలు ,విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# చింతలూరు లో తడి చెత్త, పొడి చెత్త పై అవగాహన



**ప్రత్తిపాడు , జులై 04 , ( ప్రభాతవార్త ) :**
మండలంలోని చింతలూరు గ్రామంలో పారిశుధ్య పనులు మరియు ఎస్ డబ్ల్యు పి సి షెడ్ యాక్టివిటీస్ ను పరిశీలించిన ఎంపీడీవో ఎంవిఆర్ కుమార్ బాబు, డిప్యూటీ ఎంపీడీవో కాశీ విశ్వనాథ్ లు అలాగే గ్రామ ప్రజలకు తడిచెత్త, పొడిచెత్త పై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం కొబ్బరి కొబ్బరి మొక్కలు నాటి ఎరువులు కూడా వేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆర్ వి వి రమణ, పంద్రాడ రాము, జంకల పకీరు, తూము కొండబాబు, పోలనాటి భగవాన్, ఫీల్డ్ అసిస్టెంట్ నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు

# సీలింగ్ భూములను పేదలకు పంచాలి : పలివెల వీరబాబు



**సీతానగరం, జులై 04 , ( ప్రభాతవార్త ) :**
సీతానగరంలో శుక్రవారం సీపీఐ ఎంఎల్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబు ఆధ్వర్యంలో భారీ సమావేశం నిర్వహించారు. రాజు గారి గార్డెన్స్ లో జరిగిన ఈ కార్యక్రమానికి పార్టీ వ్యవసాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెగిపాటి అర్జునరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అల్లూరి సీతారామరాజు 128వ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అర్జునరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని, మిగిలి ఉన్న భూములను నిరుపేదలకు పంచాలని ఆయన డిమాండ్ చేశారు. పలివెల మాట్లాడుతూ మండల వ్యాప్తంగా సుమారు నాలుగు వేల ఎకరాల సీలింగ్ భూములు కొద్దిమంది భూస్వాముల చేతుల్లో ఉన్నాయని, వాటిని పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై త్వరలోనే జిల్లా కలెక్టర్ ను కలిసి వినతిపత్రం అందజేస్తామని తెలిపారు. అలాగే, మండలం వ్యాప్తంగా రోడ్లు చాలా అధ్వానంగా ఉన్నాయని, వాటిని త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ పార్టీ నాయకులు సిద్దె నాగరాజు, నంద మూరి చిట్టిస్వామి, పలివేల జ్యోతి, నాళం లక్ష్మణ రావు, పలివెల లోకేష్, కడిదేల రాధ,కురుకురి కృపమ్మ, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా అల్లూరి 128 వ జయంతి



**అంబాజీపేట , జులై 04 , ( ప్రభాతవార్త ) :**
స్వతంత్ర పోరాటయోధుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 128వ జయంతిని అంబాజీపేట మండలంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బిజెపి మండల శాఖ అధ్యక్షుడు కముజు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మొసలపల్లిలో అల్లూరి నిలువెత్తు విగ్రహానికి పూలమాలవేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన విశ్రాంత ఉద్యోగి దంతులూరి రామవర్మ బిజెపిలో చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు అయ్యాజీ వేమా కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లా పవన్ కుమార్,అసెంబ్లీ కన్వీనర్ చీకురుమెల్లి వెంకటేశ్వరరావు, జిల్లా జనరల్ సెక్రెటరీ గనిశెట్టి వెంకటేశ్వరరావు,జిల్లా ఉపాధ్యక్షులు చెరుకూరి గోపాలకృష్ణ,కనకరాజు గన్నోతి, గోవిందరావు, డివిఎస్ రాజు పాల్గొన్నారు.అలాగే కె. పెదపూడిలో గుంటూరి మురళి కృష్ణంరాజు ఆధ్వర్యంలో అల్లూరి జయంతిని ఘనంగానే నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సత్తిరాజు, జి.వెంకటపతిరాజు, టి.జమ్మి, వి.సీమరాజు, టి.గౌతమ్ లు పాల్గొన్నారు.

# భూ సేకరణ పురగతి పై కలెక్టర్ సమీక్ష

**కోనసీమ బ్యూరో, జులై 04 , ( ప్రభాతవార్త ) :**
కోటిపల్లి- నరసాపురం రైల్వే లైన్, ఎలైన్మెంట్ నరసాపురం బైపాస్ జాతీయ రహదారి ఏర్పాటుకు సంబంధించి ఇప్పటివరకు సేకరించిన భూముల సరిహద్దులలో ఫెన్సింగు లేదా స్తంభాలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ రైల్వే, జాతీయ రహదారుల భవనాలు శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు రైల్వే లైన్ మరియు నరసాపురం బైపాస్ రోడ్డు భూసేకరణ పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఇప్పటి వరకు రైతుల నుండి సేకరించి రైల్వే రహ దారులు భవనాల శాఖకు అప్పగించిన భూముల సరిహద్దుల లో ఫెన్సింగ్ లేదా స్తంభాలను ఏర్పాటు చేయాలని సూచించారు. రైల్వే జాతీయ రహదారులు, రెవెన్యూ అధికారులతో భూసేకరణ లో సాధించిన పురోగతిపై సమీక్షించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిశాంతి ఆర్డీవో లు పి శ్రీకర్ కే మాధవి డి అఖిల జాతీయ రహదా రులు & భవనాల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూ టివ్ ఇంజనీర్ టి నిక్కి క్రేజీ భూసేకరణ సూప రింటెండెంట్ ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

# వంగవీటి ఆశయ సాధనకు కృషి చేయాలి : ఎమ్మెల్యే గిడ్డి



**అంబాజీపేట, జులై 04 , ( ప్రభాతవార్త ) :**
బడుగు,బలహీన వర్గాల ప్రజల ఆశాజ్యోతి, కాపు నాయకులు వంగవీటి మోహనరంగా ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే గిడ్డి సత్య నారాయణ అన్నారు. మోహన్ రంగా 78వ జయంతిని అంబాజీపేట మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక కొర్లపాటి వారిపాలెం కాపు యువత ఆధ్వర్యంలో అంబాజీపేట జెడ్పీ హైస్కూలు ఎదురుగా ఉన్న మోహన్ రంగా విగ్రహానికి ఎమ్మెల్యే గిడ్డి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అలాగే మాచవరం గ్రామదేవత శ్రీ ఇటికాలమ్మ అమ్మవారి ఆలయం సమీపంలో మోహన్ రంగా విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలవేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా శిరిగినీడి వెంకటేశ్వర రావు,గణపతి వీరరాఘవులు,కొర్లపాటి గోపి, దాసరి వీర వెంకట సత్యనారాయణ,బొంతు పెదబాబు, మైపాల తాతాజీ,పత్తి దత్తుడు,దొమ్మేటి సాయికృష్ణ, అరిగెల సూరిబాబులు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 80వ దశకంలో మోహనరంగా రాజకీయంగా పెనుమార్పులు తీసుకువచ్చారన్నారు. పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు తన సేవా దృక్పథంతో చేరువయ్యారన్నారు. ప్రజా పోరాటంలో అసువులు బాసిన మహనీయుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు,ప్రతిపాదిత ఏఎంసీ చైర్మన్ చిట్టూరి శ్రీనివాస్,కొర్లపాటి డిల్లీ, సుంకర నాయుడు, గూడాల ఫణి,రవణం రాము, వాసంశెట్టి కుమార్, కొప్పినీడి ఈశ్వరరావు, రవణం విజయ్, సూదాబత్తుల రమేష్,వీరా వీరబాబు, శిరగం జగత్, మేడిద శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# జ్వరాలతో వణుకుతున్న రాఘవపట్నం

**రౌతులపూడి, జులై 04 , ( ప్రభాతవార్త ) :**
మండలం లోని ఉప ప్రణాళిక ప్రాంతానికి చెందిన రాఘవపట్నం జ్వరాలతో వణుకుతుంది. ప్రతి ఇంట్లోనూ ఒకరిద్దరూ జ్వరాలతో బాధపడుతున్నారు. చికెన్ గునియా వంటి లక్షణాలు కలిగి నడపలేని స్థితిలో ఉంటున్నారని మాజీ జెడ్పిటిసి చెన్నాడ సత్తిబాబు తెలిపారు. మండల కేంద్రమైన రౌతులపూడి లోని ప్రైవేటు ఆస్పత్రుల లో జ్వర పీడితులు వైద్యం పొందు తున్నారు. గ్రామంలో పారిశుద్ధ్యన్ని గ్రామపం చాయతీ కార్యదర్శి పట్టించుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో జ్వరాలు ఉన్న కనీసం బ్లీచింగ్ కూడా చల్లించలేదన్నారు. ఇక్కడ ఆన్లైన్ నెట్వర్క్ లేకపోవడంతో గ్రామ సచివాలయ ఉద్యోగులు అంతంత మాత్రంగానే హాజరవుతున్నారని ఆయన వెల్లడించారు.

# మామిడికుదురులో రంగా జయంతి వేడుకలు



**మామిడికుదురు, జులై 04 , ( ప్రభాతవార్త ) :** మామిడికుదురు మండలం బి.దొడ్డవరం గ్రామంలో కీర్తిశేషులు వంగవీటి మోహన్ రంగ 78వ జయంతి కార్యక్రమాన్ని మామిడికుదురు మండల శాఖ అధ్యక్షుడు అప్పన రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ నాయకులు వంగవీటి మోహన రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు నీతి పూడి బాల సత్యనారాయణ సీనియర్ కాంగ్రెస్ నాయకులు వాకపల్లి రాంబాబు,బొంతు గంగాజలం,వానరాశి దుర్గారావు,వారణాసి దొరబాబు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా "అల్లూరి " 128వ జయంతి వేడుకలు



**ఆత్రేయపురం, జులై 04 , ( ప్రభాతవార్త ) :** అల్లూరి సీతారామ రాజు 128వ జయంతి ఆత్రేయపురం మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అల్లూరి చిత్రపటానికి ఎంపిడివో బి.కె.ఎస్.ఎస్.వెంకట రామన్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరి సీతారామ రాజు స్వాతంత్రోద్యమ సమయంలో చేసిన పోరాటం యువతకు స్పూర్తి అని తెలిపారు. అలాగే మహాత్మా గాంధీ కళాశాలలో విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా విద్యాసంస్థల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ పి.ఎస్ రాజు అల్లూరిసీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు సీతారామరాజు మనందరికీ స్పూర్తి అని ఆయన స్వాతంత్రం కోసం ప్రాణ త్యాగం చేసిన మహా వ్యక్తి అని ఆయన ధైర్య సాహసాలు విద్యార్థులందరూ ఒక స్పూర్తిగా తీసుకుని ఆ మహనీయుని బాటలో పయనించాలని విద్యార్థులకు సూచించారు. మండలంలోని ఉచ్చిలి, వసంతవాడ, తాడిపూడి, ఆత్రేయపురం గ్రామాలలో విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వీరత్వం,పోరాటతత్వం కలిగిన స్వాతంత్ర సమరయోధులు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా అత్రేయపురం అల్లూరి సీతారామరాజు పార్కు లో ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి . అనంతరం ఆత్రేయపురం రైతు భవనం దగ్గర ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి , నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీ బి వెంకటేశ్వరరావు హెడ్మాస్టర్ శ్రీ ఆర్ మురళీకృష్ణ ఉపాధ్యాయులు ఎస్ ఎన్ వి ఎస్ సత్యవతి లక్ష్మి అనిత శ్రీ దుర్గారావు వ్యాయామ ఉపాధ్యాయులు ఎన్ రవిరాజు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు ఈ కార్యక్రమములో డిప్యూటి ఎంపిడిఓ శ్రీ డి.చిన అబ్బులు, మండల పరిషత్ పరిపాలనాధికారి శ్రీ వి.రామ స్వరూప్, సీనియర్ సహాయకులు పి.అనిల్ కుమార్, జూనియర్ సహాయకులు ఆర్.ఎస్. ప్రత్యూష, టైపిస్ట్ పి.వి.ఎస్.ఆర్.సి.హెచ్.పురుషోత్తమ రావు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# బైక్ పై గంజాయి తరలిస్తున్న ముగ్గురు యువకులు అరెస్ట్..14 మోటార్ సైకిళ్లు స్వాధీనం

## మీడియాకు వివరాలు వెల్లడించిన నార్త్ జోన్ డిఎస్పి



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జులై 04 , ( ప్రభాతవార్త ) :** గత కొంత కాలంగా గోకవరం మండలం, కొత్తపల్లి మరియు గోకవరం గ్రామానికి చెందిన కొంతమంది యువకులు చెడు వ్యసనాలికి భానిసయ్యి వారు రాజమహేంద్రవరం పరిసర ప్రాంతాలకు చెందిన కొంత మంది యువకులతో జతకలిసి , గంజాయీ కోసం ఇళ్ళ బయట పార్కింగ్ చేసిన ఖరీదు అయిన స్పోర్ట్స్ మోటార్ సైకిల్ లను దొంగతనాలు చేస్తూ ఆ చోరి చేసిన వాహనా లను ఏజెన్సీ లో గంజాయి కి మారకం చేస్తూ ఆ గంజాయి ని సేవిస్తున్నారు. శుక్రవారం గోకవరంఎస్. ఐ వారి సిబ్బంది తో గోకవరం శివారు కొతపల్లి రోడ్ లో గల బాపనమ్మ తల్లి గుడి దగ్గరలో వాహన తనిఖీ చేస్తుండగా కొత్తపల్లి నుంచి గోకవరం వైపు 2 మోటార్ సైకిల్ పై వస్తున్న 4గురు యువకులను ఆపడానికి ప్రయత్నించగా అంతట వారు తప్పించుకుని పారిపోవడానికి ప్రయత్నిచగా గోకవరం ఎస్. ఐ వారి సిబ్బంది సహాయంతో వారిని చుట్టి ముట్టి రెండు మోటార్ సైకిల్ ను ముగ్గురు వ్యక్తులను పట్టుకున్నారు. వారిలో ఒక వ్యక్తి అచట నుండి పారిపోయినాడు. దొరికిన వారి వద్ద నుండి 2 మోటార్ సైకిల్ ను అక్రమ రవాణా చేస్తున్న14 కేజీల గంజాయిని గోకవరం పోలీసులు స్వాధీనపరుచుకుని, వారిని విచారిం చగా వారు దొంగతనం చేసి కామరాజుపేట శివారు ఫారెస్ట్ చెక్ పోస్ట్ పక్కన వాటర్ పైపు లైను బ్రిడ్జి క్రింద దాచి ఉంచిన 14 మోటార్ సైకిల్ లను స్వాదినపరుచుకుని వారి పై కేసు నమోదు చేశారు. వారు దొంగతనం చేసిన మోటార్ సైకిల్ ల గురుంచి విచారణలో తెలియాల్సి ఉందని డిఎస్పి వై శ్రీకాంత్ తెలిపారు.

# కాకినాడ జేఎన్టీయూ 11వ స్నాతకోత్సవంలో పాల్గొన్న గవర్నర్



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాబ్యూం, జులై 04 , ( ప్రభాతవార్త ) :** శుక్రవారం ఉదయం విజయవాడ గన్నవరం ఎయిర్ పోర్ట్ నుంచి బయలుదేరిన రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్, కాకినాడ పోలీసు పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ కు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, ఎస్పీ జి.బిందు మాధవ్, కాకినాడ కమిషనర్ భావన, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా,ఎంపీ సానా సతీష్ బాబు, ఎమ్మెల్సీలు కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖరం, జేఎన్టీయూ వీసీ డా.సీఎస్ఆర్కే.ప్రసాద్, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, రాష్ట్ర రెడ్ క్రాస్ చైర్మన్ వైడీ రామారావు, ఏఎస్పీ మానిష్ పాటిల్ దేవరాజ్, ట్రైనీ కలెక్టర్ మానీషా, కాకినాడ ఆర్డీవో ఎస్ మల్లి బాబు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన జేఎన్టీయూ అతిథి గృహానికి చేరుకున్నారు. అనంతరం యూనివర్సిటీ అలుమినీ హాలులో జెఎన్టీయు-కాకినాడ 11వ స్నాతకోత్సవంలో గవర్నర్ పాల్గొన్నారు.

# భక్తుల సౌకర్యార్థం సెల్ ఫోన్లు , లగేజీ బ్యాగులు, పాదరక్షలు , భద్రపరిచేందుకు బహిరంగ వేలం



**ఆత్రేయపురం, జులై 04 , ( ప్రభాతవార్త ) :** కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శుక్రవారం భక్తుల సౌకర్యార్థం సెల్ ఫోన్లు , లగేజీ బ్యాగులు, పాదరక్షలు , భద్రపరిచేందుకు బహిరంగ వేలం నిర్వహించారు.ఆలయ డిప్యూటీ కమీషనర్, కార్యనిర్వాహణాధికారి, నల్లం సూర్య చక్రధరరావు ,దేవస్థానం అధికారులు, గ్రామస్తులు పాట దారుల సమక్షంలో . సెల్ ఫోన్లు, వేలం నిర్వహించగా ఆత్రేయపురానికి చెందిన చావ్వాకుల లక్ష్మీ ప్రసన్న రూ, 62 లక్షలకు పాట దక్కించుకున్నారు. అలాగే లగేజ్ భద్రపరచుటకు వేలం నిర్వహించగా సిద్ధాంతానికి చెందిన గాజుల దుర్గారావు. 5 లక్షలకు . అలాగే పాదరక్షలు భద్రపరిచేందుకు వేలం నిర్వహించగా తెలంగాణ సూర్యాపేటకి చెందిన కె.శ్రీనివాసరావు రూ.6 లక్షల 666లకి పాట దక్కించుకున్నారు .

# జగ్గంపేటలో ఘనంగా రోశయ్య జన్మదిన వేడుకలు



**జగ్గంపేట, జులై 04 , ( ప్రభాతవార్త ) :** రాజకీయ నాయకుడికిగా అన్ని పార్టీలకు చెందిన నాయకులు, అన్ని వర్గాల నాయకులకు ఆదరాభిమానాలు చూరగొన్న గొప్ప నేత కొణిజేటి రోశయ్య అని జగ్గంపేట ఆర్యవైశ్య సేవా సంఘం అధ్యక్షులు, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) అన్నారు. స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ కొనిజేటి రోశయ్య జయంతి వేడుకలు జగ్గంపేట ఆర్యవైశ్య సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అనంతరం కొండబాబు మాట్లాడుతూ శ్రమపడే తత్వం, ఆర్థిక క్రమశిక్షణ, పట్టుదలతో పని చేయటం రోశయ్య వ్యక్తిత్వమని ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు ఆర్థిక మంత్రిగా 16 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన ఏకైక వ్యక్తి రోశయ్య అని ఆర్థికంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారని ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పద్మ ఇండస్ట్రీస్ అధినేత కంచర్ల శ్రీనివాస్, వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ మానేపల్లి బంగారాజు, వి నాగసత్య, కంచర్ల బాబు, నమశ్శివాయ, వీర్రాజు గుప్తా, పొట్టి రాజేష్, రామానుజ, తాతబాబు, సాయిబాబు, బోండా నూకబాబు, ఆర్యవైశ్య ప్రముఖుల అదిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పోరాటాల స్పూర్తిని ప్రతి ఒక్కరు అవలంబించుకోవాలి : సామాజిక కార్యకర్త మేకల కృష్ణ



**శంఖవరం, జులై 04 , ( ప్రభాతవార్త ) :** గిరిజనుల ఆశాజ్యోతి మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పోరాటాల స్ఫూర్తిని ప్రతి ఒక్కరు అవలంబించుకోవాలని విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు మార్గాన్ని తీసుకోవడమే శిరోధార్యమని సామాజిక కార్యకర్త మేకల కృష్ణ అన్నారు. మండల కేంద్రం శంఖవరంలో అల్లూరి 128వ జయంతిని పురష్కరించుకుని స్థానిక సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయ సమీపంలో గల అల్లూరి విగ్రహానికి మేకల కృష్ణ, స్థానికులు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పిం చి, స్వీట్లు పంపిణీ చేసారు. ఈ సంధర్భంగా కృష్ణ మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాట సమయంలో అల్లూరి శంఖవరంలో బస చేయడం శంఖవరం ప్రజల అదృష్ట మన్నారు. నాడు దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన భారతీయులపై బ్రిటీషు పాలకులు ఎన్నో అక్రమ కేసులు పెడుతూ, జైళ్ళో పెడుతూ, ఎంతోమందిని చంపారన్నారు. వీటిని ప్రతిఘటించి అల్లూరి బ్రిటీషు పాలకులపై విరోచిత పోరాటం సాగించారన్నారు. బ్రిటీషు పాలన పోయినప్పటికీ అధికారుల్లో ప్రజలపై గాని, ప్రజా సమస్యలపై గాని స్పందించే గుణం లేకపోగా, బ్రిటీషు వారి లక్షణాలు పోలేదని దీని ద్వారా నిరూపితమవుతుందన్నారు. అల్లూరి స్ఫూర్తితో అధిక లోడుతో వెళ్తున్న టిప్పర్లపై త్వరలోనే ప్రజాబలంతో శాంతియుత పోరాటానికి సిద్ధపడుచున్నా మన్నారు. కార్యక్రమంలో కొల్లుబోయిన రాజు, బొమ్మిడి సత్తిబాబు, బొర్రా సత్యనారాయణ, కొల్లుబోయిన భగవాన్, నూరకాసుల నాగేశ్వరరావు, మేకల అశోక్, బొర్రా సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ ఎంపిడివో గా డి. చిన్నఅబ్బులు



**ఆత్రేయపురం, జులై 04 , ( ప్రభాతవార్త )** ఆత్రేయపురం మండలం డిప్యూటీ ఎంపిడివో గా డి. చిన్నఅబ్బులు శుక్రవారం విధుల్లో జాయిన్ అయ్యారు. అల్లూరి జిల్లా, అడ్డతీగల మండలం నుండి బదిలీపై వచ్చిన అయన కు ఎంపిడివో బి.కె. ఎస్.ఎస్.వెంకట రామన్, మండలంలోని పంచాయతీ కార్యదర్శులు ఆయనకు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపిడివో చిన అబ్బులు మాట్లాడుతూ మండల అభివృద్ధికి సమర్ధవంతంగా సేవలు అందిస్తానని తెలియజేశారు.

# అధిక లోడు టిప్పర్ల తనిఖీ చేసిన అన్నవరం ఎస్సై..ఏడు వాహనాలు పై కేసు లు నమోదు



**శంఖవరం , జులై 04 , ( ప్రభాతవార్త ) :** శంఖవరం మీదుగా వెళ్ళుచున్న టిప్పర్లను ఉదయం నుండి రాత్రి వరకు అన్నవరం ఎస్సై శ్రీహరి బాబు విస్తృతంగా తనికీలు చేపట్టారు. ఇటీవల కాలంలో రౌతులపూడి నుండి శంఖవరం మీదుగా కత్తిపూడి వరకు విస్తృతంగా తిరుగుచున్న టిప్పర్ల వల్ల తరచూ ప్రమాదాలకు జరుగుచుండడంతో ప్రజలు, విధ్యార్థులు, వాహన చోదకులు భయభ్రాంతులకు గురవుచున్న విషయం విధితమే. దీనితో ప్రజల్లో రోజు రోజుకు ఆగ్రహావేశాలు పెరుగుచుండగా, మరో పక్క సామాజిక కార్యకర్త మేకల కృష్ణ గ్రామీణ ప్రాంత రోడ్లలో టిప్పర్ల రాకపోకలను నిలుపుదల చేయాలని పోరాడుచున్నాడు. ఈ నేపధ్యంలోనే అన్నవరం ఎస్సై శ్రీహరి బాబు ఎన్నడూ లేని విధంగా శుక్రవారం ఉదయం నుండి తనికీలు చేపట్టడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఎస్సై చేపట్టిన తనికీల్లో ఓవర్ లోడు, మితిమీరిన వేగం, ప్రజలకు ఇబ్బంది కలిగించే రీతిలో తిరుగుచున్న 7 టిప్పర్లను గుర్తించి కేసులు నమోదు చేసారు. వీటిని శనివారం ఉదయం కోర్టులో హాజరు పరుస్తామని ఎస్సై శ్రీహరి బాబు తెలిపారు.

# పారిశుద్ధ్యం -ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి : ఎమ్మెల్యే నానాజీ



**కాకినాడ రూరల్, జులై 04 , ( ప్రభాతవార్త ) :** వర్షాకాలం సమీపించడంతో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాలలో పారిశుధ్యం, ప్రజల ఆరోగ్యాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు పంతం నానాజీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కాకినాడ రూరల్ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ నందిపాటి అనంతలక్ష్మి అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సాధారణ సమావేశానికి ఎమ్మెల్యే నానాజీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే నానాజీ మాట్లాడుతూ గ్రామాలలోని మౌలిక సదుపాయాలు రూపకల్పనకు 2025-2026 వార్షిక బడ్జెట్ పై ప్రణాళికలు సిద్ధం చేసుకుని ముందుకు వెళ్లాలని అధికారులకు సూచించారు. రూరల్ నియోజకవర్గం లో మద్యం బెల్టు షాపుల రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని ఎక్సైజ్ ప్రొహిబిషన్ అధికారులను ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు.వైసీపీ పాలనలో విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని నానాజీ అన్నారు. ఈ సమావేశంలో ఎండిఓ పసుపులేటి సతీష్ మాటాడుతూ ప్రజా సమస్యలను సంబంధిత అధికారు లతో మాట్లాడి తక్షణం పరిష్కరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యుడు నురుకుర్తి రామకృష్ణ, వైస్ ఎంపీపీ వీరిషా, సర్పంచులు, ఎంపీటీసీలు మండల స్థాయి అధికారులు, ఈవోపీఆర్టి రామాంజనేయులు, ఏవో గుత్తుల భీమశంకరం మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

# మేజర్ డ్రైనేజీ లో పూడికతీత,సిల్ట్ తొలగింపు



**కాకినాడ రూరల్, జులై 04 , ( ప్రభాతవార్త ) :** మండలం లో సర్పవరం గ్రామంలో మెయిన్ రోడ్డు మేజర్ డ్రైనేజీ లోపూడిక తీత, సిల్ట్ తొలగింపు పనులను ఉదయం పంచాయతీ కార్యదర్శి పబ్బినీడి శ్రీనివాస్ పర్యవేక్షించారు. స్థానిక ఎమ్మెల్యే నానాజీ ఆదేశాల మేరకు గ్రామాలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా, టైఫాయిడ్,కలరా,మలేరియా బారిన పడకుండా దోమల లర్వా పై మందులు పిచికారి చేయించారు. గ్రామం లోని ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్లాస్టిక్ వ్యర్థాలను ,చెత్తను రోడ్లపై వేయకుండా పారిశుధ్య కార్మికులకు సహకరిం చాలని ప్రజలను కోరారు.

# అధికార పార్టీకి చెందిన ఒక వ్యక్తి నిబంధనలకు విరుద్ధంగా పలు అక్రమాలు

## - గ్రామపంచాయతీలో జరుగుతున్న అవకతవకలపై కలెక్టర్ కి పిర్యాదు చేసినసర్పంచ్,వార్డు మెంబర్లు



**ఆత్రేయపురం, జులై 04 , ( ప్రభాతవార్త ) :** నిబంధనలకు విరుద్ధంగా పలు అక్రమాలు అన్యాయలకు అధికార పార్టీకి చెందిన ఒక వ్యక్తి పాల్పడుతున్నారని జిల్లా కలెక్టర్ రవిరాల మహేష్ కుమార్ కి ఆత్రేయపురం గ్రామ సర్పంచ్ గెడ్డం సుధ, వార్డు మెంబర్లు పిర్యాదు చేశారు. దీని పై శుక్రవారం జిల్లా అధికారులు డి ఎల్ పి ఓ రాజు, విచారణ జరిపారు. మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ఈ విచారణలో గ్రామ సర్పంచ్ గెడ్డం సుధా వార్డు మెంబర్లు పంచాయతీలో జరుగుతున్న అవకతవకలపై అధికారులకు వివరించారు. గ్రామ పంచాయతీ తీర్మానం లేకుండా ఇంజనీరింగ్ అధికారులు ఎస్టిమేట్ లు తయారు చేయడంతో పాటు 46 లక్షల రూపాయల వరకు పనులు చేపట్టడంపై గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ ముదునూరి విష్ణుకుమార్ రాజు పాలకవర్గం సభ్యులు కె రమణ, యాలంగి చిన్న సత్యనారాయణ, వి శిరీష, ఎం రాజంరాజు, రామకృష్ణంరాజు, ఆర్ జానీలు, గత నెల 23న జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ కు గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన విచారణలో గ్రామ సర్పంచ్ గెడ్డం సుధ, వార్డు సభ్యులు అధికారులకు పాలకవర్గం ప్రమేయం లేకుండా జరుగుతున్న అక్రమాల పైన పనులు చేపట్టడం పైన ఇంజనీరింగ్ అధికారులు పంచాయతీ తీర్మానానికి విరుద్ధంగా ఎస్టిమేట్లు తయారు చేయడం క్వాలిటీ కంట్రోల్ అధికారులు నాణ్యత ప్రమాణాలు సరిచూడకపోవడం తదితర అవకతవకలు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. విచారణలో గ్రామ సర్పంచ్ వార్డ్ మెంబర్లు తీసుకొచ్చిన అంశాలపై నివేదికను జిల్లా పంచాయతీ అధికారికి అందిస్తామని అధికారులు తెలిపారు విచారణలో గ్రామ కార్యదర్శి శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు



**రౌతులపూడి, జులై 04 , ( ప్రభాతవార్త ) :** విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు అని ఆదివాసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గంటి మళ్ల సత్తిబాబు అన్నారు. శుక్రవారం అల్లూరి సీతారామరాజు 128వ జయంతి సందర్భంగా మండలంలోని గుమ్మ రేగుల సెంటర్ ల్లో ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు ఆశయాల సాధన కోసం, హక్కులు బాధ్యతలు గురించి వాటికి అనుగుణంగా మనందరం ప్రయత్నం చేయాలని అందరూ కలిసికట్టుగా ఉండాలన్నారు. వర్ధంతిని అధికారకంగా గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రైతుకూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వరహాలు, గు మ్మ రేగుల పంచాయతీ సెక్రెటరీ,గంటి మళ్ళ రాజబాబు, ఎంపీడీఓ ఆఫీస్ లోవరాజు, చె న్నాడ దేవుడు,బచ్చల రమణతదితరులు పాల్గొన్నారు.

# పి. వేమవరంలో యువకుడు హత్య

**సామర్లకోట, జులై 04 , ( ప్రభాతవార్త ) :** సామర్లకోట మండలంలోని పి.వేమవరం గ్రామంలో నొక్కు కిరణ్ కార్తీక్ (19)హత్య చేయబడ్డాడు. ఈ విషయం శుక్రవారం వెలుగులోకి వచ్చింది. సామర్లకోట పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం కిరణ్ కార్తీక్ జూన్ 24 తేదీ నుండి కనబడడం లేదని సామర్లకోట పోలీస్ స్టేషన్ నందు జూన్ 27వ తేదీన కిరణ్ కార్తీక్ తల్లిదండ్రులు సామర్లకోట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని, పోలీసులు దర్యాప్తు చేపట్టగా కిరణ్ కార్తీక్ ని హత్య చేసిన యువకులు పి. వేమవరం విఆర్ఓ ద్వారా సామర్లకోట పోలీస్ స్టేషన్లో లొంగు పోయారని తెలియజేశారు. నిందితులు పోలీసులకు ఇచ్చిన సమాచారం మేరకు నిందితులు 24వ తేదీన రాత్రి బ్రహ్మానందపురం గ్రామంలో జగనన్న లేఅవుట్లో కిరణ్ కార్తీక్ ని హత్య చేసి పూడ్చినట్లు తెలియజేశారు. ఈ హత్యకు సంబంధించిన వివరాలు సామర్లకోట సీఐ కృష్ణ భగవాన్, ఎస్సై రమేష్, మూర్తి, సామర్లకోట ఎమ్మార్వో చంద్రశేఖర్ రెడ్డి సమక్షంలో సంఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలను సామర్లకోట ఎస్ హెచ్ ఓ తెలియజేశారు.

అదే గ్రామానికి చెందిన నూకలకంటి కృష్ణ ప్రసాద్ అనే యువకుడు హైదరాబాదు నుంచి పి.రామవరం వచ్చినట్లు తన చెల్లెలితో చనువుగా కిరణ్ కార్తీక్ ఉన్నట్లు అనుమానించి తన చెల్లెలును అడగ్గా ఫోన్ చేస్తున్నాడని తెలియజేసింది

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408.
RNI No.64863/96,"Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# వయసుకు తగ్గ సమాధానం చెప్పాలి



**తల్లులకు చిన్న పిల్లలు అమ్మా నేనెక్కడి నుంచి వచ్చాను నీ పొట్టలో ఎందుకు ఉన్నానంటూ అడుగుతారు. ఊహించని ఈ ప్రశ్నలకు ఏం చెప్పాలో అర్థం కాదు. ఈ సందర్భం దాదాపు ప్రతి తల్లికీ ఎదురవుతుంది. ఇబ్బందిగా ఉన్నా వారి వయసుకు తగ్గ సమాధానం చెప్పాల్సిందే అంటున్నారు నిపుణులు.**

పిల్లలకు తమకెదురయ్యే ప్రతీదీ కొత్తగా, వింతగా కనిపిస్తుంది. సందేహాలెన్నో వస్తుంటాయి. వారడిగే ప్రతి ప్రశ్నకూ సమాధానం తెలిస్తేనే తృప్తి పడతారు. లేదంటే వారికి సమాధానం చెప్పాల్సిందే.. ఆ ప్రశ్నకు మరో ప్రశ్న వారి మెదడులో చేరి అయోమయానికి గురవుతారు. అందుకే ఎప్పటికప్పుడు వారి సందేహాలను తీర్చాల్సిందే. అవి వారి పాఠ్యాంశాలు, కథలు, వాటిలోని పాత్రలు, అంతరిక్షం, ఆహారం, ఆటలువంటివి మాత్రమే అయితే ఇబ్బంది లేదు. మరికొంత ముందుకెళ్లి వారి పుట్టుక గురించి, గర్భధారణ వంటివి ప్రశ్నిస్తే మాత్రం ఇబ్బంది అవుతుంది. ఆ వయసులో వారికి అవసరంలేనివి అడుగుతున్నరని కోప్పడి వాళ్ల నోరు మూయించొచ్చు. అయితే ఆ సందేహం వారి మనసు నుంచి దూరం కాదు. అది పెరిగి పెద్దదవుతుంది.

**ఎలా చెప్పాలంటే...** ఏడెనిమిదేళ్లలోపు చిన్నారులకైతే ఏదైనా కథ రూపంలో సమాధానమివ్వాలి. మరొకసారి మరింత సమాచారం చెబుతానని అక్కడితో సంభాషణను పూర్తిచేయొచ్చు. ఎనిమిదేళ్లు దాటిని ఆడపిల్లలకు సమాధానం తప్పనిసరి. కొన్ని విషయాలు అర్థం చేసుకోగలుగుతారు. విసుక్కోకుండా మృదువుగా వారికి కావాల్సినంత మేరకు సమాచారాన్నివ్వొచ్చు. అమ్మ గర్భంలో బిడ్డ ఎదుగుదల గురించి వివరించాలి. మరింత అవగాహన తెచ్చుకొనే వయసైతే ప్రసవం గురించీ వివరించొచ్చు.

**చనిపోవడమంటే చెప్పాలి..** అమ్మమ్మ, నాయినమ్మ, జేజమ్మ ఎందుకు చనిపోయారని, వారెక్కడికి వెళ్లారని కొందరు పిల్లలకు సందేహాలొస్తుంటాయి. పదేళ్లవారికైతే జీవితంలో చివరగా వచ్చేమృతువు గురించి మృదువుగా వివరించాలి. అంతకన్నా చిన్నపిల్లలను దేవుడి దగ్గరకెళ్లారని చెప్పి మరిపించొచ్చు. అలానే, అన్నయ్యకన్నా నేనెందుకు భిన్నంగా ఉన్నాననే సందేహం ఆడపిల్లలకొస్తుంది. ప్రతి ఒక్కరి శరీరానికి ప్రత్యేకత ఉందని చెప్పాలి. ఆడపిల్లల్లో ఆయా వయసుకు తగినట్లు శారీరకపరమైన మార్పులెలా వస్తాయో అవగాహన కలిగించాలి. పరిశుభ్రత ప్రాముఖ్యతనూ చెప్పి పాటించేలా చేయాలి. ఇవన్నీ పిల్లల్లో శారీరకంగా ఆరోగ్యాన్నే కాకుండా మానసిక పరిపక్వతనూ పెంచుతాయి. □

# వైద్యంతో పాటు చదువు చెపుతూ..

**అదో ప్రాంగణం.. వరుసగా కుర్చీల్లో కూర్చొని శ్రద్ధగా పుస్తకాలు చదువుతున్నారంతా అలాగని అదేమీ విద్యాలయం కాదు, లైబ్రరీ అంతకన్నాకాదు. ఆసుపత్రి! పాఠకులంతా వైద్యం కోసం వచ్చినవాళ్లు! ఇదంతా ఏంటంటే డాక్టర్ సయ్యద్ రుబీనా గురించి తెలుసుకోవాల్సిందే !**




అది హనుమకొండ జిల్లా, భీమదేవరపల్లి మండలం, వంగరలోని ప్రభుత్వాసుపత్రి మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు స్వగ్రామం అక్కడే సేవలందిస్తున్నారు. నాన్న అబ్దుల్ వహీద్‌ఖాన్, అమ్మ బదురున్నీసా బేగం... సాంఘిక సంక్షేమ శాఖలో వార్డెన్లుగా చేసి ఉద్యోగ విరమణ చేశారు. వాళ్ల ఉద్యోగరీత్యా కొన్నాళ్లు ఆదిలాబాద్ జిల్లా బోథ్‌లో ఉన్నాం. నా బాల్యం, ప్రాథమిక విద్యాభ్యాసం అక్కడే గడిచింది. వసతిగృహాల్లో విద్యార్థులను చేర్చుకోవడానికి అమ్మానాన్నలు ఆదివాసీ తండాలకు వెళ్లినప్పుడు నన్ను వెంట తీసుకెళ్లేవారు. అక్కడ ఆదివాసీల జీవన స్థితిగతులు చూస్తేబాధేస్తుంది. ఇలాంటి వారికి సేవ చేయడానికే డాక్టర్ అవ్వాలనుకున్నా'నంటారు. రుబీనా. ఖమ్మంలో ఎంబీబీఎస్ పూర్తిచేసి, వరంగల్‌లోని ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో ఒప్పంద వైద్యురాలుగా చేరారు. అక్కడ పరిచయమైన రెహమాన్‌ని పెద్దల అంగీకారంతో పెళ్లి చేసుకున్నారు. 'పట్టణ ప్రజలకు వైద్యం సేవలందిస్తున్నా సంతృప్తి లేదు. పల్లెలకు వెళ్లాలన్న కల ఆరేళ్ల తరవాత తీరింది. రెగ్యులర్ వైద్యురాలుగా వంగర్ ఆసుపత్రిలోఅడుగుపెట్టా. కానీ పెద్దగా వచ్చేవారు కాదు. దీనితో వేరుగా వారి వద్దకే వెళ్లి వైద్య సేవలందించాలని నిర్ణయించు కున్నాను. నా భర్త, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లతో కలిసి పల్లెల్లో తిరిగేదాన్ని మహిళ ఆరోగ్యంగా ఉంటే కుటుంబమంతా సురక్షితంగా ఉంటుంది. అందుకే వారిపై దృష్టిసారించి క్యాన్సర్, టీబీ, హెచ్ఐవీ, బాలికల వ్యక్తిగత పరిశుభ్రత, దీర్ఘకాలిక వ్యాధులపై అవగాహన సదస్సులు నిర్వహించ బడతాయి. ఆరోగ్య శిబిరాలూ



ఏర్పాటుచేశాం. క్రమంగా ఆసుపత్రికి వచ్చే సంఖ్య పెరిగింది. దాతల సాయంతో బాలికలకు శానిటరీ నాప్కిన్లనీ అందించేవాళ్లం. ఇటుక బట్టి కార్మికులు, గ్రామ శివార్లలో ఉండే వారి వద్దకే వెళ్లి చికిత్స అందిస్తున్నాం. పిల్లలు కలగట్లేదని బాధపడుతున్న 10మంది దంపతులకు కౌన్సెలింగ్ చేసి, చికిత్స అందిస్తే, ఆరుగురు మాతృత్వం పొందడం మరచిపోలేని సంఘటనగా చెబుతారు రుబీనా. ఆమె ప్రయాణంలో ఇలాంటి సంఘటనలు ఎన్నో.

**వైద్యాలయమే గ్రంథాలయంగా...**

సరైన వైద్యం దొరుకుతుందన్న ఆశ కలిగాక రోగుల సంఖ్య పెరిగింది. అయితే వైద్యులను కలవడానికి వేచి ఉండే సమయాన్ని వృథా పోనివ్వడం ఎందుకని ఆలోచించారీమె. ఆ సమయంలో సామాజిక అవగాహన పెంచాలనుకున్నారు. ఆరోగ్య విద్య అందించాలనే లక్ష్యంతో పుస్తక నిధిని ఏర్పాటు చేశారు. రోగి, వాళ్లతో వచ్చిన సహాయకులకు ఈ పుస్తకాలను ఇచ్చి చదివిస్తున్నారు. 'ఆరోగ్యం యోగాపై అవగాహన కలిగించే పుస్తకాలు, కథల పుస్తకాలు అందుబాటులో ఉంచాం. పుస్తక ప్రదర్శనలు, హైదరాబాద్ లోని కోఠి, ఇతర ప్రాంతాల నుంచి ఈ పుస్తకాలు కొని తీసుకొస్తున్నాం. ప్రస్తుతం 80 ఉన్నాయి. వీటిని 200 వరకు పెంచాలన్నది నా ప్రయత్నం. కానీ వైద్య సంబంధిత పుస్తకాలు తెలుగులో దొరకడం లేదు. అదే పెద్ద ఇబ్బంది అనే ప్రభుత్వం అందజేస్తున్న ఆరోగ్య సేవపై సందేశాత్మక లఘుచిత్రాలను తీసి, సామాజిక మాధ్యమాల్లో అందుబాటులో ఉంచారు: ఎయిడ్స్ గంజాయి, గుట్కా, టీబీ, బాలికల అక్రమ రవాణా వంటి వాటిపై అవగాహన కల్పిస్తున్నారు. తెలంగాణ అవతరణ దినోత్సవం నాడు జిల్లా. అక్కడ జరిగిన వేడుకల్లో 'సుఖప్రసవం ప్రభుత్వ సేవలు'పై ఇచ్చిన ప్రదర్శనకు జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి ని అందుకున్నారు. ఈమె సేవలను గుర్తించిన ముఖ్యమంత్రి .. వైద్యారోగ్యశాఖ మంత్రి ఆమె సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ప్రశంసించారు. 'వైద్యురాలిగా సేవలందిస్తూనే సామాజిక చైతన్యం కోసమూ కృషి చేస్తున్న రుబీనా ఎందరికో మార్గదర్శి' అంటూ అభినందించారు. ఆమె భర్త సిబ్బంది అండతోనే ఇదంతా సాధ్యమైందంటారు. స్త్రీ వైద్య నిపుణురాలిగా మరింత మందికి సేవచేయడం తన లక్ష్యమంటారు. □

## తెలుసుకుందాం..



మగవారితో పోలిస్తే ఆడవాళ్ల బ్రెయిన్ హెల్త్ మీద తక్కువ పరిశోధనలు జరుగుతున్నాయట. దానివల్లే మహిళల్లో వచ్చే న్యూరలాజికల్, సైకలాజికల్ సమస్యలను గుర్తించడం ఆలస్యమవుతోందని అధ్యయనాలు చెబుతున్నాయి. □

# చినుకుల్లో ఫ్యాబ్రిక్ డ్రెస్



ఎండల నుంచి ఉపశమనంగా లేత రంగులూ, కాటన్ దుస్తులూ వేసుకుంటాం. చలిని తట్టుకునేందుకు ముదురు వర్ణాలు, లేయర్‌న డ్రెస్‌లు, ఉన్ని కోట్లు వంటివాటికి ప్రాధాన్యం ఇస్తాం. వానాకాలం వచ్చే సరికి మాత్రం చినుకులకు భయపడి పక్కన పెట్టేస్తాం. ఫ్యాషన్లనీ రంగుల్నీ పట్టించుకోం. గొడుగో, రెయిన్‌కోటో వేసుకుని కాలేజీలకు, ఆఫీసులకు వెళ్లాల్సిందే. అలాంటివారికి స్టైల్‌తో పాటు సౌకర్యాన్నీ అందించే చిట్కాలివి.

ఈ కాలంలో వర్షంలో తడిసినా త్వరగా ఆరిపోయే ఫ్యాబ్రిక్ డ్రెస్‌లను ఎంచుకోవాలి. ఖాదీ, క్రేప్ సిల్క్, షిఫాన్, సింథటిక్ వస్త్రంతో తయారుచేసిన దుస్తులను వాడటం మంచిది. అలానే, లేయర్డ్ ప్యాటర్న్‌వి కాకుండా కాస్త తేలిగ్గా ఉండేవాటికి ప్రాధాన్యం ఇవ్వాలి. వర్షాకాలంలో సౌకర్యంగా ఉండటమే కాదు. సింపుల్‌గా, స్టైలిష్‌గా కనిపించేలా వాటిల్లో ట్రెంచ్ కోట్ ఒకటి. దీనినజీన్స్ మీదకు జత చేసుకుంటే మీ లుక్కే మారిపోతుంది. అలానే ఫుల్ లెంత్ జీన్స్, లాంగ్ గౌన్‌లు వంటివాటిని వేసుకోకపోవడమే మంచిది. బదులుగా కాఫ్‌లెంత్, నీలెంత్ స్కర్టులు, ప్యాంటులు ఎంచుకుంటే మేలు. ఎంత గొడుగు పట్టుకెళ్లినా చినుకులకు ఎంతో కొంత తడవాల్సి వస్తుంది. ఇలాంటప్పుడు ఒంటికి అతుక్కుపోయే దుస్తులను ధరిస్తే.. ఆ తేమ కారణంగా బ్యాక్టీరియల్, ఫంగల్ ఇన్ఫెక్షన్లు ఇబ్బంది పెట్టొచ్చు. అలానే, కాటన్ వస్త్రాలు తడిస్తే ఒపట్టాన ఆరవు. దుస్తులూ వాసన వస్తాయి. కాబట్టి వాటికి దూరంగా ఉండాలి. ప్యాంటుల్లో చుడీ, పటియాలా వంటివి అసౌకర్యంగా ఉంటాయి. బదులుగా కాఫ్‌లెంత్ పలాజో, లెగ్గింగ్స్ వంటివి చక్కటి ఎంపిక. ట్రెంచ్ కోట్లు, వైడ్ లెడ్ ట్రౌజర్లు, మిడీస్, మ్యాక్సీ, కోఆర్డ్ సెట్స్ వంటివీ వేసుకోవచ్చు. అయితే, ఏవి ఎంచుకున్నా పారదర్శకంగా ఉండేవి మాత్రం వాడొద్దు.



**కంటి కింపుగా...**

వర్షాకాలంలో మబ్బులూ, చిరుజల్లులతో వాతావరణం కాస్త డల్‌గా ఉంటుంది. అందుకు తగ్గట్లే మనలోనూ కాస్త చురుకుదనం తగ్గుతుంది. ఆ ప్రభావం మనపై పడకుండా ఉండాలంటే వేసుకునే దుస్తులు కాస్త కలర్‌ఫుల్‌గా ఉండేలా చూసుకోండి. ఇవి మనసును ఉల్లాసంగా ఉంచుతాయి. వేసవిలో లేత రంగులు వాడేశాం కాబట్టి మరీ ముదురు ఛాయల జోలికి పోకుండా కాస్త కాంతివంతంగా ఉండే వాటికి ప్రాధాన్యం ఇవ్వండి. మోనోక్రోమ్ కలర్స్ వాడండి. పసుపు, ఆరెంజ్, ఎరుపు, గులాబీ, ఆకాశ నీలం, మట్టి, ఇసుక వర్ణాలు బాగుంటాయి. మోనోక్రోమ్ కలర్స్ వాడండి. పసుపు, ఆరెంజ్, ఎరుపు, గులాబీ, ఆకాశ నీలం, మట్టి, ఇసుక వర్ణాలు బాగుంటాయి. ఆకుపచ్చ విషయానికి వస్తే మింట్ పేస్టల్స్ నుంచి ముదురు ఆకుపచ్చ వరకూ అన్ని టోన్‌లూ ఈ కాలానికి చక్కటి ఎంపిక. □

# గుమ్మడికాయ పుడ్డింగ్



**కావలసినవి :** గుమ్మడికాయ ముక్కలు-4 కప్పులు, నెయ్యి-4 టేబుల్ స్పూన్లు, చిక్కటి పాలు, పంచదార-ముప్పావు కప్పు చొప్పున, యాలకుల పొడి-పావు చెంచా, కుంకుమ పువ్వు-కొద్దిగా, బాదం, పిస్తా, కిస్‌మిస్, జీడిపప్పులు- అన్నీ కలిపి అర కప్పు.

**తయారీ :** బాదం, పిస్తా కిస్‌మిస్, జీడిపప్పులను నేతిలో వేయించి పక్కన ఉంచాలి. అడుగు భాగం మందంగా ఉన్న గిన్నెలో రెండు టేబుల్ స్పూన్ల నెయ్యి వేసి, గుమ్మడికాయ ముక్కలను మూడు నిమిషాలు వేయించాలి. పచ్చి వాసన పోయాక.. పాలు పోసి ఉడికించాలి. ఆరేడు నిమిషాల తర్వాత ముక్కలను పప్పుగుత్తితో మెత్తగా మెదపాలి. అందులో పంచదార వేసి, రెండు నిమిషాల పాటు కలియ తిప్పుతూనే ఉండాలి. దగ్గరగా అయ్యాక మిగిలిన నెయ్యి, యాలకుల పొడి, డ్రైఫ్రూట్స్, కుంకుమ పువ్వు వేసి ఇంకో నిమిషం ఉంచి దించేయాలి. అంతే..రుచికరమైన గుమ్మడికాయ పుడ్డింగ్ రెడీ. దీన్ని గిల్ఫ్ ఫిర్‌దౌస్ అని కూడా అంటారు. అంటే స్వర్గంలో చిన్న తునక అని అర్థం. □

# ఆకుకూరల ప్రయోజనాలు

ఆరోగ్య భాగ్యం



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

శరీరం సరిగ్గా పనిచేయడానికి సమతుల్య ఆహారంలో ముఖ్యమైన భాగంగా అవసరమైన అన్ని పోషకాలుండడం తో వీటిని కూరాకులు అని అంటారు. ప్రకృతి మనకు ఇచ్చిన వరం ఆకుకూరలు అని చెప్పవచ్చు. ఆకు కూరలు కొన్ని సీజన్స్‌లో ప్రత్యేకంగా పెరుగుతాయి. ఎక్కువగా వర్షాకాలంలో, తేమవాతావరణంలో, వేసవిలో పెరిగే ఆకుకూరల్ని కాలానుగుణంగా తీసుకోవాలిలి. చిన్నవి, పెద్దవి, లేత, ముదురు ఆకులు వివిధ సైజ్‌లో ఉండేవి తీసుకోవచ్చు. సాధారణంగా ఏడాది పొడవునా అందరికి అందుబాటులో ఉండే ఆకుకూరలు కొన్ని, స్థానికంగా దొరికే ఆకుకూరలు కొన్ని వారానికి 3 రోజులు తీసుకోవడం వల్ల చాలా వరకు వ్యాధులు తగ్గి ఆరోగ్యపరంగా అనేక అద్భుతాలు కల్గుతాయి. ఎందుకంటే ఇవి ఆరోగ్యానికి వరంలాంటివి. ప్రాంతం, సీజన్ ఆధారంగా 80 వివిధ రకాల ఆకుకూరలు వినియోగింపబడుతున్నాయని చెప్పవచ్చు.

100 గ్రాముల వివిధ ఆకుకూరల్లో ఉండే రమారమి పోషకాలు: తేమ:70-80, సోడియం : 79 మిగ్రా, ప్రోటీన్స్ : 2.9 గ్రా, కాల్షియం : 99మి.గ్రా. పీచు: 2.2 గ్రా. కేలరీలు : 23 కేలరీలు పొటాషియం : 558 మి.గ్రా.

**కార్బొహైడ్రేట్స్** : 3.6 గ్రా. మెగ్నీషియం : 79 మిగ్రా ఐరన్: 2.7 మి.గ్రా ఉంటాయి.

ఇవి పోషకాల పవర్ హౌస్‌లాంటివి అని చెప్పవచ్చు. ఆకుకూరలు రోజువారీ ఆహారంలో పిల్లలు: 50 గ్రా రోజుకి 1/2 1 కప్పు ఆకుకూరలు మితంగా తీసుకుంటే మంచిది.

ఆకుకూరల్లోని పోషక ప్రయోజనాలు : ఆకుకూరల్లోని మినరల్స్ విటమిన్స్ పోషణకు జీవక్రియలకి శరీర అవయవాల ఎదుగుదలకి, పనితీరుకి అవసరం. దీని వల్ల పోషణ లోపం, విటమిన్ల లోపాలు ఏర్పడవు. కాబట్టి పిల్లలు, పెద్దలు రోజూ ఆకుకూరల్ని మితంగా తీనడం మంచిది. ఆకుకూరల్లోని ఎసెన్షియల్ మైక్రోన్యూట్రిమెంట్స్ అయిన బీటా కెరోటిన్, ట్యాటిన్, జియాంకినసతిన్, బయోటిన్ మొదలైన వాటివల్ల కణాల డ్యామేజిని ఆరికట్టి కన్ను, జుట్టు, చర్మం ఆరోగ్యాన్ని కాపాడుతుంది. కెరోటినాయిడ్స్ రక్షణ కవచాలుగా పని చేసి నీలికాంతి యు.వి. కిరణాల ద్వారా కలిగే నష్టాన్ని తగ్గిస్తాయి. దాంతో ఇవి నేచురల్ సన్‌స్క్రీన్స్‌గా పనిచేస్తాయి. ఆకుకూరల్లోని పీచుపదార్థం ఐరన్ ఎక్కువగా ఉండడం వల్ల ఆకలికి, ఆహారం అరుగుదలకి, జీర్ణక్రియ కార్యకలాపాలకి పోషణకి ఉపయోగపడతాయి. దీనివల్ల ఇవి జీర్ణకోశవ్యాధుల నివారణకి, మలబద్ధకం లేకుండా విరేచనం సాఫీగా జరిగేలా చేస్తాయి. ఇది హెల్త్‌కి మంచిది. ఇవి మంచి చెడు బ్యాక్టీరియాని బ్యాలెన్స్ చేస్తాయి. ఇవి ఎర్రరక్తకణాల తయారీకి, శరీరం అంతటా అవసరమైన పోషకాల్ని రవాణా చేయడంలో సహాయపడతాయి. ఆకుకూరల్లో తక్కువ కేలరీలుండి అవసరమైన అనేక విటమిన్స్ (ఫోలేట్, ఐరన్), మినరల్స్ వల్ల స్త్రీలలో రక్తహీనతని తగ్గించి, గర్భధారణ అవకాశాల్ని పెంచుతాయి. అండోత్పత్తిని పెంపొందిస్తాయి. ఇవి గర్భిణీల ఆరోగ్యానికి మంచివి. ఇవి శిశువుల్లో పుట్టుకతో వచ్చే లోపాల్ని నివారిస్తాయి. దీంతో ఇవి తల్లిబిడ్డల ఆరోగ్యానికి, బాలింతలకి పథ్యంగా, పాలుపడానిక సహాయపడతాయి. ఆకుకూరల్లోని కేలరీలు మనలో అలసట, నీరసం, తరచు అంటువ్యాధులు రావడం, సీక్‌కావడం ఉంటే ఎనర్జీ బూస్టర్స్‌గా పనిచేస్తూ మీ శక్తి స్థాయిల్ని పెంపొందించుతాయి. స్ట్రెస్‌ని తగ్గించి, ఏకాగ్రత, జ్ఞాపకశక్తిని పెంచి మెదడు పనితీరుని, నరాల పని తీరుని మెరుగుపరుస్తాయి. ఎందు కంటే వీటలో హ్యాపీ హార్మోన్స్‌ని పెంచే ఫోలేట్స్, మెగ్నీషియం, కాపర్, బికాంప్లెక్స్ విటమిన్లు, ఖనిజాలుంటాయి. ఆకుకూరల్లోని కాల్షియం, ఫాస్పరస్, మెగ్నీషియం, మాంగనీస్‌లు ఖనిజాలు దంతాలు గోర్లు, ఎముకల పెరుగుదలకి, ఆరోగ్యానికి ఉపయోగపడ తాయి. వీటిలో ఎముకల బలాన్ని పెంచి, ఎముకల సాంద్రతని మెరుగుపర్చడానికి అవ సరమైన ఆస్టియోకాల్సిన్ ఉత్పత్తికి అవసరమైన విటమిన్ కె, పొటాషియం ఎక్కువగా ఉంటుంది. ఆకు కూరల్లో రోగనిరోధకశక్తిని పెంచే టి కణాల్ని పెంపొందించే విటమిన్ సి, ఆంటీ ఆక్సిడెంట్స్ ఉండడం వల్ల మనల్ని అంటువ్యాధుల బారిన పడకుండా, ఆటోఇమ్యూన్ వ్యాధుల్ని తగ్గించి వేసే శక్తి ఉంది. ఆకు కూరల్లోని ఆంటి ఆక్సిడెంట్స్, రెరోటినాయిడ్స్, ఫ్లేవనాయిడ్స్ వల్ల ఇండోల్స్, సల్ఫోరాఫెన్ ఐసోథియో సైవేట్స్ వంటి కేన్సర్ పోరాట సమ్మేళనాలు ఆంటికేన్సర్ ఏజెంట్స్ గా కడుపు, ప్రేవులు, చర్మం, రొమ్ము కేన్సర్లతో పోరాడు తాయి. ఆకుకూరల్లోని గ్లూకోథయినిన్ వంటి రసాయనిక సమ్మేళనాల వల్ల డీటా క్సిఫైర్‌గా రక్తంలోని టాక్సిన్స్‌ని, ఫ్రీరాడికల్స్‌ని తగ్గించి కాలేయం, రక్తశుద్ధికి ఉపయోగపడుతుంది.

# కొన్ని జ్ఞాపకాలు వదిలేయాలి.!

ఉదయం లేచింది మొదలు... మళ్లీ నిద్రపోయే వరకూ ఎన్ని విషయాలు తారస పడతాయో. అన్నింటితోనూ ఎమోషనల్‌గా కనెక్ట్ అయి ఉంటారు అమ్మాయిలు అవి వస్తువులైనా, మనుషులైనా మరి ఇష్టాన్ని పెంచుకోవడం మాత్రమే తెలుసుకుంటే ఎలా? అవసరం అయినప్పుడు వాటిని వదిలేయడమూ తెలియాలి... అప్పుడే మానసిక సమస్యలు దరిచేరవు. దీన్నే ఇప్పుడు పూప్ రూల్ గా చెబుతున్నారు.



✦ జ్ఞాపకాలను పదిలం చేసుకోవడంలో మనకు మనమే సాటి. ఊహ తెలిశాక జడకు వేసుకున్న రిబ్బన్ నుంచీ నిన్న మొన్న మనకు నచ్చిన రబ్బర్ బ్యాండ్ అంతా మనకు అపురూపమే... ఇవేనా... గ్రీటింగ్ కార్డులు, బొమ్మలు, నచ్చిన బట్టలు, బాక్సులు, పుస్తకాలు తరచి చూస్తే... ఒక్కో దానితో ఒక్కో అనుభవం... అవే జ్ఞాపకాలుగా దాచుకుంటాం. కానీ వీటన్నింటి వల్లా వార్డ్‌రోబ్ నిండిపోతుంది. రూమ్ సర్దిన ప్రతిసారి వాటిని పంపించి అనుకుంటాం అవి ఇచ్చిన అనుభూతులు గుర్తొచ్చి పడేయలేం. అవన్నీ బాగుంటే పర్లేదు. కానీ, వాటిల్లో కొన్ని చెదలు పడుతుంటాయి. అయినా వాటిని పడేయడానికి మనసు రాదు మనకు. మిగిలినవి పాడవకూడదు అంటే ఈ కొన్నింటిని తీసేయాల్సిందే.

✦ కొందరమ్మాయిలు తొందరగా ఎవ్వరినీ నమ్మలేరు. స్నేహమైనా, ప్రేమైనా ఒకసారి నమ్మిన జీవితాంతం కొనసాగించాలనుకుంటారు. అవతలి వ్యక్తి అదే ఉద్దేశంతో ఉంటే ఫర్వాలేదు. కానీ, అలా లేకుంటేనే సమస్యంతా. వాళ్ల నడవడిక, మాటతీరు అన్నింట్లోనూ తేడా వస్తుంది. అన్నీ తట్టుకుని నిలబడటం ఆషామాషీ కాదు. అయినా నెమ్మదిగా అలవాటు చేసుకుని అలాంటి వారిని దూరం పెట్టమంటోంది.

✦ రోజూ మనం వాడే షూ, చెప్పులు, ఇంట్లో వస్తువులు ఇలా అవసరమైనవి చాలానే ఉంటాయి. వాటివల్ల మిగిలినవి పాడవుతున్నాయి అనిపిస్తే వాటిని వదిలేయడమే మేలంటోంది 'పూప్ రూల్'. □

# వాల్మీకి మదిలో..

**వాల్మీకి మహర్షికి తన** ఆరాధ్య దైవమైన శ్రీరామచంద్రుడిపై ఎంత పూజ్యభావమో ఆ అవతారపురుషుడు ఆవిర్భవించిన అయోధ్య అంటే కూడా అంతే ఆరాధనా భావం. అందుకే తన రామాయణ బాలకాండలో ఆ నగరాన్ని అమోఘంగా కీర్తించాడు. ప్రజారంజకరమైన పాలనకే కాదు పారమార్థిక చింతనకు కూడా నెలవైన ఆ నగరం సనాతన భారతీయ సాంస్కృతిక సందపకు పెట్టని కోటలాంటిది. ఆ భావనతోనే వాల్మీకి మహర్షి 'యోద్ధుం అశక్యా ఇతి అయోధ్య.. జయించటానికి వీలు కానిది అయోధ్య' అని శ్లాఘించాడు. అంతేకాదు తన అంతరంగాన్నే అయోధ్యగా చేసుకుని ఆ ఆజాను బాహుణ్ణి అందులో ప్రాణప్రతిష్ఠ చేసుకున్నాడు. రామాయణ కాలం ప్రకారం అయోధ్య పొడవు 12, వెడల్పు 3 యోజనాలు. అప్పట్లో దాదాపు 7 వేల కిలోమీటర్లు. వాల్మీకి అయోధ్యను రాజకీయ, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, ఇలా అన్ని రంగాల్లోనూ ఆదర్శప్రాయం అంటూ అభివర్ణించాడు. కేవలం శ్రీరాముణ్ణి, ఆయన అవతరించిన అయోధ్యను ఆరాధించటమే కాదు.. ఆ గుణగణాలను అనుసరించటం ప్రధానమని చెప్పకనే చెప్పాడు. భౌగోళికంగా కాదు భక్తిభావంతో అయోధ్యను అర్థం చేసుకునేందుకు ప్రయత్నించాలి. అప్పుడే దర్శనభాగ్యం లభిస్తుందంటారు తాత్త్వికులు. □



ఆధ్యాత్మికం

# ఇంటి కాలుష్య నివారణ కోసం..

**కాలుష్యం ఇప్పుడు బయట కాదు. ఇంట్లోనే తిష్ఠ వేస్తుందంటున్నారు శాస్త్రవేత్తలు. గ్యాస్ స్టవ్, ఫర్నిచర్, కార్పెట్,** ఎయిర్ కండిషనర్, ఫ్రిజ్, పెయింట్లు.. ఇవన్నీ కాలుష్యాన్ని వెద జల్లుతున్నాయని చెబుతున్నాయి.

కొన్ని నగరాల్లోనైతే బయటికన్నా ఇంట్లో ఐదురెట్లు ఎక్కువగా కలుష్యం ఉంటోందట. జలుబూ దగ్గుల నుంచీ ఉబ్బసం దాకా పలు సమస్యలకి ఇది దారితీస్తోందట. వీటికి విరుగుడుగా కొందరు ఇళ్లలోనే ఎయిర్ ప్యూరిఫయర్‌లుకొంటున్నారుకానీ. ఓ చిన్న మొక్కనే అలా ఎయిర్ ప్యూరిఫయర్‌గా మారిస్తే ఎలా ఉంటుందన్న ఆలోచన వచ్చింది. యూనివర్సిటీ ఆఫ్ ప్యారిస్‌కి చెందిన పరిశోధకులకి. ఇందుకోసం ఓ మనీప్లాంట్‌ని ఎంచుకుని దానికి జన్యుమార్పు చేశారు. మనకి మంచి చేసే బ్యాక్టీరియాకి ఆశ్రయమిచ్చేలా ఆ మొక్కని మార్చారు. ఆ బ్యాక్టీరియా గాలిని కాలుష్య కారకాల్ని తింటూనే బతుకుతాయట. అలా మామూలు మొక్కకన్నా వెయ్యిరెట్లు ఎక్కువగా కాలుష్యాన్ని పీల్చి గాలిని శుభ్రం చేస్తాయన్నమాట.



ప్యారిస్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు ఈ మొక్కని ఆవిష్కరించడంతోనే ఊరుకోలేదు. దానితో నియోప్లాంట్స్ అనే స్టార్టప్‌ని పెట్టి అలాంటి మొక్కల్ని విక్రయిస్తున్నారు కూడా ! □

# చరిత్ర సృష్టించిన 'హరి హర వీరమల్లు' ట్రైలర్



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సినిమా వస్తుందంటే.. తెలుగు సినీ పరిశ్రమలో సరికొత్త రికార్డులు నమోదవ్వడం సహజం. తాజాగా హరి హర వీరమల్లు ట్రైలర్‌తో ఈ విషయం మరోసారి రుజువైంది. ట్రైలర్ విడుదలైన క్షణం నుండి అభిమానులు, ప్రేక్షకులు బ్రహ్మ రథం పడుతున్నారు. పవన్ కళ్యాణ్ మును పెన్నడూ చూడని చారిత్రక యోధుడు పాత్రలో కనిపించడం అందరినీ ఆకర్షించింది. ట్రైలర్‌లో ప్రతి ఫ్రేమ్ అద్భుతంగా ఉందంటూ సినీ ప్రముఖులు సైతం ప్రశంసిస్తున్నారు. పవన్ కళ్యాణ్ కట్టిపడేసే లుక్స్, స్క్రీన్ ప్రెజెన్స్‌తో, ఇటీవల కాలంలో వచ్చిన అత్యుత్తమమైన వాటిలో ఒకటిగా హరి హర వీరమల్లు ట్రైలర్ ప్రశంసలు అందుకుంటోంది. హరి హర వీరమల్లు చిత్రం ట్రైలర్ నుంచే ఇండస్ట్రీ రికార్డులను బద్దలు కొట్టడం ప్రారంభిస్తుందని దర్శకుడు జ్యోతి కృష్ణ చెప్పారు. ఆయన మాటే నిజమైంది. హరి హర వీరమల్లు ట్రైలర్ తెలుగులో కేవలం 24 గంటల్లోనే 48 మిలియన్లకు పైగా వ్యూస్ సాధించి, తెలుగు సినిమాల పరంగా సరికొత్త రికార్డును నెలకొల్పింది. అన్ని భాషల్లో కలిపి దాదాపు 62 మిలియన్ల వ్యూస్ సాధించింది. దర్శకుడు జ్యోతి కృష్ణ ట్రైలర్‌ను రూపొందించిన తీరు అందరినీ మంత్రముగ్ధుల్ని చేసింది. ట్రైలర్ అందరి అంచనాలకు మించేలా ఉంది. వీరమల్లును ఆయన ఒక పాత్రగా కాకుండా, సినిమాటిక్ శక్తిగా మలిచారు. బలమైన భావోద్వేగాలు, అద్భుతమైన యుద్ధ సన్నివేశాల మేళవింపుతో ట్రైలర్‌ను మలిచిన తీరు మెప్పించింది. దీని ప్రభావం అన్ని వర్గాల ప్రేక్షకులలో ప్రతిధ్వనిస్తోంది. ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి తన నేపథ్య సంగీతంతో ట్రైలర్‌ను మరో స్థాయికి తీసుకెళ్ళారు. విజువల్స్‌కు ప్రాణం పోశారని చెప్పవచ్చు. తన సంగీతంతో అటు భావోద్వేగ సన్నివేశాలు, ఇటు యుద్ధ సన్నివేశాల గాఢతను పెంచారు. చారిత్రక కథకు తగ్గట్టుగా కీరవాణి అందించిన సంగీతం.. ప్రేక్షకులను కథలో లీనమయ్యేలా చేస్తోంది. ఛాయాగ్రాహకులు జ్ఞాన శేఖర్ వి.ఎస్., మనోజ్ పరమహంస సన్నివేశాలను ఎంతో అందంగా చిత్రీకరించారు. ప్రతి ఫ్రేమ్ ఒక పెయింటింగ్ లా ఉంది. చారిత్రక కథకు తగ్గట్టు భారీతనాన్ని చూపిస్తుంటే.. కథలోని భావోద్వేగాన్ని, వీరమల్లులోని ఆవేశాన్ని చక్కగా కెమెరాలో బంధించారు. ఇక ప్రముఖ కళా దర్శకుడు తోట తరణి తన అద్భుతమైన సెట్‌లతో ప్రేక్షకులను మొఘల్‌యుగంలోకి తీసుకువెళ్లారు. మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ.ఎం. రత్నం సమర్పణలో ఎ.దయాకర్ రావు నిర్మించిన ఈ చిత్ర నిర్మాణ విలువలు అద్భుతంగా ఉన్నాయి.

# యాక్షన్, అమేజింగ్ విజువల్స్ మూవీ 'తమ్ముడు'

సంక్రాంతికి వస్తున్నాం బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మాణంలో వస్తున్న మరో సూపర్ హిట్ మూవీ తమ్ముడు. దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి శ్రీరామ్ వేణు దర్శకత్వం వహిస్తున్నారు. లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ కీలక పాత్రలు పోషిస్తున్నారు. తమ్ముడు సినిమా ఈ నెల 4న వరల్డ్ వైడ్‌గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది. ఈ నేపథ్యంలో మూవీ హైలైట్స్ తో పాటు చిత్ర క్యారెక్టర్‌లో నటించిన తన ఎక్స్‌పీరియన్స్ తెలిపారు హీరోయిన్ వర్ష బొల్లమ్మ. నేను గతంలో ఎస్వీసీ సంస్థలో జాను అనే మూవీలో నటించాను. తమ్ముడు కోసం పిలవగానే వచ్చి ఆడిషన్ ఇచ్చాను. లుక్ టెస్ట్‌లో వెంటనే ఓకే అయ్యాను. దర్శకుడు వేణు ఈ మూవీ గురించి చెబుతూ అడవిలో షూటింగ్ చేయాల్సి ఉంటుంది. మీకు ఇబ్బంది ఉంటే ఇప్పుడే చెప్పండి అన్నారు. నేను ఛాలెంజింగ్‌గా తీసుకుని చేస్తాను అని చెప్పాను. అలా చిత్ర క్యారెక్టర్‌కు నేను సెలెక్ట్ అయ్యాను. హీరో నితిన్ క్యారెక్టర్ జై కు చిత్ర డ్రైవింగ్ ఫోర్స్‌లా ఉంటుంది. జై కు అన్ కండిషనల్‌గా సపోర్ట్ చేస్తుంది చిత్ర. వారి మధ్య ఉన్న రిలేషన్ చాలా బాగుంటుంది. ఈ సినిమా కోసం నేను మార్షల్ ఆర్ట్స్ నేర్చుకున్నా. రియల్ లైఫ్‌లో కూడా మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని ఉండేది. అది ఈ సినిమాతో కుదిరింది. మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడాన్ని ఎంజాయ్ చేశాను. ఏదైనా చేయాలనుకుంటే వెంటనే అడుగువేసే క్యారెక్టర్ చిత్రది. నా రియల్ లైఫ్‌లో నేను అలా కాదు. తమ్ముడు మూవీ టైటిల్ ఈ కథకు యాప్ట్. పవన్ ఒక సూపర్ హిట్ మూవీ ఈ టైటిల్‌తో ఉండటం మేము హ్యాపీగా ఫీలయ్యే విషయం. నా క్యారెక్టర్‌కు తమ్ముడు కథలో మంచి ప్రాధాన్యత ఉంటుంది. బిగిల్ మూవీ తర్వాత ఫిజికల్‌గా శ్రమించిన చిత్రమిదే. ఈ చిత్రంలో లయ మరో కీ రోల్ చేస్తున్నారు. ఆమె జర్నీ మా అందరికీ ఇన్స్పిరేషన్. హీరోయిన్‌గా ఒక కెరీర్ చూసిన ఆమె పర్సనల్ లైఫ్ లోకి వెళ్లడం, మళ్లీ ఇప్పుడు రీ ఎంట్రీ ఇవ్వడం స్ఫూర్తిగా తీసుకోవచ్చు. ఆమె కెరీర్ లో జరిగిన విశేషాలు మాతో షేర్ చేసుకునే వారు. తమ్ముడు మూవీని ఏదైనా స్టూడియోలో ఉన్న చిన్న అడవిలో కూడా షూట్ చేయొచ్చు కానీ సహజంగా ఉండేలా మారేడుమిల్లి అడవిలో చిత్రీకరించాం. అది దట్టమైన అడవి. వర్షాకాలంలో పాములు, తేళ్లు కనిపించేవి. రాత్రిపూట షూటింగ్‌లో కేవలం కాగడాలు పట్టుకుని నటించాం. షూటింగ్ లో పెద్దవాళ్లు ఉన్నారు, పిల్లలు ఉన్నారు. వాళ్లు కూడా ఇబ్బందిపడ్డారు. లయగారు అమెరికా నుంచి వచ్చారు. అక్కడ సుకుమారంగా ఉండి ఈ అడవిలో చెప్పులు లేకుండా నటించారు. రోజూ ఏదో ఒక గాయం అయ్యేది. అయినా ఉత్సాహంగా షూటింగ్ లో పాల్గొనేవారు. నాకు నితిన్ క్యారెక్టర్స్‌కు షూస్ ఉంటాయి. ఎస్వీసీ సంస్థలో మరోసారి నటించడం హ్యాపీగా ఉంది. జాను మూవీ చేసినప్పుడు నేను కొత్త నటిని. అయినా నాకు మంచి రెస్పెక్ట్ ఇచ్చారు. ఇప్పుడు కూడా అలా గౌరవంగానే చూసుకున్నారు. నేను హీరోయిన్‌గా పలు చిత్రాలు చేశా. హీరోయిన్, క్యారెక్టర్ ఆర్టిస్టు... ఇలాంటి తేడాలు చూడాలని అనుకోవడం లేదు. వర్ష బాగా పర్ ఫార్మ్ చేసింది అనే పేరు తెచ్చుకుంటే చాలు. తమ్ముడు కథ విన్నప్పుడు ఇది కొత్తగా ఉంది ఛాలెంజింగ్‌గా ఉంది అనిపించింది. అందుకే నటించాను. నిత్యామీనన్‌ను ఎగ్జాంపుల్‌గా తీసుకుంటే తనకు పర్ ఫార్మర్‌గా పేరుంది. నేనూ అలాగే పేరు తెచ్చుకోవాలని ఆశిస్తున్నా. హీరో నితిన్ చాలా కామ్‌గా ఉంటారని ఒకఇంప్రెషన్ ఉంది. కానీ ఆయన చాలా ఫన్ పర్సన్. అడవిలో షూటింగ్ చేస్తున్నప్పుడు ఫోన్స్ అవీ ఏమీ లేవు. మేము సరదాగా మాట్లాడుకునేవాళ్లం. చిన్నా, పెద్దా ప్రతి ఆర్టిస్టుకు ఆయన గౌరవం ఇచ్చేవారు. నేను జోక్స్ చెప్పి ఆయనను విసిగించా. నాకు అనిపించింది సోషల్ మీడియా ద్వారా వ్యక్తం చేస్తుంటా. ఈ చిత్రంలో నా క్యారెక్టర్ పర్ ఫార్మ్ చేసేప్పుడు అప్పటికప్పుడు ఏదైనా అనిపిస్తే చెప్పాను. కానీ డైరెక్టర్ డైలాగ్‌లో ఉన్నది ఉన్నట్లు స్ట్రిక్ట్‌గా చెప్పమనేవారు. నేను మిడిల్ క్లాస్ మెలోడీస్ చేసినప్పుడు స్పాంటేనియస్‌గా చాలా ఇంప్రూవ్ చేసి డైలాగ్స్ చెప్పాం. ఆ మూవీకి అలా కుదిరింది.


హీరోయిన్ వర్ష బొల్లమ్మ

# 'మిస్టీరియస్'లో నాగభూషణం మనవడు

అలనాటి రక్త కన్నీరు నాగభూషణం మనవడు అబిద్ భూషణ్ హీరోగా బిగ్ బాస్ ఫేమ్ రోహిత్ సహాని జంటగా వస్తున్న చిత్రం మిస్టీరియస్. ఆష్లీ క్రియేషన్స్ బ్యానర్‌పై ఉషా మరియు శివాని నిర్మించిన ఈ చిత్రానికి మహి కోమటిరెడ్డి దర్శకత్వం వహించారు. రియా కపూర్ మరియు మేఘనా రాజ్‌పుత్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన ఈ చిత్రం నుండి ఇప్పటికే రిలీజ్ చేసిన రెండు పాటలతో సినిమా మీద అంచనాలు పెరిగాయి. ఇక తాజాగా ఈ చిత్ర టీజర్‌ను ఘనంగా లాంచ్ చేసింది మూవీ టీమ్ ఈ సందర్భంగా డైరెక్టర్ మహి కోమటిరెడ్డి మాట్లాడుతూ, సస్పెన్స్ జానర్ లో వస్తున్న ఈ సినిమా ఆడియన్స్‌కి సరికొత్త ఎక్స్పీరియన్స్ ఇస్తుందని, తాజాగా టీజర్‌కి వచ్చిన రెస్పాన్స్‌తో సినిమా సక్సెస్‌పై మరింత కాన్ఫిడెన్స్ పెరిగిందని చెప్పుకొచ్చారు. ఇక నిర్మాతలు ఉషా మరియు శివాని మాట్లాడుతూ, సినిమాని ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మించామని, టీజర్ అందరికీ నచ్చడం సంతోషమని, ఫ్యూచర్లో మరిన్ని మంచి సినిమాలతో ఆడియన్స్‌ని ఎంటర్‌టైన్ చేస్తామని తెలిపారు. ఇక సినిమాలో



జంటగా నటించిన అబిద్ భూషణ్, రోహిత్ సహాని మాట్లాడుతూ, ఇంతమంచి అవకాశాన్ని ఇచ్చిన డైరెక్టర్ ,ప్రొడ్యూసర్స్‌కి చాలా థాంక్స్ అని ,ఇప్పటికే రిలీజ్ అయిన రెండు పాటలు మంచి టాక్ తెచ్చుకోవడంతో పాటు రిలీజ్ అయిన టీజర్ కి కూడా మంచి అప్లాజ్ రావడం ఆనందంగా ఉందన్ని తమ సంతోషాన్ని పంచుకున్నారు. ఇక ఈ టీజర్ లాంచ్ ఈవెంట్లో సినిమా నటీనటులు, యూనిట్ అంతా పాల్గొని సందడి చేయడం విశేషం. నటీనటులు: ప్రధాన తారాగణం, రోహిత్ సహాని (బిగ్ బాస్ ఫేమ్),అబిద్ భూషణ్ (ప్రముఖ నటుడు రక్త కన్నీరు నాగభూషణ్ మనవడు), రియా కపూర్ (హీరోయిన్), మేఘనా రాజపుత్(హీరోయిన్), బలరాజ్ వాడి (కన్నడ నటుడు).

# 'రామాయణ: ది ఇంట్రడక్షన్' గ్రౌండ్ బ్రేకింగ్ ఈస్ట్-వెస్ట్ కొలాబరేషన్

5000 సంవత్సరాల క్రితం జరిగిన గొప్ప ఇతిహాసం ప్రపంచ వ్యాప్తంగా 2.5 బిలియన్ల మంది భక్తికి ప్రతీక నమిత్ మల్హోత్రా రామాయణ రెండు భాగాల లైవ్‌ఆక్షన్ సినిమాటిక్ యూనివర్స్‌గా, ఇప్పటివరకు రూపొందిన అతి పెద్ద టెంట్‌పోల్ సినిమాల స్థాయిని రీఇమాజిన్ చేయనుంది. ఈ చిత్రం హాలీవుడ్, భారతదేశానికి చెందిన ప్రతిభావంతులను ఒకే వేదికపైకి తీసుకొచ్చే, ఇప్పటివరకు ఎప్పుడూ చూడని గొప్ప సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్‌ని అందించబోతోంది. నితేశ్ తివారీ దర్శకత్వంలో, నమిత్ మల్హోత్రా ప్రైమ్ ఫోకస్ స్టూడియోస్, 8 సార్లు ఆస్కార్ అందుకున్న విఎఫ్ ఎక్స్ స్టూడియో డిఎన్ఇజి సంయుక్తంగా, యాష్ మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ తో కలిసి నిర్మిస్తున్న రామాయణ, ఐఎంఎక్స్ కోసం చిత్రీకరించబడుతోంది. ఈ చిత్రం పార్ట్ 1 - దీపావళి 2026లో, పార్ట్ 2 - దీపావళి 2027లో ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న సినీ ఈవెంట్‌కి నాంది పలికేలా మేకర్స్ రామాయణ: ది ఇంట్రడక్షన్ పేరిట ఈ ఎపిక్ మూవీని గ్లోబల్‌గా ఆవిష్కరించారు. ఇది పురాణాలలోని రెండు అత్యంత ప్రసిద్ధ శక్తులైన రాముడు వర్సెస్ రావణ మధ్య కాలాతీత యుద్ధానికి వేదికగా నిలిచింది. ఈ ప్రయోగం ప్రపంచవ్యాప్తంగా విస్తరించింది ఈ లాంచ్ భారతదేశంలోని తొమ్మిది ప్రధాన నగరాలలో ఫ్యాన్ స్క్రీనింగ్స్ ద్వారా, అలాగే న్యూయార్క్ టైమ్స్ స్క్వేర్ లో భారీ బిల్బోర్డ్



టేకోవర్ ద్వారా వరల్డ్ వైడ్‌గా జరిగింది. విజనరీ దర్శక నిర్మాత నమిత్ మల్హోత్రా నేతృత్వంలో, యాష్ సహనిర్మాతగా రూపొందిస్తున్న ఈ రామాయణ.. ఆస్కార్ అవార్డు పొందిన సాంకేతిక నిపుణులు, హాలీవుడ్ నిపుణులు, భారతీయ నటీనటులు, కథా కళాకారులను ఒకే వేదికపైకి తీసుకొస్తోంది. ఇది మన నాగరికతలోని అత్యంత శక్తివంతమైన ఇతిహాసాన్ని ఆధునిక సాంకేతికతతో, భారతీయ సంస్కృతి మూలాలపై ఆధారపడిన ప్రపంచస్థాయి సినిమాటిక్‌యూనివర్స్‌గా రీడిఫైన్ చేయనుంది. కాలానికిఅతీతమైన యుగంలో, ఈబ్రహ్మాండం సమతుల్యంలో కొనసాగుతోంది. ఈ సమతుల్యాన్ని బ్రహ్మ (సృష్టికర్త),విష్ణు(రక్షకుడు), శివుడు(లయకారుడు) త్రిమూర్తులు కాపాడుతూ ఉంటారు. దేవతలు, ఋషులు, మనుషులు, రాక్షసుల మధ్య సమరసతను ఈ త్రిమూర్తులే నిలుపుతున్నారు. కానీ ఆ సమతుల్యం లోంచి, ఇప్పటివరకు ఎప్పుడూ లేనంతటి ఒక విపరీత శక్తి ఉద్భవిస్తుంది. ఒక రాక్షస శిశువు, సృష్టిలోనే అత్యంత భయంకరుడు, దుర్జేయుడుఅయిన రావణుడిగా మారతాడు. అతని గర్జన ఆకాశాలను కంపింపజేస్తుంది. అతని ఉద్దేశ్యం విష్ణువును నాశనం చేయడం. ఎందుకంటే అతను ఎప్పుడూ తన జాతికి విరోధంగా ఉన్నాడని అతడి నమ్మకం.

# 11న ఒటిటిలోకి 'నరివేట్ట'

రీసెంట్‌గా రిలీజ్ అయిన మలయాళ యాక్షన్‌డ్రామా నరివేట్టచిత్రానికి విమర్శకుల ప్రశంసలు దక్కాయి. అలాంటి బ్లాక్ బస్టర్ ఇప్పుడు ఓటీటీ లోకి రాబోతోంది. జూలై 11 నుంచి నరివేట్ట చిత్రం సోనీలివ్‌లోకి రాబోతోంది. ఇండియా సినిమా కంపెనీబ్యానర్‌పై టిప్పుషన్, షియాస్ హాసన్ నిర్మించిన ఈ



చిత్రానికి అనురాజ్ మనోహర్ దర్శకత్వం వహించారు. ఈ నరివెట్ట చిత్రం లోటొవినో థామస్ ఇప్పటి వరకు పోషించిన ఓ పవర్ ఫుల్ పాత్రను పోషించారు. ఓ యంగ్ అండ్ హానెస్ట్ పోలీస్ కానిస్టేబుల్‌గా వర్గీస్ (టొవినో థామస్) నటించారు. వయనాడ్ ప్రాంతానికి వర్గీస్ ట్రాన్స్‌ఫర్ అవ్వడం, అక్కడి పరిస్థితులపై పోరాడటం అనే కాన్సెప్ట్‌ను అద్భుతంగా చూపించారు. ఆదివాసీ సంఘాలు తమకు భూమిని కేటాయించడంలో ప్రభుత్వం ఆలస్యం చేయడంపై తీవ్ర నిరసనలో వెల్లువెత్తుతాయి. ఈ పరిస్థితుల్ని ఆకానిస్టేబుల్ ఎలా చక్కబెట్టాడు అనేది కథ. ఈ చిత్రంలో టోవినో థామస్‌తో పాటు, సూరజ్ వెంజరమూడు, చేరన్, ఆర్య సలీం, ప్రియంవద కృష్ణన్, ప్రణవ్ టియోఫిన్ వంటి వారు నటించారు. ఎన్ ఎం బాదుషా ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా, జేక్స్ బెజోయ్ సంగీతం దర్శకుడిగా పని చేశారు. ఇది ఆలోచింప జేసే ఓ ఎంగేజింగ్ డ్రామా. అందరూ చూడవలసిన చిత్రం.

# బాలీవుడ్‌లోనూ శ్రీలీల పాగా

టాలీవుడ్ యంగ్ బ్యూటీ శ్రీలీల క్రేజ్ ప్రస్తుతం ఏ రేంజ్‌లో ఉందో అందరికీ తెలిసిందే. వరుసబెట్టి సినిమాలు చేస్తున్న ఈ బ్యూటీ చిన్నా, పెద్ద సినిమా తేడా లేకుండా సైన్ చేస్తోంది. ఇక కేవలం టాలీవుడ్‌లోనే కాకుండా బాలీవుడ్‌లోనూ పాగా వేసేందుకు ఈ అమ్మడు రెడీ అయింది. హీరో కార్తీక్ ఆర్యన్ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తూ బాలీవుడ్ గ్రాండ్ ఎంట్రీకి రెడీ అయింది. అయితే, శ్రీలీల పుష్ప2 సినిమా "కిస్సిక్" ఐటెం సాంగ్‌లో కనిపించి అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. ఆ పాట ఎంతటి పాపులారిటీని సంపాదించిందో మనం చూశాం. ఇక ఆ పాట తర్వాత అమ్మడికి అలాంటి ఆఫర్స్ చాలానే వచ్చాయట. కానీ, శ్రీలీల తనకున్న సినిమాల కారణంగా వాటిని రిజెక్ట్ చేసింది. అయితే, ఇప్పుడు మరో క్రేజీ ప్రాజెక్ట్ కోసం శ్రీలీల మరోసారి స్పెషల్ సాంగ్‌లో చిందులేసేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. అక్కినేని నాగచైతన్య, విరూపాక్ష ఫేమ్ దర్శకుడు కార్తీక్ దండు కాంబినేషన్‌లో ఓ మిస్టిక్ థ్రిల్లర్ చిత్రం తెరకెక్కుతోంది. అత్యంత భారీ బడ్జెట్తో రూపొందుతున్న ఈ పాన్ ఇండియా చిత్రంలో ఓ స్పెషల్ సాంగ్ ఉండనుందట. అయితే, ఈ సాంగ్‌లో చిందులేసేందుకు శ్రీలీలను చిత్ర యూనిట్ అప్రోచ్ అయినట్లు తెలుస్తోంది. మరి ఈ సినిమాలోని స్పెషల్ సాంగ్‌కు శ్రీలీల ఓకే చెబుతుందా లేదా అనేది వేచి చూడాలి.




పాయల్ రాజ్‌పుత్ న్యూ లుక్

# '666 ఆపరేషన్ డ్రీమ్ థియేటర్' డాలీ ధనుంజయ్ లుక్ సూపర్

సప్త సాగరాలు దాటి సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు హేమంత్ రావు, తాజాగా 666 ఆపరేషన్ డ్రీమ్ థియేటర్ అనే టైటిల్‌తో ఒక సినిమాను తెరకెక్కిస్తున్నారు, ఈ చిత్రంలో పుష్ప చిత్రంలో అలరించిన నటుడు డాలీ ధనుంజయ నటిస్తుండగా, కన్నడ చక్రవర్తి శివరాజ్ కుమార్ కీలక పాత్రలో నటిస్తున్నారు. జె.ఫిల్మ్స్ పతాకంపై వైశాక్ గౌడ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇటీవల ఈ సినిమా పూజ కార్యక్రమాలు పూర్తి చేసుకుంది, శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా నుండి డాలీ ధనుంజయ్ న్యూ లుక్‌ను విడుదల చేసారు చిత్ర యూనిట్. డిఫరెంట్‌గా మ్యాన్ లీ లుక్‌లో ఉన్న ధనుంజయ్ లుక్‌కు మంచి రెస్పాన్స్ లభిస్తోంది. పుష్ప 1,2 చిత్రాలతో పాపులర్ అయిన డాలీ ధనుంజర్ 666 ఆపరేషన్ డ్రీమ్ థియేటర్ చిత్రంలో డిఫరెంట్ రోల్‌లో నటించారు.



## 'యువి క్రియేషన్స్ వాళ్లమని తప్పుడు ప్రచారం'

ఒక అనామక వ్యక్తి తాను యువి క్రియేషన్స్‌కు చెందినవాడినంటూ నటీమణులను, వారి ప్రతినిధులను తప్పుడు ఆఫర్లతో కలిసేందుకు ప్రయత్నిస్తున్నాడని మా దృష్టికి వచ్చింది. ఈ వ్యక్తితో మా సంస్థకు ఎలాంటి సంబంధం లేదు. యువి క్రియేషన్స్ తరఫున వచ్చే అన్ని అధికారిక సమాచారం, కాస్టింగ్ ప్రక్రియలు నమ్మదగిన, సరైన మార్గాల ద్వారా మాత్రమే జరుగుతాయి. ఈ విషయాన్ని పరిశ్రమలో ఉన్న ప్రతి ఒక్కరు జాగ్రత్తగా గమనించాలని, ఎవ్వరైనా ఈ తరహా అనామక ప్రతినిధులతో ముందుకు వెళ్లేముందు తప్పకుండా నిజం తెలుసుకోవాలని మనవి. మాకు ఏ అవసరాలు ఉన్నా లేదా కాస్టింగ్ కాల్స్ ఉన్నా, అవి అధికారికంగా, నమ్మదగిన వనరుల ద్వారా మాత్రమే తెలియజేస్తాం.

**- టీమ్ యువి క్రియేషన్స్**

# 'కూలీ' నుంచి అమీర్‌ఖాన్ ఫస్ట్ లుక్

సూపర్ స్టార్ రజనీ కాంత్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ కూలీకి లోకేష్ కనగరాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఆయన లోకేష్ సినిమాటిక్ యూనివర్స్ (ఎల్‌సియు)తో తన విజయాలని కొనసాగిస్తున్నారు. ప్రతిష్టాత్మక సన్ పిక్చర్స్ బ్యానర్ నిర్మించిన కూలీలో రీసెంట్ కుబేరతో బ్లాక్ బస్టర్ అందుకున్న కింగ్ నాగార్జున పవర్ ఫుల్ పాత్రలో నటిస్తున్నారు. అలాగే బాలీవుడ్ సూపర్ స్టార్ అమీర్‌ఖాన్ మరో ముఖ్యమైన పాత్రలో కనిపించనున్నారు.మేకర్స్ అమీర్‌ఖాన్‌ని దహాగా పరిచయం చేస్తూ ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు. గోల్డెన్ వాచ్, గోల్డ్ ఫ్రేం వున్న గ్లాసెస్ ధరించి సిగార్ తాగుతూ అమీర్‌ఖాన్ ఇంటెన్స్ లుక్‌లో కనిపించిన ఈ పోస్టర్ అదిరిపోయింది. ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. డి.సురేష్ బాబు, దిల్ రాజు, సునీల్ నారంగ్, భరత్ నారంగ్ యాజమాన్యంలోని ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థ ఏషియన్ మల్టీప్లెక్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ కూలీ మూవీ తెలుగు థియేట్రికల్ హక్కులను భారీ ధరకు సొంతం చేసుకుంది. ఇది ప్రాజెక్ట్ చుట్టూ ఉన్న మ్యాసీవ్ హైప్‌ను సూచిస్తోంది. రజనీ కాంత్, నాగార్జునలతో పాటు సత్యరాజ్, సౌబిన్ షాహిర్, ఉపేంద్ర, శ్రుతీ హాసన్, మహేంద్రన్ వంటి ప్రముఖులు కూడా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఈ సినిమాను ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్స్ గ్రాండ్‌గా విడుదల చేయనుంది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్‌లుక్ పోస్టర్లు, టీజర్లు సినిమాపై భారీ క్రేజ్‌ను నెలకొల్పాయి. చికిటు సాంగ్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. కలానిధి మారన్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి టాప్ టెక్నికల్ టీమ్ పనిచేస్తోంది.



## రోశయ్య 92వ జయంతి సభలో శాసనమండలి ఛైర్మన్ సుఖేందర్‌రెడ్డి

### యువ రాజకీయ నాయకులు రోశయ్యను ఆదర్శంగా తీసుకోవాలి: స్పీకర్ ప్రసాద్‌కుమార్


### పాలనలో ఆరితేరిన నేత : చాగంటి



చాగంటి కోటేశ్వరరావును సన్మానిస్తున్న సుఖేందర్‌రెడ్డి, ప్రసాద్‌కుమార్, శ్రీధర్‌బాబు, కృష్ణారావు, పొన్నం, కెవిపి, మామిడి హరికృష్ణ, శివసుబ్బారావు, దామోదర్‌గుప్తా తదితరులు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), జులై 4, ప్రభాతవార్త :** రోశయ్య మాట్లాడితే ఇంకా వినాలన్న భావప్రోత్సాహం, చెప్పే విషయాల్లో గొప్ప రాజకీయ చతురత ప్రస్ఫుటమౌతుందని, ఆయన ప్రసంగాలు నేటితరానికి స్ఫూర్తిదాయకమని తెలంగాణ శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. రాష్ట్రాలు విడిపోయినా తెలుగుజాతంతా ఒక్కటే... అన్నదమ్ముల్లా కలిసే ఉండామని పిలుపునిచ్చారని తెలిపారు. రోశయ్య జయంతిని అధికారికంగా నిర్వహించడమంటే విధానాలు సిద్ధాంతాలు వేర్వేరైనా మనిషిని మనిషి గౌరవించుకోవాలని, తెలంగాణ ప్రజల మనోభావాలు, ప్రేమాభిమానాలను, ఇచ్చే గౌరవాన్ని అర్థం చేసుకోవాలన్నారు. చివరిగా రోశయ్య అంతర్యాన్ని ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ, కొణిజేటి రోశయ్య మెమోరియల్ ట్రస్ట్ హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ నిర్వహణలో శుక్రవారం రవీంద్ర భారతిలో ప్రభుత్వపరంగా కొణిజేటి రోశయ్య 92 జయంతి, ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు ఘనసత్కార కార్యక్రమాలు వైభ వోపేతంగా జరి గాయి. ప్రభుత్వం అధికారికంగా తొలిసారి నిర్వహించిన కొణిజేటి రోశయ్య 92వ జయంతికి ముఖ్యఅతిథులుగా గుత్తా సుఖేందర్‌రెడ్డి, గడ్డం ప్రసాద్‌కుమార్‌లు, విశిష్ట అతిథులు రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ నాయకులు

# గొప్ప రాజనీతిజ్ఞుడు రోశయ్య



రోశయ్యకు ఘన నివాళులర్పిస్తున్న సుఖేందర్‌రెడ్డి, ప్రసాద్‌కుమార్, శ్రీధర్‌బాబు, కృష్ణారావు, పొన్నం, కెవిపి, విజయలక్ష్మి, మామిడి హరికృష్ణ, సుజాత, శివసుబ్బారావు తదితరులు

ఆవిష్క రించారు. అస్తవ్యస్తమైపోతున్న నేటి రాజకీయాల్లో యువ రాజకీయ నాయకులు రోశయ్యను ఆదర్శంగా తీసుకోవాలని, ఆయన వద్దనుండి తానెన్నో విషయాలు నేర్చుకున్నానని తెలంగాణ శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ సూచించారు. రాష్ట్ర వివేక్, కెవిపి.రామచంద్రరావు, డా. సముద్రాల వేణుగోపాలాచారి, ఆత్మీయ అతిథులు డా. అలేఖ్య పుంజాల, జి.వి.వెన్నెల, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, కోటేటి దామోదర్‌గుప్తా, ఉప్పల శ్రీనివాస్‌గుప్తా, కల్వ సుజాత, ఎమ్మెల్యే ఎమ్మెల్సీలు, ట్రస్టీలు కొణిజేటి శివసుబ్బారావు, కొణిజేటి శ్రీమన్నారాయణమూర్తి, పైడి కృష్ణప్రసాద్, సభ్యులు కొణిజేటి అనిరుధ్, అమరవాది లక్ష్మీనారాయణ, కొణిజేటి హర్ష, సీల్వెల్ సీఎండీ బండారు సుబ్బారావు తదితరులు పాల్గొని రోశయ్య ఫోటోగ్యాలరీని దర్శించిన రోశయ్య చిత్రపటానికి పుష్పాంజలితో ఘననివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ రోశయ్య జీవితం అందరికీ ఆదర్శనీయమని, సహనమంతులుగా ప్రజల కోసం బాగా పనిచేయాలని ప్రోత్సహిస్తూ ముందుకు నడిపేవారని, ఆ బాటలోనే తాము నడుస్తున్నాం... నడుస్తామని, యువతరం కూడా ఆయన చూపిన బాటలో నడవాలని సూచించారు. ముందుగా డా. మామిడి హరికృష్ణ స్వాగతోపన్యాసంలో రోశయ్య స్ఫూర్తి మన గుండెల్లో మనస్సులో నిలుపుకొని ఆయన ఏ విలువలు, లక్ష్యాల కోసం, ప్రభుత్వాలు అమలుచేసే అన్ని ఆర్థిక విధానాల అంతిమలక్ష్యం మానవాభివృద్ధియే కావాలని పరితపించారో దాన్ని సఫలీకృతం చేద్దామని పిలుపునిచ్చారు. అనంతరం జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ప్రతీఒక్కరి రోశయ్య జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని, రాజకీయాల్లో విభిన్న అత్యున్నత పదవులను నిర్వహించి వాటికే వన్నెతెచ్చిన రాజకీయ చతురుడు, పరిపాల నాదక్షుడని ఆర్థికశాఖ మంత్రిగా ఆయన 16 పర్యాయాలు రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టి ప్రభుత్వానికి ధర్మకర్తగా, భవిష్యత్ తరాలకు మార్గదర్శకుడుగా నిలిచారని కొనియాడారు. తెలంగాణ ప్రజాప్రభుత్వం రోశయ్యను సముచి తంగా గౌరవించుకొనే విధంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సూచనలమేరకు ప్రముఖ లకిడీకాపూల్ కూడలిలో రోశయ్య కాంస్య విగ్రహం ఆవిష్కరించడం, ఆయన్ను ఆదర్శంగా తీసుకోవడం, ఇకనుండి ఆయన జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించడం జరుగు తుందని స్పష్టం చేశారు. రోశయ్య కుమారుడు శివసుబ్బారావు అతిస్వల్పం కాలంలో లకిడీకాపూల్ కూడలిలో రోశయ్య కాంస్య విగ్రహం ఏర్పాటు, ప్రభుత్వ ప్రకృతి వైద్యలయానికి రోశయ్య పేరుపెట్టడం, ప్రతీ సంవత్సరం ఆయన జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించడంలో రోశయ్య తెలుగుజాతి గుండెల్లో కలకాలం నిలిచిపోయేలా కృషిచేసినందుకు కృతజ్ఞతాభినందనలు తెలిపారు. చివరిగా చాగంటి కోటేశ్వరరావును అతిథులంతా కలిసి ఘనంగా సత్కరించారు. తదుపరి చాగంటి కోటేశ్వరరావు తన స్పందనలో ఆజన్మాంతం తాను నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి ముఖ్య మంత్రిగా, గవర్నర్‌గా, గొప్ప రాజకీయ దురంధరుడిగా కొణిజేటి రోశయ్య వన్నెకెక్కారని అన్నారు.



## స్వామివారి సేవలో సుప్రీంకోర్టు జడ్జి సూర్యకాంత్

### పూర్ణకుంభ స్వాగతం పలికిన అర్చక స్వాములు

### లక్ష్మీనరసింహస్వామివారిని దర్శించుకోవడం అదృష్టం :సుప్రీంకోర్టు న్యాయమూర్తి సూర్యకాంత్

**యాదగిరిగుట్ట, జులై 4, ప్రభాతవార్త:** అత్యంత శక్తివంతమైన దైవిక క్షేత్రంలో ఒకటైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి వారి క్షేత్రంలో దర్శించి పాంచనారసింహస్వామి వారి ఆశీస్సులు పొందడం తన అదృష్టమని సుప్రీంకోర్టు న్యాయమూర్తి సూర్యకాంత్ అన్నారు. శుక్రవారం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి వారిని ఆయన దర్శించుకున్న అనంతరం మాట్లాడారు. ఆలయ నిర్మాణము సాంప్రదాయంలో నిర్వహణ పారిశుభ్రత అద్భుతంగా ఉందని ప్రశంసించారు. శ్రీ లక్ష్మీ ్మ నరసింహ స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆయన కోరుకుంటున్నట్టు చెప్పారు. అంతకుముందు యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ ్మ నరసింహ స్వామి వారిని శుక్రవారం సుప్రీంకోర్టు జడ్జీ జస్టిస్ సూర్యకాంత్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. జడ్జిని ఆలయ ఈవో, కమిషనర్ ఎస్. వెంకట్రావ్ ఆధ్వర్యములో దర్శన, ఆశీర్వచన ఏర్పాట్లు గావించారు. పూర్ణకుంభం స్వాగతం పలికిన ఆలయ అర్చకులు ఆలయంలోకి సాంప్రదాయంగా అర్చకులు మంత్రోచ్చారణలు చేయగా అధికారులు స్వాగతం పలికారు. మొదటగా ధ్వజస్తంభం వద్ద దర్శనం చేసుకున్న జడ్జి, ప్రధాన ఆలయంలోని స్వయంభుల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు గోత్రనామార్చనలు సువర్ణ పుష్పార్చనలతో జడ్జికి ప్రత్యేక పూజలు జరిపారు. శ్రీ స్వామివారి విశేష శాలువా పూలదండతో సత్కరించారు. ఆలయముఖ మంటపంలో వేదాశీర్వచనం చేసిన వేద పండితులు తీర్థ ప్రసాదాలు అందజేయగా, స్వామి వారి చిత్రపటం,లడ్డు ప్రసాదం ఆలయ ఈఓ వెంకట్రావు అందజేశారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తి తో పాటు నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ మెంబర్ భరత్ పరషార్, తెలంగాణ లీగల్ సర్వీసెస్ అథారిటీ సభ్యులు పంచాక్షరి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు జిల్లా ప్రధాన న్యాయ మూర్తి జయరాజు, పిసిపి ఆకాంక్ష, జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి మాధవి లత యాదగిరిగుట్ట జూనియర్ సివిల్ జడ్జి చండీశ్వరి అదనపు కలెక్టర్ వీరారెడ్డి ఆర్డిఓ కృష్ణారెడ్డి దేవస్థాన డీఈవో దోర్బల భాస్కరశర్మ పాల్గొన్నారు.

# ఖనిజాల ఉత్పత్తిలో అత్యాధునిక సాంకేతికత

### సింగిల్ విండో ద్వారా లీజు రెన్యువల్స్

### ప్రపంచ మైనింగ్ సదస్సులో కేంద్ర బొగ్గు, గనుల మంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, జులై 4, ప్రభాతవార్త :** అత్యాధునిక సాంకేతికత వినియోగించి ఖనిజాలు ఉత్పత్తి చేయబోతున్నామని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి అన్నారు ఈ ఖనిజాల ఉత్పత్తిలో కోల్ ఇండియా కీలక పోషిస్తోందని చెప్పారు. హైదరాబాద్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రపంచ మైనింగ్ సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ అంతర్జాతీయ సదస్సులో మంత్రి కాపర్ విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేశారు. అనంతరం ఉత్తమ మైన్ క్లోజర్ పద్ధతుల ద్వారా స్థిరమైన మరియు బాధ్యతాయుతమైన మైనింగ్‌పై ఈ సదస్సులో చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆత్మ నిర్భర్ భారత్ కింద ఖనిజ ఉత్పత్తికి కోల్ ఇండియా అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. స్థానికుల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా కోల్ ఇండియా చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ఖనిజాల తవ్వకంలో పారదర్శంగా వ్యవహరిస్తోందని తెలిపారు. 500 మినరల్ బ్లాక్స్‌కు సంబంధించిన లీజ్ రెన్యువల్ సులభతరం అవుతోందని చెప్పారు. ఈ లీజ్ రెన్యూవల్స్ నిమిత్తం సింగిల్ విండో సిస్టం అందుబాటులోకి తెచ్చినట్లు వివరించారు. దీంతో అరుదైన ఖనిజాల ఉత్పత్తిలోకి కూడా కోల్ ఇండియా అడుగుపెట్టిందని చెప్పారు. భారతదేశ ఇంధన పరివర్తన, మౌలిక సదుపాయాల వృద్ధి మరియు విద్యుత్ వాహనాలు, సౌరశక్తి వంటి పర్యావరణ అనుకూల సాంకేతికతలకు అవసరమైన రాగి తదితర గనులపై దృష్టిసారించినట్లు పేర్కొన్నారు. ముడి పదార్థాల భద్రతను నిర్ధారిస్తూ పెరుగుతున్న దేశీయ డిమాండ్‌ను తీర్చడానికి విజన్ డాక్యుమెంట్ దీర్ఘకాలిక వ్యూహాన్ని అందిస్తుందని ఆయన వెల్లడించారు. హిందూస్తాన్ కాపర్ లిమిటెడ్, హిందాలకో ఇండస్ట్రీస్ లిమిటెడ్, కచ్ కాపర్ లిమిటెడ్, వేదాంత



లిమిటెడ్, ఇండో ఆసియా కాపర్ లిమిటెడ్, లోహమ్ వంటి కీలక వాటాదారులతో పాటు, ఇండియన్ ప్రైమరీ కాపర్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ మరియు ఇంటర్నేషనల్ కాపర్ అసోసియేషన్ వంటి పరిశ్రమ సంఘాలతో విస్తృత శ్రేణి సంప్రదింపుల ద్వారా ఈ డాక్యుమెంట్ అభివృద్ధి చేయబడిందని వివరించారు. 2047 నాటికి డిమాండ్ ఆరు రెట్లు పెరుగుతుందని కాపర్ విజన్ డాక్యుమెంట్ అంచనా వేస్తుందన్నారు. అలాగే 2030 నాటికి సంవత్సరానికి 5 మిలియన్ టన్నుల కరిగించే మరియు శుద్ధి చేసే సామర్థ్యాన్ని జోడించే ప్రణాళికలకు రూపకల్పన జరుగుతోందని వివరించారు. ఇది ప్రపంచ భాగస్వామ్యాల ద్వారా విదేశీ ఖనిజ ఆస్తులను భద్రపరచడం ద్వారా ద్వితీయ శుద్ధిని పెంచడం, దేశీయ రీసైక్లింగ్‌ను మెరుగుపరచడం, బహిరంగ మార్కెట్ దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడంపై దృష్టి పెడుతునట్లు వెల్లడించారు.

## డాక్టర్‌డే నాడు జరిగిన దాడిని ఖండించిన జూనియర్ వైద్యులు

**హైదరాబాద్ (గోషామహల్), జులై 4, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లాలో చల్మెడ ఆనందరావుపై మెడికల్ కాలేజ్‌లో మెడికోలపై జరిగిన దాడిని తెలంగాణ జూనియర్ డాక్టర్ అసోసియేషన్స్ ఖండించింది. తమకు రావాల్సిన స్టైఫండ్ కోసం శాంతియుతంగా నిరసన చేస్తున్న హౌస్ సర్జన్‌లపై కళాశాల యాజమాన్యం పోలీసులతో దౌర్జన్యం చేయిందని తెలంగాణ జూనియర్ డాక్టర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ అజయ్‌కుమార్‌గౌడ్ అన్నారు.

హైదరాబాద్ కోఠి మెడికల్ కళాశాల ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మెడికోలు, చేసిన సర్వీస్‌కు చెల్లించాల్సిన స్టైపండ్‌ను కళాశాల యాజమాన్యం ఇవ్వకపోవడం వల్లే వాళ్లు ఆందోళనకు దిగినట్లు చెప్పారు. పోలీసులు మెడికోలపై దుర్భాశలు అడుతూ,లాఠీచార్జ్ చేసేందుకు యత్నించారన్నారు. స్టైఫండ్ కోసం ప్రశ్నించిన 64మందిన్ని సస్పెండ్ చేశారని పేర్కొన్నారు.వారి హక్కుల కోసం పోరాడితేప్రైవేట్ మెడికల్ కళాశాల యాజమాన్యాలు పోలీసులను పెట్టించి జూనియర్ డాక్టర్స్‌పై దాడులు చేయించడం ఎంత వరకు సమంజసమన్ని ప్రశ్నించారు. త్వరలోనే ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి సమస్యను వివరిస్తామన్నారు. ఈసమావేశంలో జూడా అద్యక్షులు ఐజాక్‌న్యూటన్,ఉపాధ్యక్షులు గిరిప్రసాద్,డాక్టర్ సందీప్, ఉస్మానియా మెడికల్ కళాశాల అధ్యక్షులు డాక్టర్ అవినాష్‌రెడ్డి,వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 2 కేసుల్లో నాలుగు కిలోలకుపైగా గంజాయిని పట్టుకున్న ఎక్సైజ్ సిబ్బంది

**హైదరాబాద్, జులై 4, ప్రభాతవార్త:** సరూర్‌నగర్ ఎక్సైజ్‌స్టేషన్ పరిధిలో హల్మస్‌గూడ ప్రాంతంలో సాబావత్ హనుమ అనే వ్యక్తి గంజాయి అమ్మకాలు జరుపుతుండగా ఎస్‌టిఎఫ్‌సి టీం ఎస్సై శోభారాణి సిబ్బంది 3 కేజీల గంజాయిని పట్టుకున్నారు. నిందితుడు నల్లగొండ జిల్లా పిఏపల్లి మండలం చింతతాండ ప్రాంతానికి చెందినవాడిగా గుర్తించారు. ఈ ప్రాంతంలో నివాసముంటూ గంజాయి అమ్మకాలు జరుపుతున్నట్లు విచారణలో వెల్లడించారని ఎస్‌టిఎఫ్‌సి టీం సిఐ వెంకటేశ్వర్లు తెలిపారు. నిందితుడిని, గంజాయిని సరూర్‌నగర్ స్టేషన్‌లో అప్పగించామన్నారు. అదేవిధంగా ధూల్‌పేటలోని 13 1514/25 నివాసగృహంలో గంజాయి అమ్మకాలు జరుగుతున్నాయనే సమాచారం మేరకు ఎస్‌టిఎఫ్ ఎ టీమ్ సిబ్బంది దాడి నిర్వహించి 1.126 కేజీల గంజాయిని పట్టుకున్నారు. ఈ కేసులో మాయబాయి అనే మహిళను అరెస్టు చేసినట్లు టీమ్‌లీడర్ అంజిరెడ్డి తెలిపారు. బల్‌దేవ్‌సింగ్‌పై కూడ ఈ కేసుతో సంబంధం ఉండడంతో ఆయ నపై కూడ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. నింది తురాలిని ధూల్‌పేటలోని ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించారు.

## స్థానిక సంస్థల్లో 42 శాతం బిసి రిజర్వేషన్లు అమలు చేయకపోతే యుద్ధమే: ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, జులై 4, ప్రభాతవార్త:** స్థానిక సంస్థలో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయకపోతే రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధంగా ఉండాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య బీసీలకు పిలుపు నిచ్చారు.శుక్రవారం విద్యానగర్‌లోని బిసిభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు."కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టింది కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ చేశారు. కాంగ్రెస్ అధినేత రాహుల్‌గాంధీ రాష్ట్రంలోని ప్రతి సభలో జనాభా ప్రకారం రిజర్వేషన్లు పెంచుతామని ప్రకటించారు. రిజర్వేషన్లు పెంచడానికి కులాల వారీగా లెక్కలు తీశారు. అసెంబ్లీలో చట్టం చేశారు. జీవో తీయకుండా కోర్టు కొట్టివేస్తుందని ఊహాగానాలతో పెండింగ్‌లో పెట్టారు. స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. 73,74వ రాజ్యాంగ సవరణ చేసినప్పుడు రాజ్యాంగంలోని ఆర్టికల్ 246 డి6 ప్రకారం స్థానిక సంస్థలోని బీసీ రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి అధికారం ఇచ్చింది.ఈ నేపథ్యంలో అసెంబ్లీ చట్టం చేశారు. జీవో తీసి వెంటనే ఎన్నికలు జరపవచ్చు. అయితే న్యాయ నిపుణులతో చర్చించి ఏమైనా న్యాయమైన సమస్యలు భావిస్తే సుప్రీంకోర్టుకు ఎవరైనా వెళ్లిన బీసీలు కేసులు గెలిచే అవకాశం ఉంది. ఎందుకంటే జనాభా లెక్కలు ఉన్నవి. అసెంబ్లీ చట్టం చేశారు. అలాగే సుప్రీంకోర్టు ఈడబ్ల్యూ కేసులో 50 సీలింగ్ ఎత్తివేసింది. ఇప్పుడు అన్ని కోణాల్లో చూస్తే గెలిచే అవకాశం ఉంది. చట్ట ప్రకారమైన న్యాయప్రకారములను రాజ్యాంగపరమైన అవరోధాలు లేవు. కావున సుప్రీంకోర్టులో కేసు గెలుస్తుంది. వెంటనే జీవో తీసి ఎన్నికలు జరపాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఒకవేళ కేసు గెలవకపోతే పార్టీ బాధ్యత లోపాలు ప్రజలు కూడా చూసుకుంటారు. బీసీ సంఘాలు చూసుకుంటారు. ప్రజా ఉద్యమాల ద్వారా తాడోపేడో తేలుస్తాం".వెంటనే ప్రభుత్వం జీవో తీసి స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు.



## మాజీ సిఎం రోశయ్య వివాదరహితుడు

### ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే

### గాంధీభవన్‌లో రోశయ్య చిత్రపటానికి నివాళులు

**హైదరాబాద్, జులై 4, ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి రోశయ్య వివాదరహితుడు ప్రాంతీయ సరిహద్దులు లేని గొప్పవ్యక్తి అని ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే అన్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గే, ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మాజీముఖ్యమంత్రి రోశయ్య జయంతి ఘనంగా జరిపారు. మాజీ ముఖ్యమంత్రి రోశయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. రోశయ్య గొప్ప రాజకీయవేత్త అని కొనియాడారు.

## వైద్య ఆరోగ్యశాఖలో 2,363 పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ఆర్థిక శాఖ

**హైదరాబాద్, జులై 4, ప్రభాతవార్త:** తెలంగాణలోని నిరుద్యోగులకు ఆర్థికశాఖ శుభవార్త చెప్పింది.వైద్య,ఆరోగ్య శాఖలో దాదాపు 2,363 పోస్టు భర్తీకి ఆర్థిక శాఖ ఆమోదం తెలిపింది. ఈ మేరకు ఈ పోస్టుల భర్తీ కోసం వచ్చిన ప్రతిపాదనలకు స్టేట్ ఫైనాన్స్ డిపార్ట్మెంట్ శుక్రవారం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ పోస్టులను కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ పద్ధతిపై భర్తీ చేయనున్నారు. ఇప్పటికే గతంలోని ఉద్యోగులను కొనసాగిస్తూ జీవో ఇవ్వగా తాజాగా కొత్త నియామకానికి సంబంధించి ఆర్థిక శాఖ ఆమోదం లభించడంతో నిరుద్యోగుల్లో ఆనందం వ్యక్తమవుతోంది.

## రఘునందన్‌రావును పరామర్శించిన ఎంపి ధర్మపురి అరవింద్

**హైదరాబాద్ జులై 4 ప్రభాతవార్త:** మెదక్ ఎంపీ రఘునందన్‌రావు కాలికిగాయం కావడంతో శస్త్రచికిత్స చేయించుకుంటున్న సంగతితెలిసిందే. శుక్రవారం ఆయ నను నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ పరామర్శించారు. రఘు నందన్‌రావు ఇంటికి వెళ్లి ఆయనతో మాట్లాడారు. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో ఫోటో షేర్ చేసి అరవింద్ ఇంట్రెస్టింగ్ పోస్టు పెట్టారు. రఘు నందన్ రావును పరామర్శించి, వారి గురించి అడిగి తెలుసుకున్నానని అన్నారు. ఫొటోలో ధర్మపురి అరవింద్ స్టైలిష్ లుక్‌లో కనిపించడంతో స్వాగ్ అంటూ కామెంట్లు పెడుతున్నారు. ఇక గురువారం బండి సంజయ్ సైతం రఘునందన్‌రావును పరామర్శించారు. ఇదిలా ఉంటే తెలంగాణ బిజెపిలో ఇటీవల ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకున్నాయి. రఘునందన్‌రావు, ధర్మపురి అరవింద్, ఈటల రాజేందర్, రాజాసింగ్ బిజెపి చీఫ్ పదవిని ఆశించారు. కానీ ఆ పదవి రామచందర్‌రావుకు దక్కడంతో రాజాసింగ్ రాజీనామా చేస్తూ సంచలన నిర్ణయం తీసుకున్నారు. మరోవైపు అరవింద్.. రామచందర్ రావు అధ్యక్ష పదవిబాధ్యతలు స్వీకరించే కార్యక్రమానికి దూరంగా ఉన్నారు.

## బిసి రిజర్వేషన్లు పెంచాకే స్థానిక ఎన్నిక నిర్వహించాలి

### బిసి రిజర్వేషన్ల పెంపు కోసం కేంద్రంపై ఒత్తిడి పెంచాలి

### మల్లికార్జునఖర్గేతో బిసి సంఘాల భేటీ

**హైదరాబాద్, జులై 4, ప్రభాతవార్త:** బిసి రిజర్వేషన్ కోసం కేంద్రంపై ఒత్తిడి పెంచుతామని ఐఎసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే తెలిపారు.శుక్రవారం బిసిసంఘాల నేత జాజుల శ్రీనివాస్‌గౌడ్‌తో ఎఐసిసి చీఫ్ ఖర్గే సమావేశమైనారు. ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం బిసి రిజర్వేషన్లు 42 పెంచుతూ కేంద్రానికి పంపించిన బిల్లును చట్ట రూపంలో దాల్చడానికి జాతీయస్థాయిలో కేంద్రం ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని సూచించారు. బిసి రిజర్వేషన్లను 42 శాతానికి పెంచిన తర్వాతనే రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించాలని శ్రీనివాస్‌గౌడ్ విజ్ఞప్తి చేశారు. అఖిలపక్షాన్ని కేంద్రంకు తీసుకొని వెళ్ళేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూనుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వంలో జనాభా ప్రకారం నామినేటెడ్ పోస్టులు, ప్రభుత్వ కీలక పదవులలో, బిసిలకు జనాభా ప్రకారం కేటాయించాలన్నారు బిసిలకు ఉపముఖ్యమంత్రి తో పాటు మరో ఇద్దరు బిసిలకు మంత్రివర్గంలో అవకాశం కల్పించాల న్నారు. దేశవ్యాప్తంగా కులగనన కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన తర్వాత జనాభా దామాస్ ప్రకారం బిసి రిజర్వేషన్లు పెంచాలని, దేశంలోని సామాజిక రిజర్వేషన్లపై ఉన్న 50 శాతం పరిమితిని ఎత్తివేయాలని, మహిళా బిల్లులో బిసి మహిళలకు సపోర్టు కల్పించాలని,బిసిలకు చట్టసభలో రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని, ఇందుకోసం దేశవ్యాప్తంగా యుపిఎ పార్టీల పక్షాన పోరాడాలని మల్లికార్జున ఖర్గేను జాజుల శ్రీనివాస్ గౌడ్ కోరారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, బిసి కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి, మాత్మ జ్యోతిబాపూలే జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ చిన్న శ్రీశైలం యాదవ్, ప్రొఫెసర్ బాగయ్యా, కుల్కచర్ల శ్రీనివాస్, తాటికొండ విక్రమ్ గౌడ్, కనకాల శ్యాంకుర్మా, గొడుగు మహేష్ యాదవ్,ఈడిగ శ్రీనివాస్ గౌడ్, నరేష్ ప్రజాపతి, జాజుల లింగ గౌడ్, సంధ్య, సమతా యాదవ్, గూడూరు భాస్కర్, గంగిరెడ్డుల నరసింహా, పానుగంటి విజయకుమార్, తదితరులు పాల్గొన్నారు

# 50 యేళ్లలో ఒక్క బిసినైనా సిఎం చేశారా?

### కాంగ్రెస్‌పై కేంద్రమంత్రి బండి సంజయ్ ఆగ్రహం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 4:** కాంగ్రెస్ పార్టీ నిర్వహించ తలపెట్టిన సభపై కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ సభ పేరును 'సామాజిక అన్యాయ సమరభేరి'గా మార్చుకోవాలని ఎద్దేవా చేశారు. ఏ అర్హతతో కాంగ్రెస్ పార్టీ సమరభేరి నిర్వహిస్తోందని ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ ప్రశ్నించారు. '50 ఏళ్లకు పైగా దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ ఒక్క బీసీ నేతకైనా ప్రధాని పదవి ఇచ్చిందా? కనీసం ఒక్క బీసీనైనా ముఖ్య మంత్రిని చేసిందా?' అని సూటిగా ప్రశ్నించారు. రాష్ట్రంలో జనాభాలో సగభాగం ఉన్న బీసీలకు కేబినెట్‌లో ఎన్ని మంత్రి పదవులు కేటాయించారని ఆయన నిలదీశారు. పొన్నం ప్రభాకర్‌కు మంత్రి పదవి ఇవ్వడంతో బీసీల గొంతు వినిపిస్తోందని, అలాంటప్పుడు మిగతా బీసీలకు ఎందుకు అవకాశ మివ్వలేదని అన్నారు. ఇచ్చిన 6 గ్యారంటీలను కూడా అమలు చేయడంలో విఫలమయ్యారని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో యూరియా కొరత అంశంపై కూడా బండి సంజయ్ స్పందించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బీజేపీ వైపు మొగ్గు చూపుతున్నారని, ఇది చూసి ఓర్వలేకే



కాంగ్రెస్ ప్రభుత్వం యూరియా కొరత పేరుతో డ్రామాలు ఆడుతోందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకే ఈ తరహా రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును అధికారులు తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. రాష్ట్రం అడిగిన దానికంటే అదనంగా యూరియా సరఫరా చేసేందుకు కేంద్రం సానుకూలంగా ఉందని, ఈ వాస్త వాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ముందు ఉంచాలని ఆయన కోరారు.

# సమరభేరి సక్సెస్‌తో కాంగ్రెస్ కేడర్‌లో నయా జోష్

### 50 వేలకుపైగా పాల్గొన్న గ్రామ కాంగ్రెస్ నేతలు

**హైదరాబాద్, జులై 4, ప్రభాతవార్త:** తెలంగాణ కాంగ్రెస్ నేతృత్వంలో ఎల్‌బి స్టేడియంలో శుక్రవారం మధ్యాహ్నం మూడుగంటలకు నిర్వహించిన సామాజిక న్యాయ సమరభేరి సభ విజయవంతంగా ముగిసింది. టిపిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సభకు వేలాదిగా గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు హాజరై ప్రాంగణాన్ని జనసంద్రంగా మార్చారు.ఈ సభకు ఎఐసిసి జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పలువురు రాష్ట్ర మంత్రులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని, నైతిక బలాన్ని ఈ సభ మరోసారి రుజువు చేసినట్లైంది. గ్రామీణ స్థాయి నుండి వందలాది బస్సులు, వాహనాల్లో కార్యకర్తలు సభకు తరలివచ్చారు. ప్రతి నియోజకవర్గం నుండి బండి వెనుక బండి కట్టి తరలివచ్చిన తీరుతో సభకు విశేష ఆకర్షణగా నిలిచింది.సభ సక్సెస్ చేసేందుకు పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ముందుగానే ఉపాధ్యక్షులను, ప్రధాన కార్యదర్శులను నియోజక వర్గాలకు బాధ్యులుగా నియమించి క్షేత్రస్థాయి పరిశీలన చేయడంతో విజయవంతం అయిన సభ ఈ సభ విజయవంతం కావడంలో టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పాత్ర ముఖ్యమైంది. అధ్యక్ష హోదాలో తొలి భారీ సభను ఘనంగా నిర్వహించి తన నాయకత్వ ప్రతిభను చాటారు. సభలో మల్లికార్జున్ ఖర్గే, రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, మహేష్ గౌడ్ ప్రసంగాలు హైలెట్‌గా నిలిచాయి. ప్రజల సమస్యలు, సామాజిక న్యాయం పట్ల కాంగ్రెస్ నిబద్ధతను వారు స్పష్టంగా వ్యక్తీకరించారు. మొత్తం మీద సామాజిక న్యాయభేరి గ్రాండ్ సక్సెస్ తో హస్తం పార్టీ నేతల్లో జోష్ నెలకొంది.

# మళ్లీ టి20 ఛాంపియన్స్ లీగ్

## • టైటిల్ విన్నర్స్ జట్ల మధ్య బిగ్ ఫైట్ • రాయల్ ఛాలెంజర్స్‌కు మరో ఛాన్స్





**న్యూఢిల్లీ:** ఐపిఎల్ సక్సెస్ తరువాత దాదాపు ప్రతి దేశం ఈ లీగ్స్‌ని జరుపుతున్నాయి. ప్రస్తుతం ఇంటర్నేషనల్ లీగ్స్ ఏకంగా 25పైనే ఉన్నాయి. అయితే ఒక్కప్పుడు టి20 ఛాంపియన్స్ లీగ్ ఉండేది. అది కేవలం ఐపిఎల్, బిగ్‌బాష్ లీగ్, ఇంగ్లాండ్ కౌంటీల్లో టాప్ 2 టీమ్స్ అంటే విన్నర్, రన్నర్స్ మాత్రమే ఆడేవి. ఇలా టి20 లీగుల్లో టాప్ 2 టీమ్స్ ఆడేవి. మొదట 2009లో ప్రారంభమైన చాంపియన్స్ లీగ్, 2014 వరకు నడిచింది. అయితే 2015లో టెలివిజన్ రేటింగులు తక్కువగా ఉండటం, స్పాన్సర్షిప్ స్ట్రగుల్స్ కారణంగా ఈ లీగ్‌ను రద్దు చేశారు. ఇక ఈ లీగ్‌లో చెన్నై సూపర్ కింగ్స్, ముంబై ఇండియన్స్ రెండు టైటిళ్లతో అత్యంత విజయవంతమైన జట్లుగాకూడా నిలిచాయి. ఆ తర్వాత ఈలీగ్‌ను నిర్వహించటం ఆపేశారు. చివరగా ఈ లీగ్ 2014లో జరిగింది. అయితే ఇప్పుడు ఇదే లీగ్ మళ్లీ నిర్వహించటానికి ప్లాన్ చేస్తున్నారు. వరల్డ్ క్లబ్ టి20 ఛాంపియన్‌షిప్ పేరిట ఒకలీగ్‌ను 2026 నుంచి నిర్వహించబో తున్నారు. ఇందులో ఐపిఎల్, బిగ్ బాష్ లీగ్, పాకిస్థాన్ సూపర్ లీగ్, ది హండ్రెడ్, ఎస్ఎ టి20 లీగ్స్‌లో ఛాంపియన్స్‌గా నిలిచినజట్లు తలపడతాయి. ఇలా ప్రపంచవ్యాప్తంగా ఉన్న టాప్ 20 లీగ్స్ నుంచి టైటిల్ విన్నర్ జట్లను తీసుకుంటారు. వారందరూ ఇక్కడ మరోసారి తలపడతారు. ఇంగ్లాండ్ ఇకపై హండ్రెడ్ లీగ్‌లో విన్నర్‌గా నిలిచిన జట్టునే పంపనుంది. అంతకు ముందు ఛాంపియన్స్‌లీగ్ టైంలో టి20 బ్లాస్ట్ టైటిల్ విన్నర్ జట్టునే పంపేవారు. అయితే ఇప్పుడు ఆ జట్లను కాకుండా హండ్రెడ్ లీగ్ టైటిల్ విజేతను పంపనున్నట్లు తెలుస్తోంది. ఈ టోర్నీ ఖాయమైతే ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్) ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు–పాకిస్థాన్ సూపర్ లీగ్ (పిఎస్ఎల్) విజేత లాహోర్ ఖలందర్స్ తలపడే ఛాన్స్ ఉంటుంది. ఐపిఎల్ 2025లో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు జట్టు మొదటిసారిగా ఛాంపియన్స్‌గా అవతరించగా, పిఎస్ఎల్ 2025 విజేతగా లాహోర్ ఖలందర్స్ నిలిచింది. ఈ క్రమంలో ఈ మ్యాచ్ సైతం భారత్ పాకిస్థాన్ లెవెల్‌లో క్రేజ్ సాధించే ఛాన్స్ ఉంది. రాయల్‌ఛాలెంజర్స్‌నుంచి విరాట్ కోహ్లి, పెషావార్ నుంచి అజాం బాబర్ మధ్య తగ్గ పోటీ ఖాయం. ఈ మ్యాచ్‌తో టోర్నమెంట్ క్రేజ్, రెవెన్యూ, స్పాన్సర్లు కూడా అమాతం పెరుగుతారు. మొత్తం టోర్నీలోనే అత్యధిక రెవెన్యూ జనరేట్ చేసే మ్యాచ్ ఇదే అవుతుందనడంలో సందేహం లేదు.





## సూపర్ యునైటెడ్ రాపిడ్ బ్లిట్జ్‌లో..
# గుకేష్ సంచలన విజయం
### వరల్డ్ నెంబర్ 1 కార్ల్‌సెన్ ఓటమి

**న్యూఢిల్లీ:** సూపర్ యునైటెడ్ రాపిడ్ బ్లిట్జ్–2025 టోర్నమెంట్‌లో భారత్ గ్రాండ్ మాస్టర్ దొమ్మరాజు గుకేష్ ప్రపంచ నెంబర్ 1ను ఓడించి సంచలన విజయం సాధించాడు. రెండు రోజుల రాపిడ్ తర్వాత గుకేష్ వరుసగా ఐదు విజయాలు నమోదు చేసి పోటీలో ముందంజ వేశాడు. ఈ చెస్ టోర్నమెంట్ ఆరో రౌండ్‌లో ప్రపంచ ఛాంపియన్ గుకేష్ తన ప్రత్యర్థి ప్రపంచ నంబర్ 1 మరియు ఐదుసార్లు ప్రపంచ ఛాంపియన్ మాగ్నస్ కార్ల్‌సెన్‌పై ఘన విజయం సాధించాడు. ఈ సంవత్సరం ప్రారంభంలో నార్వే చెస్‌లో క్లాసికల్ విజయం తర్వాత మాగ్నస్‌పై గుకేష్ సాధించిన రెండవ వరుస విజయం ఇది. ఈ విజయం ఆరు రాపిడ్ రౌండ్ల తర్వాత 10 పాయింట్లతో లీడర్‌బోర్డ్‌లో అగ్రస్థానానికి చేరుకుంది. ఈ ఈవెంట్‌లో గుకేష్ వరుసగా ఐదు మ్యాచ్‌ల విజయాల పరంపరను కొనసాగిస్తున్నాడు. రెండవ రోజు త్రీ ఫర్ త్రీ తో సహా, ఇది మూడు చివరి రౌండ్లతో ర్యాపిడ్ సెగ్మెంట్‌ను గెలుచుకునేందుకు తన స్థానాన్ని బలపరుస్తుంది. గుకేష్ తదుపరి చివరి మూడు రాపిడ్ మ్యాచ్‌లలో నెదర్లాండ్స్‌కు చెందిన అనిష్ గిరి, క్రొయేషియాకు చెందిన ఇవాన్ సారిక్, ఆపై అమెరికాకుచెందిన వెస్లీ సోతో తలపడతాడు. లీడర్ బోర్డ్‌లో తన 2 పాయింట్ల ఆధిక్యాన్ని కొనసాగించాలనే లక్ష్యంతో గుకేష్ వ్యూహాత్మకంగా ప్రత్యర్థులను ఇరుకున పెట్టాలని భావిస్తున్నాడు. మరోవైపు ఆర్ ప్రజ్ఞానంద డ్రా ల పరంపర కొనసాగుతోంది. ఆరు రౌండ్లలో ఐదు డ్రాలతో, ఐదవ రౌండ్‌లో మాగ్నస్ కార్ల్‌సెన్‌తో జరిగిన మ్యాచ్‌తో సహా, 5 పాయింట్లతో అతను ఏడవ స్థానంలోనిలిచాడు. అతను ఇంకా ఈటోర్నమెంట్‌లో తన తొలివిజయాన్ని నమోదు చేసుకోలేదు.

## ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో..
# మెక్సికో విజయం
### 1-0 తేడాతో హోండురాస్ ఓటమి

**న్యూఢిల్లీ:** ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో మెక్సికో సూపర్ విజయంసాధించింది. రౌల్ జిమెనెజ్ 50వ నిమిషంలో 16ఏళ్ల గిల్బర్టో మోరా సహాయంతో గోల్‌చేశాడు. దీంతో మెక్సికో శుక్రవారం హోండురాస్‌పై 1-0 తేడాతో విజయం సాధించి 12వ గోల్డ్ కప్ ఫైనల్‌కు చేరుకుంది. రెండవ అర్ధభాగం ప్రారంభంలో అలెక్సిస్‌వేగా బాక్స్ పైభాగంలో మోరాకు పాస్ ఇవ్వడంద్వారా ప్రారంభించిన ఆటతో మెక్సికో విజయం సాధించింది. అతను తన కెరీర్‌లో ఎడ్రిక్ మెంజివర్‌ను ఓడించి తన 42వ అంతర్జాతీయ గోల్‌ను నమోదు చేశాడు. కొన్ని నిమిషాల తర్వాత 17వ ర్యాంక్‌లో ఉన్నమెక్సికో ఆధిక్యాన్ని పెంచుకుంది, ఎడ్సన్ అల్వారెజ్ సెట్‌పీస్‌లో గోల్ కొట్టాడు, కానీ వీడియో రివ్యూలో అతను ఆఫ్‌సైడ్ అని తేలిన తర్వాత అది తిరస్కరించబడింది. గత రెండు ఆటల్లో గోల్ వైపు ఎటువంటి షాట్‌లను ఎదుర్కోకపోవడంతో, మెక్సికన్ గోలీ లూయిస్ మలగాన్ బాక్స్ వెలుపల నుండి డిక్సన్ రామిరెజ్ కొట్టినషాట్‌నుసులభంగా సేవ్‌చేశాడు. ఆట చివరిలో ఎల్ ట్రైస్‌కు రెండు మంచి ఛాన్స్ దక్కాయి.

## వెస్టిండీస్ రెండో టెస్టులో..
# ఆస్ట్రేలియా 286 రన్స్‌కు ఆలౌట్



**న్యూఢిల్లీ:** వెస్టిండీస్‌తో ప్రారంభమైన రెండో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 286 పరుగులకు ఆలౌట్ అయింది. గ్రెనడాలోని నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరిగిన రెండో టెస్ట్‌లో మొదటిరోజు ఆస్ట్రేలియన్ టాప్‌ఆర్డర్‌ను వెస్టిండీస్ పేసర్లు చిత్తు చేశారు, కానీ లోయర్ ఆర్డర్ సహకారం పాట్ కమ్మిన్స్ జట్టును 286 పరుగులకు ఆలౌట్ చేయడంలో సహాయపడింది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో ఉన్న ఆస్ట్రేలియా, టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ ఎంచుకుంది. ఓపెనర్లు సామ్ కాన్‌స్టాస్ మరియు ఉస్మాన్ ఖవాజా మొదటి 11 ఓవర్లలో 47 పరుగులు జోడించారు, కానీ వెస్టిండీస్ తిరిగి పుంజుకుని పర్యాటక జట్టును 50/3కి తగ్గించింది. ట్రావిస్ హెడ్ మరియు కామెరాన్ గ్రీన్ కలిసి జట్టును ఎదురుదాడి చేసి 61 బంతుల్లో 43 పరుగులు జోడించారు. అయితే, లంచ్ సమయానికి ట్రావిస్ హెడ్ 37బంతుల్లో 26 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. మొదటి సెషన్‌లో ఆస్ట్రేలియా నాలుగు కంటే ఎక్కువ పరుగుల రేటుతో స్కోరు చేసింది, కానీ నాలుగు వికెట్లు కూడా కోల్పోయింది. ఆస్ట్రేలియా జట్టులో 110 పరుగులకే కోల్పోయిన తర్వాత బ్యూ వెబ్‌స్టర్ మరియు అలెక్స్ కారీ 150 బంతుల్లో 112 పరుగుల కీలకమైన భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఈ భాగస్వామ్యం కేవలం 150 బంతుల్లోనే 112 పరుగులు చేసింది. జస్టిన్ గ్రీవ్స్ కేవలం 81 బంతుల్లో 10 ఫోర్లు మరియు ఒకే ఒక సిక్సర్‌తో 63 పరుగులు చేశాడు. దీనితర్వాత, పాట్ కమ్మిన్స్ 20బంతుల్లో 17 పరుగులు చేసి వెస్టిండీస్ బౌలర్లను నిరాశపరిచాడు. విండీస్ ఆస్ట్రేలియా ఇన్నింగ్స్‌ను త్వరగా ముగించాలని చూస్తుండగా, మిచెల్ స్టార్క్ ఆరు పరుగులు చేసి నిష్క్రమించాడు. వెబ్‌స్టర్ 115 బంతుల్లో 60 పరుగులు చేసి ఘన విజయం సాధించి దురదృష్టవశాత్తు రనౌట్ అయ్యాడు. నాథన్ లియాన్ మరియు జోష్ హేజిల్‌వుడ్ మధ్య చివరి వికెట్ భాగస్వామ్యం 16 బంతుల్లో 19 పరుగులు జోడించింది, చివరికి ఆస్ట్రేలియా 66.5ఓవర్లలో 286 పరుగులకు ఆలౌట్ అయింది. వెస్టిండీస్ బౌలర్లలో అల్జారి జోసెఫ్ నాలుగు వికెట్లు పడగొట్టాడు.

# వింబుల్డన్ టోర్నీలో పావోలిని ఓటమి



**న్యూఢిల్లీ:** ఇప్పటికే రెండో సీడ్ కోకో గాఫ్, మూడో సెజ్సికా పెగూలా, ఐదో సీడ్ కిన్‌వెన్ జెంగ్, తొమ్మిదో సీడ్ పౌలా బదోసా తొలి రౌండ్‌లోనే నిష్క్రమించగా, తాజాగా వీరి సరసన గత ఏడాది రన్నరప్, నాలుగో సీడ్ జాస్మిన్ పావోలిని చేరింది. శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో రష్యాకు చెందిన ప్రపంచ 80వ ర్యాంకర్, అన్‌సీడెడ్ కామిలా రఖీమోవా అద్భుత ఆటతో పావోలిని ఆటకట్టించి మూడో రౌండ్‌లోకి దూసుకెళ్లింది. కామిలా రఖీమోవా 4-6, 6-4, 6-4 తేడాతో ప్రపంచ ఐదో ర్యాంకర్, నాలుగో సీడ్ పావోలినిపై సంచలన విజయం సాధించింది. తద్వారా తన కెరీర్‌లో మూడోసారి ఓ గ్రాండ్‌స్లామ్ టోర్నీలో మూడో రౌండ్‌కు చేరుకుంది. గత ఏడాది ఫ్రెంచ్ ఓపెన్ ఫైనల్లో స్వియాటెక్ చేతిలో వింబుల్డన్ టోర్నీ ఫైనల్లో క్రెజికోవా చేతిలో ఓడిపోయి రన్నరప్‌గా నిలిచిన పావోలిని ఈ ఏడాది మాత్రం ఆవించిన స్థాయిలో రాణించలేకపోయింది. రఖీమోవాతో జరిగిన పోరులో తొలి సెట్‌ను నెగ్గిన పావోలిని ఆ తర్వాత తడబడింది. 2 గంటల 19 నిముషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో పావోలిని 40 అనవసర తప్పిదాలు చేసి, 23 విన్నర్స్ కొట్టింది. తన సర్వీస్‌ను మూడుసార్లు కోల్పోయి, ప్రత్యర్థి సర్వీస్‌ను రెండుసార్లు బ్రేక్ చేసింది. రఖీమోవా 26 విన్నర్స్ కొట్టింది. నెట్ వద్దకు 12 సార్లు దూసుకొచ్చి ఎనిమిదిసార్లు పాయింట్లు గెలిచింది. మరోవైపు డిఫెండింగ్ ఛాంపియన్ చెక్ రిపబ్లిక్‌కు చెందిన క్రెజికోవా మాజీ నంబర్ వన్, జపాన్‌కు చెందిన నయోమి ఒసాకా, ఏడో సీడ్, రష్యాకు చెందిన మిరా అంద్రీవా, ఎనిమిదో సీడ్, పోలెండ్‌కు చెందిన ఇగా స్వియాటెక్, మాజీ ఛాంపియన్, కజకిస్తాన్‌కు చెందిన రిబాకినా, పదో సీడ్, అమెరికాకు చెందిన ఎమ్మా నవారో మూడో రౌండ్‌లోకి అడుగు పెట్టారు.

# యుఎస్ సంస్థ జేన్‌స్ట్రీట్‌పై సెబి మార్కెట్ బ్యాన్!

### రూ.4844 కోట్లకు లెక్కలు చెప్పాలని ఉత్తర్వులు

**ముంబై,జూలై 4:** అమెరికా ట్రేడింగ్ సంస్థ జేన్‌స్ట్రీట్‌ను మార్కెట్లలో పాల్గొనేందుకు సెబి నిషేధం విధించింది. అమెరికా ట్రేడింగ్ సంస్థ అయిన జేన్‌స్ట్రీట్ అత్యాధునిక విశ్లేషణలు తీసుకుని దేశీయ సెక్యూరిటీ మార్కెట్లను తన పరిధిలోకి తీసుకుని మార్కెట్లలో అవకతవకలకు పాల్పడుతున్నట్లు గుర్తించిన సెబి తాత్కాలికంగా నిషేధించాలని ఆదేశాలు జారీచేసింది. చట్టవ్యతిరేకంగా 4844 కోట్ల మేర నిధులు దుర్వినియోగం చేసిందని సెబి ప్రకటించింది. అక్రమంగా సంపాదించినట్లుగా నిర్ధారణ అయిన ఈ సొమ్ముకు ఆధారాలు చూపించేంతవరకూ జేన్‌స్ట్రీట్‌పై నిషేధం కొనసాగుతుందని సెబీ ప్రకటించింది. ఇకపై స్టాక్ మార్కెట్లు కూడా జెఎస్‌గ్రూప్ లావాదేవీలు కార్యకలాపాలను నిశితంగా గమనించాలని ఉత్తర్వులు జారీచేసింది. ప్రత్యక్షంగా కానీ పరోక్షంగా కానీ ఎలాంటి మార్కెట్ లావాదేవీల్లో జెఎస్‌గ్రూప్ పాల్గొనేందుకు వీలులేదని సెబి తన 105 పేజీల ఉత్తర్వుల్లో వెల్లడించింది. సెబి పూర్తికాలపు సభ్యులు అనంత్‌నారాయణ్ ఈ ఉత్తర్వులు జారీచేసారు. జెఎస్‌గ్రూప్ ఆప్షన్స్ విభాగంలో భారీ పొజిషన్లు తీసుకుంటున్నది. తర్వాత స్టాక్ మార్కెట్లను ప్రభావితంచేసేవిధంగా ఈ పొజిషన్లు తీసుకుంటున్నట్లు తేలింది. వారం సూచీ ఆప్షన్, పరిమితి ముగుసునతన్న రోజులను చూసి నగదు, ఫ్యూచర్ మార్కెట్లలో చెప్పుకోదగిన సంఖ్యలో ప్రభావితంచేసేవిధంగా లావాదేవీలున్నట్లు సెబి గుర్తించింది. స్టాక్‌సూచీల స్థాయిలను తారుమారు చేయడం ద్వారా భారీ లాభాలను ఆర్జించినట్లు సెబి తన విచారణ నివేదికలో పేర్కొంది. 12 బ్యాంకు నిఫ్టీ స్టాక్స్‌కొనుగోలు ద్వారా ఈ లావాదేవీలునిర్వహించింది. భారీ కొనుగోళ్లుచేసి ఈ స్టాక్‌పై ప్రభావం చూపించింది. తద్వారా ఇతర ట్రేడర్లు కూడా భారీ కొనుగోళ్లు చేయడంద్వారా లాభాలను ఆర్జించినట్లు తెలుస్తోంది. జేన్‌స్ట్రీట్‌గ్రూప్ నిబంధనలకు విరుద్ధంగా అత్యధికసంఖ్యలో కొనుగోలు ఆర్డర్లు ఇచ్చింది. బ్యాంకు నిఫ్టీ సంబంధిత స్టాక్స్‌లోనగదు, ఫ్యూచర్ సెగ్మెంట్లలో కూడా ఇదేవిధంగా ఆర్డర్లు ఇచ్చినట్లు సెబి తన నివేదికలో వెల్లడించింది. దీనివల్ల స్టాక్‌ధరలు గణనీయంగా పెరిగిపోతాయన్నారు. పిఎఫ్‌యుటిపి నిబంధనలను ఉల్లంఘించి ట్రేడింగ్‌లో అవకతవకలకు పాల్పడిందని సెబి తన నివేదికలోప ఒందుపరిచింది. జనవరి 2023 నుంచి 2025 మార్చి మధ్యకాలంలోజేన్‌స్ట్రీట్ సుమారు 44,358 కోట్లు ఆర్జించింది. స్టాక్ ఫ్యూచర్స్‌లో 7208కోట్లు నష్టపోయింది. 191కోట్లుసూచీ ఫ్యూచర్స్‌లోను నగదు విభాగంలో 288 కోట్లు నష్టపోయి నట్లు తేలింది. మొత్తంగాచూస్తే 36,671 కోట్లు లాభపడిందని, ఇదంతా కూడా తన వద్ద ఉన్న అధునాతన టెక్నాలజీని ఉపయోగించి సూచీలను తన అధీనంలోకి తీసుకోవడం ద్వారా నియమవిరుద్ధంగా లావాదేవీలు సాగించి అనుచిత లబ్దిని పొందిందని సెబి ప్రస్తావించింది.





# నిధుల సమీకరణలో ఫిన్‌టెక్ స్టార్టప్‌లు టాప్!

**ముంబై, జూలై 4:** భారత్ ఆర్థికరంగంలో ఫిన్‌టెక్ స్టార్టప్ నిధులసమీకరణ ప్రపంచంలోనే మూడోస్థానంలో నిలిచింది. 2025 మొదటి ఆరునెలల్లో అమెరికా, బ్రిటన్‌ల తర్వాత భారత్ ఫిన్‌టెక్ స్టార్టప్‌లు భారీ నిధులు సమీకరించాయి. మొత్తం 889 మిలియన్ డాలర్ల నిధులు సమీకరించినట్లు ట్రాక్షన్ జియో సెమీ యాన్యువల్ ఇండియా ఫిన్‌టెక్ రిపోర్టు ప్రస్తావించింది. అయితే 2024 రెండో అర్థభాగంలో 1.2 బిలియన్ డాలర్లతో పోలిస్తే 26శాతం క్షీణించింది. గత ఏడాది ఆరునెలల కాలంతో చూసినా ఐదుశాతం తగ్గినట్లు సర్వేలో తేలింది. ఇతర దేశాల్లో కూడా అదే స్థాయిలో నిధుల సమీకరణ ఉండటంతో 2025 మొదటి అర్థభాగంలో భారత్ మూడో స్థానంలో నిలిచింది. 2024 రెండో అర్థభాగంలో 10శాతంపెరిగి 361 మిలియన్ డాలర్లకు చేరింది. అలాగే గత ఏడాది మొదటి అర్థభాగంతో పోలిస్తే 9శాతం పెరుగుదల నమోదు చేసినట్లు ట్రాక్షన్ జియో సర్వేలో తేలింది. సీడ్‌స్టేజ్ పెట్టుబడులపరంగా చూస్తే మందగించాయి. 91.2 మిలియన్ డాలర్లు మాత్రమే ఉన్నట్లు తేలింది. గత ఏడాది అర్ధబాగంతోపోలిస్తే 27శాతం మందగించినట్లు తేలింది. ట్రాక్షన్ జియో సహవ్యవస్థాపకులు నేహా సింగ్ మాట్లాడుతూ ఇన్వెస్టర్ల సెంటిమెంట్ మాత్రం బలంగా ఉందని కొత్తకొత్త సృజనాత్మక ఆవిష్కరణలవైపు ఇన్వెస్టర్లు ఫోకస్ పెడుతున్నట్లు తేల్చారు. ఇక విలీనాలు, కొనుగోళ్ల (ఎంఅండ్ఎ) పరంగాచూస్తే మొదటి అర్ధసంవత్సరంలో 16 డీల్స్ జరిగాయి. 2025 మొదటి ఆరునెలల్లో గత ఏడాదితోపోలిస్తే 45శాతం పెరిగాయి. కీలక లావాదేవీలు పరంగాచూస్తే గ్రోసంస్థ 150 మిలియన్ డాలర్ల ఫిస్‌డమ్, ఇన్‌క్రెడ్‌మనీ సంస్థలను 35 మిలియన్ డాలర్లతో స్టాకో డీల్ వంటివి ముఖ్యంగా చెప్పుకోవచ్చు. మొదటి అర్థభాగంలో కేవలం ఒకే ఒక్కయూనికార్న్ వచ్చింది. ఇక రెండో అర్థభాగంలో గత ఏడాది ఒక్క యూనికార్న్ కూడా నిధుల సమీకరణలో అంచనాలను అధిగమించలేకపోయింది.



# ఎన్ఎస్ఇ ఐపిఒ వస్తే దమానీకి రికార్డులే!

**ముంబై, జూలై 4:** నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజీ (ఎన్ఎస్ఈ) పబ్లిక్ ఇష్యూకు వస్తే.. ప్రముఖ మదుపరి, డీమార్ట్ అధినేత రాధా కిషన్ దమానీకి లాభాలపంటే!. ఎందుకంటే ఎన్ఎస్ఈలో దమానీకి 1.58శాతం (3.91 కోట్ల షేర్లు) వాటా ఉంది. 2020 జనవరి మార్చిలో విదేశీ పెట్టుబడిదారు నార్వెస్ట్ వెంచర్ పార్ట్‌నర్స్ నుంచి ఈ వాటాను దమానీ కొనుగోలు చేశారు. ఎన్ఎస్ఈ షేర్ల విలువ ఎం? ఎన్ఎస్ఈ షేరు ఎక్స్ఛేంజీల్లో నమోదు కాలేదు. అయితే అన్‌లిస్టెడ్ షేరు ధర ఒక్కోటి రూ.2,389 పలుకుతోంది. ఫలితంగా దమానీ దగ్గర ఉన్న ఎన్ఎస్ఈ షేర్ల నికర విలువే రూ.9,341 కోట్లు అవుతుంది. కాగా.. ఎంతో కాలంగా ఐపీఓకు వచ్చేందుకు, సెబీ అనుమతుల కోసం ఎన్ఎస్ఈ వేచిచూస్తోంది. ఈ ఆర్థిక సంవత్సరంలో ఈ కల నెరవేరుతుందని భావిస్తున్నారు. దమానీ వాటా విక్రయిస్తారా? సాధారణంగా పెద్ద సంస్థలు ఐపీఓ ద్వారా నిధులు సమీకరించేప్పుడు, ఆఫర్ ఫర్ సేల్ కింద ప్రమోటర్లు – ప్రస్తుత వాటాదార్లు కొంత వాటాలు విక్రయించి, ప్రయోజనం పొందుతారు. ఎన్ఎస్ఈ ఐపీఓలో దమానీ తన వాటా షేర్లను విక్రయిస్తారా? లేదంటే కొనసాగిస్తారా? అనే దానిపై స్పష్టత లేదు. విక్రయిస్తే మాత్రం, ఆయన తన పెట్టుబడిపై గణనీయ ప్రతిఫలాన్ని పొందుతారనేది మార్కెట్ వర్గాల విశ్లేషణ. పెద్ద కంపెనీలు ఐపీఓ సమయంలో ద్వారా ప్రమోటర్లు, వృద్ధి చెందిన వాటాదారులు షేర్లు విక్రయిస్తారు.






# వాణిజ్యం

# భారత్‌లో తొలి యుపిఐ బ్యాంకు

**ముంబై, జులై 4:** ఈ రోజుల్లో టెక్నాలజీ పెరిగిపోయింది. ఒకప్పుడు బ్యాంకులకు వెళ్లి పనులు చేసుకునే వారు నేడు ఇంట్లోనే ఉండి అన్ని పనులు చేసుకునే టెక్నాలజీ వచ్చేసింది. ఇక ప్రస్తుతం ఆన్‌లైన్ చెల్లింపుల పద్ధతుల్లో సులభమైన మార్గాలు వచ్చాయి. దేశంలో యూపీఐ వ్యవస్థ ఎంతగానో విస్తరించింది. ప్రతి రోజు కోట్లాది రూపాయలు యూపీఐ లావాదేవీలు జరుగుతున్నాయి. దేశంలో యూపీఐ సేవలు వచ్చిన తర్వాత మరింత సులభం అయిపోయింది. ఇక దేశంలోని ప్రతి ఒక్కరికీ బ్యాంకింగ్ సేవలను అందించాలనే ఉద్దేశంతో స్లైస్ బ్యాంక్ యుపిఐ ఆధారిత క్రెడిట్ కార్డును విడుదల చేసింది. దీని ద్వారా భారతదేశంలో బ్యాంకింగ్ విధానాన్ని మార్చాలని భావిస్తోంది. భారతదేశంలోనే మొట్టమొదటి యూపీఐతో పనిచేసే భౌతిక బ్యాంక్ శాఖను, ఎటిఎంను ప్రారంభించింది. వేగంగా బ్యాంకింగ్ సేవలు అందించడమే లక్ష్యంగా పెట్టుఉంది. స్లైస్ సూపర్ కార్డ్ పేరుతో విడుదల చేసిన ఈ యూపీఐ క్రెడిట్ కార్డు ద్వారా వినియోగదారులు సులభంగా క్రెడిట్ పొందవచ్చు. ఈ కంపెనీ ఇటీవలే ఎన్ఇఎస్ఎఫ్‌బితో విలీనం అయిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో బ్యాంకింగ్ సేవలను మరింత విస్తరించడంతో పాటు టెక్నాలజీ వినియోగాన్ని పెంచాలని భావిస్తోంది. ఈ స్లైస్ బ్యాంక్ బెంగళూరులోని కోరమంగళలో సరికొత్త యూపీఐ ఆధారిత బ్యాంక్ శాఖను ప్రారంభించింది. ఇది బ్యాంకింగ్ అనుభవాన్ని మరింత సులభతరం చేస్తుంది. వినియోగదారులు ఇప్పుడు డిజిటల్ బ్యాంక్ శాఖకు వెళ్లి, వేగవంతమైన సేవలను పొందవచ్చని స్లైస్ బ్యాంక్ తెలిపింది. ద్వారా డబ్బులు తీసుకోవచ్చు. డిపాజిట్ కూడా చేయవచ్చు. అంతే కాదండోయ్ దీని ద్వారా బ్యాంకు అకౌంట్ ఓపెన్ చేయడం, ఇతర బ్యాంకింగ్ సేవలను కూడా ఈ యూపీఐ ఆధారిత బ్రాంచులో పొందే అవకాశం ఉందని బ్యాంకు తెలిపింది.





# ఈ బ్యాంకుల్లో మినిమమ్ బ్యాలెన్స్ ఛార్జీల్లేవ్!

**న్యూఢిల్లీ, జులై 4:** దేశంలోని కోట్లాది మంది బ్యాంకు ఖాతాదారులకు పలు ప్రభుత్వ రంగ బ్యాంకులు భారీ ఊరట అందించాయి. పొదుపు ఖాతాల్లో కనీస సగటు నిల్వ (మినిమమ్ బ్యాలెన్స్) లేకపోతే విధించే అపరాధ రుసుమును (పెనాల్టీ) రద్దు చేస్తూ కీలక నిర్ణయం తీసుకున్నాయి. పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ), బ్యాంక్ ఆఫ్ బరోడా, కెనరా బ్యాంక్‌తో పాటు తాజాగా ఇండియన్ బ్యాంక్ కూడా ఈ జాబితాలో చేరింది. తమ బ్యాంకు పరిధిలోని అన్ని సేవింగ్స్ ఖాతాలపై మినిమమ్ బ్యాలెన్స్ ఛార్జీలను ఎత్తివేస్తున్నట్లు పంజాబ్ నేషనల్ బ్యాంక్ ప్రకటించింది. ఈ నిర్ణయం జులై 1 నుంచే అమల్లోకి వచ్చిందని, ముఖ్యంగా మహిళలు, రైతులు, అల్పాదాయ వర్గాలకు మద్దతుగా ఈ చర్య తీసుకున్నామని బ్యాంకు ఎండీ, సీఈఓ అశోక్ చంద్ర తెలిపారు. ఇదే బాటలో కెనరా బ్యాంక్ కూడా మే నెలలోనే నిర్ణయం తీసుకోగా, జులై 1 నుంచి ఆ నిబంధనను అమలు చేస్తోంది. మరోవైపు బ్యాంక్ ఆఫ్ బరోడా కూడా తమ ఖాతాదారులకు ఊరట కల్పించింది. ఈ జాబితాలో తాజాగా ఇండియన్ బ్యాంక్ చేరింది. జులై 7వ తేదీ నుంచి అన్ని రకాల పొదుపు ఖాతాలపై ఈ ఛార్జీలను మినహాయిస్తున్నట్లు స్పష్టం చేసింది. దేశంలోని అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంక్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) ఇప్పటికే ఈ సౌకర్యాన్ని తన ఖాతాదారులకు అందిస్తోంది. 2020లోనే ఎస్‌బీఐ తమ పొదుపు ఖాతాలపై మినిమమ్ బ్యాలెన్స్ ఛార్జీలను పూర్తిగా రద్దు చేసింది. ఇప్పుడు ఇతర ప్రభుత్వ బ్యాంకులు కూడా అదే మార్గాన్ని అనుసరించడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.





# ట్రేడ్ డీల్‌పై ఇన్వెస్టర్ల ఫోకస్.. సూచీలకు స్వల్ప లాభాలే..

**ముంబై, జులై 4:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఈ వారాంతాన్ని స్వల్ప లాభాలతో ముగించాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు ఉన్నప్పటికీ.. భారత్–అమెరికా ట్రేడ్ డీల్ వార్తలపై దృష్టిపెట్టిన ఇన్వెస్టర్లు అప్రమత్తత పాటించారు. దీంతో ట్రేడింగ్‌లో తీవ్ర ఊగిసలాటకు గురైన సూచీలు చివరకు స్వల్ప లాభాలను దక్కించుకున్నాయి. సెన్సెక్స్ దాదాపు 200 పాయింట్లు పెరగ్గా.. నిఫ్టీ 25,450 మార్క్ దాటింది. ఉదయం 83,306.81 పాయింట్ల వద్ద లాభాలతో ప్రారంభమైన సెన్సెక్స్.. కాసేపటికే ఒత్తిడికి గురైంది. ఒక దశలో 83,015.83 వద్ద ఇంట్రాడే కనిష్ఠానికి పడిపోయిన సూచీ చివర్లో కాస్త కోలుకుంది. మార్కెట్ ముగిసే సమయానికి 193.42 పాయింట్లు లాభపడి 83,432.89 వద్ద స్థిరపడింది. అటు నిఫ్టీ కూడా 25,331.65 25,470.25 మధ్య కదలాడింది. చివరకు 55.70 పాయింట్లు పెరిగి 25,461 వద్ద ముగిసింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 17 పైసలు బలపడి 85.38గా స్థిరపడింది. ఆటో మొబైల్, టెలికాం, లోహ రంగాలు మినహా మిగతా అన్ని రంగాల సూచీలు లాభపడ్డాయి. బ్యాంకింగ్, ఫార్మా, చమురు, ఐటీ, రియల్టీ, మీడియా రంగ సూచీలు 0.4 నుంచి 1 శాతం మేర పెరిగాయి. నిఫ్టీలో బజాజ్ ఫైనాన్స్, ఇన్ఫోసిస్, రెడ్డీస్ ల్యాబ్స్, ఐసీఐసీఐ బ్యాంక్, హిందుస్థాన్ యునిలివర్ షేర్లు రాణించగా, ట్రెంట్, టాటా స్టీల్, ఐషర్ మోటార్స్, టెక్ మహీంద్రా, ఇండస్ ఇండ్ బ్యాంక్ షేర్లు నష్టపోయాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ షేర్లు స్వల్పంగా పెరిగాయి.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.